RNI TELTEL/2024/89620

నేటి
ప్రతి క్షణం - ప్రజల కోసం
# శుభోదయ
తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 275, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 09 - జనవరి - 2026 , వెల రూ.5/-

# వికసిత్ భారత్ కాదు.. సంక్షోభ భారత్‌ను సృష్టిస్తున్నారు

**అధికారం ఉంది కదా అని మోదీ సర్కార్ ఇష్టానుసారం వ్యవహరిస్తోంది**

- పేదలపై కక్ష పూరితంగా వ్యవహరిస్తోంది
- బ్రిటీష్ పాలన తరహాలో మోదీ పాలన ఉంది
- ఎన్డీయే కూటమికి అనుకున్నంత మెజారిటీ రాకపోవడంతో రాజ్యాంగాన్ని మార్చలేకపోయారు



హైదరాబాద్: అధికారం ఉంది కదా అని మోదీ సర్కార్ ఇష్టానుసారం వ్యవహరిస్తోందని.. పేదలపై కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం మార్పునకు వ్యతిరేకంగా కాంగ్రెస్ చేపట్టిన దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా.. గురువారం గాంధీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. బ్రిటీష్ పాలన తరహాలో మోదీ పాలన ఉంది. ఎన్డీయే కూటమికి అనుకున్నంత మెజారిటీ రాకపోవడంతో రాజ్యాంగాన్ని మార్చలేకపోయారు. అందుకే వేరే రూపంలో హక్కులను కాలరాస్తున్నారు. ఓటు హక్కు తీసేసే కుట్రలో భాగంగా ఎస్ఐఆర్ తీసుకొచ్చారు. కోట్లాది మంది పేదలను మిగతా.. 2లో

# 'అన్వేష'తో 2026కి శ్రీకారం...

- మరో ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమవుతున్న ఇస్రో
- 2026 తొలి ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో
- ఈ నెల 12న పీఎస్ఎల్వీ-సీ62 ద్వారా జుూా-చీ1 ఉపగ్రహ ప్రయోగం
- వ్యవసాయం, పర్యావరణ పర్యవేక్షణ కోసం 'అన్వేష' ఉపగ్రహం
- ప్రధాన ఉపగ్రహంతో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలు కూడా
- స్పెయిన్ స్టార్టప్ అభివృద్ధి చేసిన రీ-ఎంట్రీ టెక్నాలజీ ప్రదర్శన




అమరావతి: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) 2026 సంవత్సరంలో తన తొలి ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఈ నెల 12వ తేదీన ఉదయం 10:17 గంటలకు శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్‌ను ప్రయోగించనున్నట్లు ఇస్రో ప్రకటించింది. ఈ ప్రయోగం ద్వారా ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ తో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టనున్నారు. ఈ మిషన్‌లో ప్రధాన ఉపగ్రహమైన మిగతా.. 2లో




## అది పిచ్చి పని...

## అమరావతి రెండో దశ భూసేకరణపై జగన్ విమర్శలు

**అమరావతి రెండో దశ భూసేకరణపై వైఎస్ జగన్ తీవ్ర ఆగ్రహం**

**తొలిదశ భూములనే అభివృద్ధి చేయలేదని విమర్శ**

అమరావతి: అమరావతి రాజధానిలో రెండో దశ భూ సమీకరణ చేపట్టాలన్న ప్రభుత్వ ఆలోచనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మొదటి విడతలో సేకరించిన భూములనే అభివృద్ధి చేయకుండా మరోసారి భూములు తీసుకోవడం పిచ్చి పని అని అభివర్ణించారు. గురువారం తాడేపల్లిలో జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తీరుపై జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. "రాజధాని కోసం మొదటి దశలో 50 వేల ఎకరాలు తీసుకున్నారు. ఆ భూమిలో రోడ్లు, కరెంటు, మిగతా.. 2లో

## పోలీసులతో వచ్చి మమతా బెనర్జీ కీలక డాక్యుమెంట్లు తీసుకువెళ్లారు




**ఈడీ సంచలన ఆరోపణలు**

ఐ-ప్యాక్ డైరెక్టర్ ప్రతీక్ జైన్ నివాసంలో ఈడీ సోదాలు




## ఫామ్ హౌస్ లో కేసీఆర్ ను కలవనున్న మంత్రులు సీతక్క, కొండా సురేఖ...

- మధ్యాహ్నం 2 గంటలకు కేసీఆర్ ను కలవనున్న మహిళా మంత్రులు
- మేడారం జాతరకు మాజీ సీఎంకు ఆహ్వాన పత్రిక అందించనున్న వైనం

# ఏపీకి 'చీఫ్ జాబ క్రియేటర్'...

మంత్రి నారా లోకేశ్ పై 'ది వీక్' కవర్ పేజీ కథనం

జాతీయ పత్రిక 'ది వీక్' తాజా కవర్ పేజీపై మంత్రి నారా లోకేశ్

ఏపీకి 'చీఫ్ జాబ్ క్రియేటర్'గా లోకేశ్ కు ప్రత్యేక గుర్తింపు

లోకేశ్ పాలన వేగవంతం, జవాబుదారీతనంతో ఉందని హోంమంత్రి అనిత ప్రశంస

'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నినాదం కాదు, నిబద్ధత అని వెల్లడి




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పాలన దక్షత, దార్శనికత జాతీయ స్థాయిలో విస్తృత గుర్తింపు పొందుతున్నాయి. ప్రతిష్ఠాత్మక జాతీయ పత్రిక 'ది వీక్' తమ కొత్త సంచికలో లోకేశ్ ఫొటోను కవర్ పేజీపై ప్రచురించి, మిగతా.. 2లో

## ఈడీ సోదాలు జరుగుతుండగా ఐప్యాక్ వ్యవస్థాపకుడి ఇంటికి మమత...

- బెంగాల్ లో పొలిటికల్ హీట్
- ఐ-ప్యాక్ కార్యాలయాలపై ఈడీ దాడులు
- ఇది కేంద్ర హోంమంత్రి అమిత్ షా కుట్రేనన్న మమత
- సోదాలు జరుగుతున్న ప్రాంతానికి స్వయంగా వెళ్లిన దీదీ



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ వేడి మరోసారి భగ్గుమంది. ప్రముఖ ఎన్నికల వ్యూహరచన సంస్థ ఇండియా పొలిటికల్ యాక్షన్ కమిటీ (ఐ-ప్యాక్) కార్యాలయాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడులు నిర్వహించడం తీవ్ర కలకలం రేపింది. ఈ పరిణామంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా పన్నిన కుట్రేనని, మిగతా.. 2లో

## దమ్ముంటే ఖమ్మం జిల్లాలో

# పోటీ చెయ్

**కేటీఆర్ కు పొంగులేటి సవాల్**



**నిన్న ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్**

**ఖమ్మం జిల్లాలో గెలవడం మీ నాన్న వల్లే కాలేదని ఎద్దేవా**

**మీ ఇంట్లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని వ్యాఖ్య**

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఛాలెంజ్ విసిరారు. దమ్ముంటే ఖమ్మం జిల్లాలో పోటీ చేయాలని సవాల్ చేశారు. జిల్లా పర్యటనకు వచ్చి గొప్పలు చెప్పడం మానుకోవాలని చెప్పారు. కేటీఆర్ నిన్న ఖమ్మం జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ పర్యటనపై పొంగులేటి స్పందిస్తూ కేటీఆర్ పై విమర్శలు గుప్పించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మిగతా.. 2లో

# అమరావతిని జగన్ అడ్డుకోలేరు



- జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అమరావతి ఆగదని స్పష్టం చేసిన మంత్రి నారాయణ
- ఇలాగే మాట్లాడితే 11 సీట్లు కూడా సున్నా అవుతాయని హెచ్చరిక

అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణం ఆగబోదని, వైసీపీ అధినేత జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అది సాధ్యం కాదని పురపాలక శాఖ మంత్రి పొంగురు నారాయణ స్పష్టం చేశారు. అమరావతిపై జగన్‌కు పూర్తి అవగాహన లేదని, మిడిమిడి జ్ఞానంతో అసత్య ఆరోపణలు మిగతా.. 2లో




## మోదీ సర్కారుపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు

- బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేసేవారని ఆరోపణ
- కాంగ్రెస్ అప్రమత్తం చేయడంతో బీజేపీ 240 సీట్ల వద్ద ఆగిపోయిందని వెల్లడి
- మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తానంటే అంగీకరించేది లేదన్న ముఖ్యమంత్రి

# సీమపై వైకాపా బురద రాజకీయం

- ఆ బురదలోనే వాళ్లు కూరుకుపోతారు
- ఇప్పుడు సీమలో జలాశయాలు, చెరువులు కళకళలాడుతున్నాయి
- తెలుగు ప్రజలు ఇచ్చిపుచ్చుకోవాలి
- గోదావరి వరద జలాలు మీరూ వాడుకోండి, మేమూ వాడుకుంటాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి: రాష్ట్రంలో వైకాపా బురద రాజకీయాలు చేస్తోందని, ఆ బురదలో వాళ్లే కూరుకుపోతారు తప్ప తనకు జరిగే నష్టం ఏమీ లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాయలసీమ ఎత్తిపోతలపై వందసార్లు అబద్ధాలు చెబితే నిజమైపోతాయా? ఏమిటీ బురద రాజకీయం అని నిలదీశారు. రాయలసీమ జలాశయాలు, చెరువులు నీళ్లతో కళకళలాడుతున్నాయని, అదీ తాము చేసిందని చెప్పారు. చిల్లర రాజకీయాలు చేయొద్దని వైకాపా నాయకుల్ని హెచ్చరించారు. మిగతా.. 2లో

## అమెరికా నౌకలను ముంచేస్తాం...

# రష్యా ఎంపీ వార్నింగ్

వెనెజువెలాతో సంబంధముందంటూ రష్యా జెండా కలిగిన ట్యాంకర్‌ను సీజ్ చేసిన అమెరికా



### అది పిచ్చి పని... అమరావతి రెండో దశ

# భూసేకరణపై జగన్ విమర్శలు

మొదటి పేజి తరువాయి

ఆ భూమిలో రోడ్లు, కరెంటు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడానికే లక్ష కోట్ల రూపాయలు అవసరమని స్వయంగా చంద్రబాబే చెప్పారు. ఆ డబ్బు ఎక్కడి నుంచి, ఎప్పుడు వస్తుందో స్పష్టత లేదు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు" అని జగన్ ప్రశ్నించారు. తొలిదశలో భూములు ఇచ్చిన రైతులు ఇప్పటికీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. "ఇలాంటి పరిస్థితుల్లో రెండో దశ పేరుతో మరో 50 వేల ఎకరాలు ఎందుకు సేకరిస్తున్నారు? మొత్తం లక్ష ఎకరాల అభివృద్ధికి రెండు లక్షల కోట్లు అవసరమవుతాయి. ఈ డబ్బంతా ఎక్కడి నుంచి తెస్తారు? కేవలం చంద్రబాబు, ఆయన బినామీలు దోచుకోవడానికే ఈ భూసేకరణ జరుగుతోంది" అని జగన్ ఘాటుగా ఆరోపించారు. రాజధాని అభివృద్ధి పేరుతో రైతులను మోసం చేస్తున్నారని, ప్రభుత్వం వారికి వెంటనే న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# దమ్ముంటే ఖమ్మం జిల్లాలో పోటీ చెయ్

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఛాలెంజ్ విసిరారు. దమ్ముంటే ఖమ్మం జిల్లాలో పోటీ చేయాలని సవాల్ చేశారు. జిల్లా పర్యటనకు వచ్చి గొప్పలు చెప్పడం మానుకోవాలని చెప్పారు. కేటీఆర్ నిన్న ఖమ్మం జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ పర్యటనపై పొంగులేటి స్పందిస్తూ కేటీఆర్ పై విమర్శలు గుప్పించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గెలవడం మీ నాన్న తరం కాలేదు... నీ వల్ల ఏమవుతుందని అని అన్నారు. ముందు మీ ఇంట్లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నించారని పొంగులేటి మండిపడ్డారు. ప్రభుత్వం జోలికి వస్తే కాంగ్రెస్ పార్టీ పవర్ ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. కేటీఆర్ మతి భ్రమించి రాహుల్ గాంధీ, గాంధీ కుటుంబంపై మాట్లాడుతున్నారని, సూర్యుడి పైకి ఉమ్మితే అది తిరిగి తన ముఖం మీదే పడుతుందని గమనించాలని అన్నారు. అవినీతి, దోపిడీలకు పేటెంట్‌గా ఉన్న కల్వకుంట్ల ఫ్యామిలీ గాంధీ కుటుంబం గురించి మాట్లాడటం సరికాదని మండిపడ్డారు. జాతీయ నాయకుడిని విమర్శిస్తే తాను కూడా జాతీయ నాయకుడినవుతానని తాపత్రయపడటంలో తప్పులేదు కానీ ఆశకు హద్దు ఉండాలని అన్నారు. ఎన్నికల్లో వరుసగా దెబ్బలు తిన్నా బుద్ధి తెచ్చుకోకుండా అవాకులు చెవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "మీరు రెఫరెండం అని చెప్పిన ఎన్నికల్లోనే ప్రజలు గూబ గుయ్యిమనిపించారు. జూబ్లీహిల్స్, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. ఇప్పుడు రాబోయే మున్సిపల్ ఎన్నికలను సెమీ ఫైనల్స్ అంటున్నారు... దేనికి సెమీ ఫైనల్?" అంటూ ప్రశ్నించారు.

# వికసిత్ భారత్ కాదు..
# సంక్షోభ భారత్‌ను సృష్టిస్తున్నారు

మొదటి పేజి తరువాయి

కోట్లాది మంది పేదలను దేశ పౌరులే కాదని చూపించేందుకు కుట్రపూరితంగా ప్రయత్నిస్తున్నారు. రాజ్యాంగాన్ని బీజేపీ రద్దు చేయబోతోంది. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడబోతోంది. ఉపాధి హామీ పథకానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉంది. భూమిలేని పేదలకు ఆహార భద్రత కల్పించేందుకే కాంగ్రెస్ ఉపాధి హామీ పథకం తీసుకొచ్చింది. ఈ పథకం వల్ల గ్రామాల్లో విప్లవాత్మక మార్పులొచ్చాయి. వలసలు ఆగిపోయాయి.. వెట్టిచాకిరీ ఆగింది. దేశంలో 80 శాతం ప్రజలు ఈ పథకం ఆధారపడి బతుకుతున్నారు. అలాంటి పథకాన్ని నిర్వీర్యం చేయాలని మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. పథకాన్ని మార్చి పేదలకు అన్యాయం చేస్తున్నారు. పేదలపై కక్ష పూరితంగా మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అదానీ, అంబానీలకు తక్కువ ధరకు కూలీలు దొరకడం లేదని పథకాన్ని మారుస్తున్నారు. కార్పొరేట్ కంపెనీల కోసమే ఇలా చేస్తున్నారు. గతంలో వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చారు. ఆ నల్ల చట్టాలను ఉపసంహరించుకునేలా చేయడమే కాకుండా మోదీతో జాతికి క్షమాపణ చెప్పించింది కాంగ్రెస్. ఇప్పుడు అదే పని చేయబోతున్నాం. మోదీ క్షమాపణలు చెప్పేంత వరకు వదిలేది లేదు. ఉపాధి హామీ చట్టంలో మార్పులకు వ్యతిరేకంగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశాం. ఈ నెల 20 నుంచి గ్రామ సభలు నిర్వహిద్దాం. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ నేను కూడా ఓ మండలం బాధ్యత తీసుకుంటా. అన్ని మండలాలకు ఒక్కొకకరు బాధ్యత తీసుకోవాలి. ఫిబ్రవరి 3 నుంచి అన్ని జిల్లాల్లో రోజుకు లక్ష మందితో సభ పెడదాం. హైదరాబాద్ మినహా 9 ఉమ్మడి జిల్లాల్లో సభలు పెడతాం. ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించేంత వరకు మోదీ సర్కార్‌పై యుద్ధం ఆగదు.. బీఆర్ఎస్‌ను వరుసగా అన్ని ఎన్నికల్లో ఓడించాం. మున్సిపల్ ఎన్నికల్లోనూ గెలిచి తీరతాం. బీఆర్ఎస్, బీజేపీలకు రాజకీయాలే తప్ప ప్రజాసమస్యలు పట్టడం లేదు. వికసిత్ భారత్ కాదు.. సంక్షోభ భారత్‌ను సృష్టిస్తున్నారు అని రేవంత్ అన్నారు.

# ఈడీ సోదాలు జరుగుతుండగా
# ఐప్యాక్ వ్యవస్థాపకుడి ఇంటికి మమత...

మొదటి పేజి తరువాయి

దేశ చరిత్రలోనే ఇంతటి దుర్మార్గపు, నీచమైన హోంమంత్రిని చూడలేదని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం ఉదయం నుంచి కోల్‌కతాలోని సాల్ట్ లేక్‌లో ఉన్న ఐ-ప్యాక్ ప్రధాన కార్యాలయంతో పాటు, సంస్థ సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ జైన్ నివాసంలోనూ ఈడీ అధికారులు ఏకకాలంలో సోదాలు ప్రారంభించారు. కేంద్ర సాయుధ బలగాల (సీఏపీఎఫ్) పటిష్ట భద్రత నడుమ ఈ దాడులు జరిగాయి. విషయం తెలుసుకున్న వెంటనే మమతా బెనర్జీ, కోల్‌కతా పోలీస్ కమిషనర్ మనోజ్ కుమార్ వర్మతో కలిసి నేరుగా ప్రతీక్ జైన్ నివాసానికి చేరుకున్నారు. ఇంట్లోకి వెళ్లి ఈడీ అధికారులతో మాట్లాడి, కొద్దిసేపటి తర్వాత బయటకు వచ్చిన ఆమె, మీడియాతో మాట్లాడుతూ కేంద్రంపై నిప్పులు చెరిగారు. "నా పార్టీ తృణమూల్ కాంగ్రెస్‌కు సంబంధించిన పత్రాలను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారు. నేను వాటిని తిరిగి తీసుకువచ్చాను. ఈ పనికిమాలిన కేంద్ర హోంమంత్రి దేశాన్ని రక్షించలేరు, కానీ ఈడీ ద్వారా నా పార్టీ పత్రాలను లాక్కోవాలని చూస్తున్నారు. నేను ప్రతీక్‌కు ఫోన్ చేశాను. అతని ఫోన్, హార్డ్ డిస్క్‌లను స్వాధీనం చేసుకోవాలని అధికారులు చూశారు"అని మమత ఆరోపించారు. అనంతరం సాల్ట్ లేక్‌లోని ఐ-ప్యాక్ కార్యాలయానికి కూడా వెళ్లానని ఆమె తెలిపారు. 2021 ఎన్నికలకు ముందు, అంటే 2020 నుంచి ఐ-ప్యాక్ సంస్థ తృణమూల్ కాంగ్రెస్‌కు ఎన్నికల వ్యూహకర్తగా పనిచేస్తున్న విషయం తెలిసిందే. మమత చర్యలపై పశ్చిమ బెంగాల్ శాసనసభలో ప్రతిపక్ష నేత సువేందు అధికారి తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగబద్ధమైన సంస్థ విధుల్లో మమతా బెనర్జీ నేరుగా జోక్యం చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. "గతంలో కోల్‌కతా మాజీ పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఇంటికి సీబీఐ అధికారులు వెళ్లినప్పుడు కూడా ఆమె ఇదే విధంగా అడ్డుకున్నారు. సీబీఐకి వ్యతిరేకంగా నగరంలో ధర్నాకు దిగారు. ఇప్పుడు కూడా అదే పునరావృతం చేస్తున్నారు. ముఖ్యమంత్రిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఒక ప్రైవేట్ కార్పొరేట్ సంస్థ కార్యాలయంపై ఈడీ దాడి చేస్తే ఆమెకెందుకు అంత ఆందోళన?" అని సువేందు అధికారి ప్రశ్నించారు. ఈ ఘటనతో బెంగాల్‌లో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం మరింత ముదిరింది.

# అమరావతిని జగన్ అడ్డుకోలేరు

మొదటి పేజి తరువాయి

జ్ఞానంతో అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. నదీ గర్భంలో నిర్మాణాలు చేపడుతున్నామంటూ జగన్ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి ఖండించారు. నదీ గర్భానికి, నదీ బేసిన్‌కు మధ్య ఉన్న తేడాను కూడా జగన్ తెలుసుకోలేకపోతున్నారని విమర్శించారు. రైతులు రెండో విడత భూసమీకరణకు స్వచ్ఛందంగా ముందుకు వస్తుండటం చూసి ఓర్వలేకే జగన్ అసూయతో అవాస్తవాలు మాట్లాడుతున్నారని నారాయణ ఆరోపించారు. "ఏ రాష్ట్రానికైనా ఒకే రాజధాని ఉంటుంది. ప్రతి జిల్లాకు జిల్లా హెడ్‌క్వార్టర్ ఉంటుంది. ఈ వాస్తవాన్ని మరిచి జగన్ మాట్లాడుతున్నారు. ఇలానే ప్రజలను తప్పుదోవ పట్టిస్తే, ఆయనకు వచ్చిన 11 సీట్లు కూడా సున్నాకు పడిపోతాయి" అని మంత్రి నారాయణ హెచ్చరించారు. అమరావతి నిర్మాణ ప్రణాళికను వివరిస్తూ, రాబోయే ఏడాదిన్నరలో ట్రంక్ రోడ్లు, రెండున్నరేళ్లలో లేఅవుట్ రోడ్లు పూర్తి చేస్తామని తెలిపారు. మూడేళ్లలో ఐకానిక్ భవనాల నిర్మాణం కూడా పూర్తవుతుందని, రాజధాని పనులు వేగ

## మోదీ సర్కారుపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు

హైదరాబాద్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు గెలుచుకుని ఉంటే రాజ్యాంగాన్నే మార్చివేసేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెజారిటీ ఉందన్న కారణంతో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తే అంగీకరించేది లేదని ఆయన స్పష్టం చేశారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పేదలపై కక్షతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. మెజారిటీ ఉందన్న అహంకారంతో చట్టసభల విధానాల్ని పక్కనపెట్టి పేదలను అణిచివేస్తే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకోవాల్సిన సమయం ఇదేనని ఆయన పిలుపునిచ్చారు. ఈ పథకంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని, ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా పనిచేస్తోందని ఆయన మండిపడ్డారు. అందుకే గత ఎన్నికల్లో 400 సీట్లను లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ ప్రజలను అప్రమత్తం చేయడంతో బీజేపీ 240 సీట్ల వద్ద ఆగిపోయిందని ఆయన పేర్కొన్నారు. దీనితో రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన వాయిదా పడిందని ఆయన అన్నారు. ఓట్లను తొలగించడానికి ఎస్ఐఆర్ తీసుకువచ్చారని, దీని వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.వంతంగా ముందుకు సాగుతున్నాయని ఆయన భరోసా ఇచ్చారు.

## పర్యాటక రంగం ఓ గేమ్ ఛేంజర్: ఏపీ సీఎం చంద్రబాబు

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. రెండున్నర గంటలపాటు జరిగిన సమావేశంలో కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించింది. క్యాబినేట్‌లో అజెండా అంశాలు ముగిశా రాజకీయ, తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. జల రవాణా పెంచుకునే దిశగా కార్యాచరణ రూపొందించాలని చంద్రబాబు తెలిపారు. లాజిస్టిక్స్ వినియోగంలో ప్రపంచ స్థాయిలో పోటీ పడాలన్నారు. జల రవాణా మెరుగుపర్చుకుంటే అభివృద్ధి పథంలో ముందుంటామన్నారు. "అన్ని తీర ప్రాంత జిల్లాలో ఒక్కో పోర్టు ఏర్పాటు కావాలి. జగన్ పాలనలో విధించిన ట్రూఅప్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరిస్తోంది. రూ. 4,490 కోట్ల ట్రూఅప్ ఛార్జీలు ప్రభుత్వమే భరిస్తోంది. యూనిట్ విద్యుత్ ఛార్జీ రూ.5.19 నుంచి రూ. 4.90కి తగ్గించాం. ఫెర్రో అల్లాయిస్ యూనిట్లు 70 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. ఏడాదిపాటు విద్యుత్ రాయితీలను కల్పిస్తే, తర్వాత అవే ఉత్పత్తి చేసుకుంటాయి. చీరాలలో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించాలి. సూర్యలంకలో కొత్తగా 3 హోటళ్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. పర్యాటక రంగం ఓ గేమ్ ఛేంజర్. పర్యాటక రంగంలో అన్ని అవకా శాలను అందిపుచ్చుకోవాలి. బార్లకు, లిక్కర్ షాపులకు తేడా లేకుండా ఏఈఆర్‌టీ ఛార్జీలు సమం చేయాలి" అని చంద్రబాబు అన్నారు.

మనపై నిందలా..?

"సముద్రంలో కలిసే జలాలు తెలుగు రాష్ట్రాలు ఉపయోగించుకుంటే మేలు కదా. నీరు ఊరికే సముద్రం పాలైతే ఎవరికీ ఉపయోగం ఉండదు. నీటి లభ్యత ఉంటే రైతులు కొత్త పంటలు వేసుకోవచ్చు. పోలవరం పూర్తయితే కృష్ణా జలాల్ని విశాఖకు తీసుకెళ్లొచ్చు. జగన్ హయాంలోనే రాయలసీమ లిఫ్ట్ ఆగిపోతే మనపై నిందలు వేస్తున్నారు. అధికారుల సమన్వయంతో ప్రతీ ప్రాజెక్టు గ్రౌండ్ అవ్వాలి. అన్ని రకాల పంటలను కొనుగోలు చేస్తున్నాం. రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలి" అని సీఎం వివరించారు.

# సీమపై వైకాపా బురద రాజకీయం

అమరావతి: రాష్ట్రంలో వైకాపా బురద రాజకీయాలు చేస్తోందని, ఆ బురదలో వాళ్లే కూరుకుపోతారు తప్ప తనకు జరిగే నష్టం ఏమీ లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాయలసీమ ఎత్తిపోతలపై వందసార్లు అబద్ధాలు చెబితే నిజమైపోతాయా? ఏమిటీ బురద రాజకీయం అని నిలదీశారు. రాయలసీమ జలాశయాలు, చెరువులు నీళ్లతో కళకళలాడుతున్నాయని, అదీ తాము చేసిందని చెప్పారు. చిల్లర రాజకీయాలు చేయొద్దని వైకాపా నాయకుల్ని హెచ్చరించారు. మరోవైపు తెలుగుజాతి ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకోవాలని, విరోధాలు సృష్టించి ఆనందపడకూడదన్నారు. గోదావరి నీళ్లు తెలంగాణ ఎన్ని వాడుకున్నా అభ్యంతరం లేదని, సముద్రంలో కలిసే వరద జలాలను రాయలసీమకు తరలిస్తే తప్పు ఏమిటని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు వద్ద సమీక్ష అనంతరం ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే..

### ప్రజల సెంటిమెంట్స్‌తో ఆడుకోకూడదు..

'తెలుగుజాతి ఒకటే.. ఒకరికొకరం ఇచ్చి పుచ్చుకోవాలి. ప్రజల సెంటిమెంట్‌తో ఆడుకోకూడదు. తెలుగు జాతి కోసం నేను పని చేశాను. నిన్న, మొన్న ఈ రాజకీయాలు నాకే అర్థం కాలేదు. ఏమిటీ రాజకీయం? దేవాదుల ప్రాజెక్టు దాటితే పోలవరానికి నీళ్లు వస్తాయి. గోదావరి నుంచి తెలంగాణ నీళ్లు తీసుకుంటుంటే నేను అభ్యంతరం చెప్పడం లేదు. అలాంటిది కింద సముద్రంలోకి వెళ్లిపోయే నీటిని నేను పొదుపు చేస్తూ రాయలసీమకు ఇస్తానంటే ఏమిటి మీకు అభ్యంతరం? పైన గోదావరి నీళ్లు మీరు మంజీరాకు తీసుకువెళ్లారు. తప్పులేదు. గోదావరిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి. తీసుకోండి. సముద్రంలోకి వెళ్లే నీటిని పొదుపు చేస్తూ కరవు ప్రాంతానికి వాడుకుంటే రాయలసీమ కూడా బాగుపడుతుంది. అవసరమైతే, అన్నీ కలిసొస్తే తెలంగాణకూ నీళ్లు ఇవ్వవచ్చు. నాగార్జునసాగర్, శ్రీశైలంలో నీళ్లు నిలబెడితే తెలంగాణకు కూడా ఇవ్వవచ్చు. అలాంటిది ఏమిటీ రాజకీయం? తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి.

### పదేపదే అబద్ధాలు చెబితే నిజమవుతాయా?

'రాయలసీమ ఎత్తిపోతల గురించి ఏమిటీ వైకాపా రాజకీయం? ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమైపోతుందని ఇష్టానుసారం మాట్లాడతారా? 2020 మేలో రూ.3,825 కోట్లతో రాయలసీమ ఎత్తిపోతలకు పరిపాలనా అనుమతి ఇచ్చారు. పర్యావరణ అనుమతి లేకుండానే ఈ పథకం చేపడుతున్నారని తెలంగాణకు చెందిన వ్యక్తి హరిత ట్రైబ్యునల్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ట్రైబ్యునల్ నిపుణుల కమిటీని నియమించి తదుపరి ఆదేశాలు వచ్చే వరకు పనులు ఆపేసింది. 2020 జులై 13న హరిత ట్రైబ్యునల్ అంతకుముందు ఆదేశాలకు పాక్షిక సవరణలు ఇచ్చింది. డీపీఆర్ తయారు చేసేందుకు టెండర్లు పిలిచేందుకు అనుమతి ఇచ్చింది. భూమిపై అసలు పనులు చేయకూడదని ఆదేశాలు ఇచ్చింది. తిరిగి అక్టోబరులో పర్యావరణ అనుమతులు తప్పనిసరి అని తేల్చి చెప్పింది. ఎలాంటి పనులు చేయవద్దని ఆదేశించింది. 2023లో డీపీఆర్ లేకుండా పనులు చేశారంటూ రూ.2.50 కోట్లు జరిమానా విధించింది. నిజాలు ఇలా ఉంటే చిల్లర రాజకీయాలు చేయడం ఏమిటి? గుత్తేదారుకు రూ.900 కోట్లు ఇచ్చేశారు. అనుమతుల్లేని మరో రెండు ప్రాజెక్టులకు రూ.2,000 కోట్లపైన ఖర్చుచేశారు. వాటికి ఎన్‌జీటీ రూ.100 కోట్లు జరిమానా విధించింది. అందులో రూ.25 కోట్లు ప్రభుత్వ సొమ్ము చెల్లించారు. వీళ్ల విచ్చలవిడితనం ఏమిటి? రాయలసీమ ఎత్తిపోతలతో 34 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోసుకునేందుకు ఉంది. అందులో మనకు వచ్చే వాటా 22 టీఎంసీలే. ఇప్పటికే ముచ్చుమర్రి ఉందక్కడ. దాంతో నీళ్లు తీసుకోవచ్చు. రాయలసీమ ఎత్తిపోతలతో ఏదో చేసేయ్యొచ్చు అని వీళ్లు (వైకాపా) చెబుతారు.

### బురద రాజకీయం చేస్తే మీరే కూరుకుపోతారు

వైకాపా నాయకులు చేసిన పనులపై విచారణ తప్పదు. వారు కుప్పకూల్చిన వ్యవస్థలను ట్రాక్‌లో పెడుతోంటే బురద చల్లుతున్నారు? ఏమిటీ వైకాపా రాజకీయం? బురద చల్లే రాజకీయం తప్ప మరేమిటి? 20 టీఎంసీలతో ఏమైపోతుంది? రాయలసీమలో ఒక్క రిజర్వాయర్‌లో ఉన్నాయి 20 టీఎంసీల నీళ్లు. ఇప్పుడూ సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు. హంద్రీనీవా కాలువలు వెడల్పు చేసి అటు కుప్పం, ఇటు మడకశిరకు నీళ్లు తీసుకువెళ్లాం. అన్ని చెరువులకూ నీళ్లు ఇచ్చాం. ఇలా చేయాలి కానీ, బురద చల్లుతున్నారు. చాలామంది నాపై బురద చల్లేందుకు ప్రయత్నించారు. ఆ బురదలో వాళ్లే కూరుకుపోయారు తప్ప ఏం జరగలేదు' అని అన్నారు.

### ఏపీ జలాశయాలన్నీ ఇప్పుడు కళకళ

'రాయలసీమలో ప్రతి రిజర్వాయర్ పూర్తి చేశాం. అన్ని జలాశయాల్లో నీళ్లు నిలబెట్టాం. ఎప్పుడూ నీళ్లు రాని బ్రహ్మసాగర్‌లో 17, 18 టీఎంసీల నీళ్లు నిలబెట్టాం. ఇప్పుడు రాయలసీమ జలాశయాలు, చెరువుల్లో 366 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. రాష్ట్రంలోని జలాశయాలన్నీ 94% నీళ్లతో కళకళలాడుతున్నాయి. నా జన్మ సార్థకమైంది. ఖరీఫ్ తర్వాత కూడా రాష్ట్రంలో 780 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. పట్టిసీమ ఎత్తిపోతల నిర్మిస్తే ఎన్నో అడ్డంకులు సృష్టించారు. ఆ పట్టిసీమ వల్లే ఈ రోజు రాయలసీమ హార్టికల్చర్ హబ్ అయింది. పట్టిసీమ, గొల్లపల్లి రిజర్వాయర్ల వల్ల రాయలసీమలో పెనుమార్పులు వచ్చాయి. 2014-19లో నీటిపారుదల ప్రాజెక్టులకు రూ.65,000 కోట్లు ఖర్చు చేశాం.వైకాపా సర్కార్ రూ.12,000 కోట్లే ఖర్చు చేసింది. రాయలసీమకే మేం రూ.12,000 కోట్ల వరకు ఖర్చు చేశాం. అలాంటిది వైకాపా ప్రభుత్వంలో సీమకు రూ.2,000 కోట్లే ఖర్చు చేశారు' అని సీఎం తెలిపారు.

జాగ్రఫీ తెలియదు రాజకీయం చేస్తారా?

'నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణం నేనే ప్రారంభించా.. నేనే పూర్తి చేశా. జీవితంలో నాకు ఇదో సంతృప్తి. కాటన్ కట్టిన ప్రాజెక్టులు వదిలిపెడితే చాగల్నాడు, పుష్కర, పురుషోత్తపట్నం, తాడిపూడి, మద్దువలస, తోటపల్లి, తారకరామ, సూరంపాలెం ఇలా అన్ని ప్రాజెక్టులు నేను నిర్మించినవే. రాయలసీమలో గొల్లపల్లి, చెర్లోపల్లి, మారాల ఇలా అన్నీ నేను కట్టినవే. గండికోట ఎన్టీఆర్ కట్టారు. అక్కడ భూసేకరణ నేను పూర్తి చేశా. 90% ప్రాజెక్టులు తెలుగుదేశం కట్టినవే. బచావత్ అవార్డు ప్రకారం మిగులు జలాలు వాడుకునే హక్కు ఆంధ్రప్రదేశ్‌కు ఉందని తొలిసారి చెప్పింది ఎన్టీఆర్. ఆయనే తెలుగుగంగ ప్రారంభించారు. ఎస్ఆర్‌బీసీ, ఎస్ఎల్‌బీసీ, గాలేరు నగరి, హంద్రీనీవా.. ఇలా అన్నీ ఎన్టీఆర్ హయాంలో ప్రారంభమైనవే. ఇప్పుడు ఈ నాయకులకు ఈ ప్రాజెక్టులు అర్థం కావు. జాగ్రఫీ తెలియదు. రాజకీయం చేయాలనుకుంటారు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు.

### ఏపీకి 'చీఫ్ జాబ్ క్రియేటర్'...
# మంత్రి నారా లోకేశ్ పె 'ది వీక్' కవర్ పేజీ కథనం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పాలన దక్షత, దార్శనికత జాతీయ స్థాయిలో విస్తృత గుర్తింపు పొందుతున్నాయి. ప్రతిష్ఠాత్మక జాతీయ పత్రిక 'ది వీక్' తమ కొత్త సంచికలో లోకేశ్ ఫొటోను కవర్ పేజీపై ప్రచురించి, 'ఏపీకి చీఫ్ జాబ్ క్రియేటర్' (ఉద్యోగాల సృష్టికర్త) అని అభివర్ణించింది. దీనిపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. లోకేశ్ పాలనా శైలిపై, ఆయన లక్ష్యాలపై ప్రశంసల వర్షం కురిపించారు. లోకేశ్... పరిపాలనలో వేగం, ఆవిష్కరణలు, జవాబుదారీతనాన్ని తీసుకొస్తున్నారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. "'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనేది కేవలం నినాదం కాదని, అది ప్రజలకు, అవకాశాలకు ప్రభుత్వం ఇస్తున్న బలమైన నిబద్ధత అని" ఆమె స్పష్టం చేశారు. ప్రపంచ స్థాయి అనుభవం, స్పష్టమైన సంస్కరణల దృక్పథంతో లోకేశ్ ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఉద్యోగాలు, నైపుణ్యాలు, పెట్టుబడిదారుల విశ్వాసంపై లోకేశ్ ప్రత్యేకంగా దృష్టి సారించారని, ఇది ఆర్థిక వృద్ధిని ప్రజల ఉపాధిగా మార్చాలనే ఆయన బలమైన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను పరిశ్రమలకు అత్యంత ప్రాధాన్య గమ్యస్థానంగా మారుస్తున్నారని కొనియాడారు. పారిశ్రామిక వర్గాలు ప్రభుత్వంపై నమ్మకం ఉంచడం, రాష్ట్రం సరైన దిశలో పయనిస్తోందన్న విశ్వాసాన్ని బలపరుస్తోందని ఆమె పేర్కొన్నారు. కాగా, 'ది వీక్' మ్యాగజైన్ కూడా లోకేశ్ గురించి పలు ఆసక్తికర విషయాలను తన కవర్ పేజీపై హైలైట్ చేసింది. కేవలం మాటలు చెప్పడమే కాకుండా, చేతలతో వేగం చూపిస్తూ పెట్టుబడులను ఆకర్షించడమే లోకేశ్ లక్ష్యమని పేర్కొంది. స్టాన్‌ఫోర్డ్, కార్నెగీ మెలన్ వంటి ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలలో ఆయన పొందిన ఉన్నత విద్య, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఊతమిస్తోందని తెలిపింది. "నేను కేవలం మంత్రిని కాదు, రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించే 'చీఫ్ జాబ్ క్రియేటర్'గా గుర్తింపు పొందాలనుకుంటున్నాను" అన్న ఆయన ఆశయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించింది. తండ్రి చంద్రబాబు హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చిన స్ఫూర్తితో, లోకేశ్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను ఒక పారిశ్రామిక శక్తి కేంద్రంగా (ఇండస్ట్రియల్ పవర్‌హౌస్) తీర్చిదిద్దుతున్నారని 'ది వీక్' విశ్లేషించింది.

### పోలీసులతో వచ్చి మమతా బెనర్జీ కీలక
# డాక్యుమెంట్లు తీసుకువెళ్లార్లు
### ఈడీ సంచలన ఆరోపణలు

ఢిల్లీ: కోల్‌కతాలోని ఐ-ప్యాక్ సంస్థపై దాడుల వ్యవహారంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై ఈడీ సంచలన ఆరోపణలు చేసింది. ఐ-ప్యాక్ సంస్థ డైరెక్టర్ ప్రతీక్ జైన్ నివాసంలో దాడులు జరుగుతున్న సమయంలో మమతా బెనర్జీ ఆ ఇంట్లోకి ప్రవేశించి, ఎలక్ట్రానిక్ పరికరాలు, పలు దస్త్రాలు సహా కీలక ఆధారాలను తీసుకువెళ్లారని పేర్కొంది. ముఖ్యమంత్రి, ఆమె సహాయకులు, పోలీసులు వాటిని బలవంతంగా తీసుకెళ్లారని అన్నారు. బొగ్గు అక్రమ రవాణా ద్వారా ఆదాయం పొందిన వ్యక్తులకు సంబంధించి కోల్‌కతాలో ఈ సోదాలు చేపట్టినట్లు ఈడీ వెల్లడించింది. హవాలా మనీతో ఐ-ప్యాక్‌కు సంబంధం ఉందని, ఇందులో ఒక వ్యక్తికి, ఈ సంస్థకు మధ్య కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగినట్లు గుర్తించామని తెలిపింది. పెద్ద సంఖ్యలో పోలీసు అధికారులతో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఐ-ప్యాక్ డైరెక్టర్ నివాసానికి వచ్చారని తెలిపారు. అప్పటి వరకు సోదాలు శాంతియుతంగా జరిగాయని ఈడీ వెల్లడించింది. సాధారణ ప్రక్రియలో భాగంగానే ఈ సోదాలు నిర్వహించినట్లు తెలిపింది. ఏ రాజకీయ పార్టీని, ఏ ఎన్నికను లక్ష్యంగా చేసుకుని ఈ సోదాలు చేపట్టలేదని స్పష్టం చేసింది.

### అమెరికా నౌకలను ముంచేస్తాం...
# రష్యా ఎంపీ వార్నింగ్

అమెరికా: వెనెజువెలాతో సంబంధం ఉందంటూ, రష్యా జెండా కలిగిన ఆయిల్ ట్యాంకర్‌ను అమెరికా బలగాలు స్వాధీనం చేసుకోవడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలో జరిగిన ఈ ఘటనపై రష్యా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అమెరికా తీరు ఇలాగే కొనసాగితే, వారి కోస్ట్ గార్డ్ పడవలను టార్పిడోలతో ముంచివేయాల్సి వస్తుందని రష్యా చట్టసభ సభ్యుడు ఒకరు గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఐస్‌లాండ్‌కు దక్షిణంగా 190 మైళ్ల దూరంలో 'మారినెరా' అనే రష్యన్ ట్యాంకర్‌ను అమెరికా రక్షణ శాఖ, కోస్ట్ గార్డ్ సంయుక్తంగా సీజ్ చేశాయి. ఈ ఆపరేషన్‌కు బ్రిటన్ కూడా సహకరించింది. హెలికాప్టర్ ద్వారా నౌకపైకి దిగిన అమెరికా మెరైన్లు సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారు. ఇదే సమయంలో, జెండా లేని 'ఎం/టీ సోఫియా' అనే మరో నౌకను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వీడియోను యూఎస్ కోస్ట్ గార్డ్ విడుదల చేసింది. ఈ ఘటనపై రష్యా ఎంపీ అలెక్సీ జురావ్లెవ్ తీవ్రంగా స్పందించారు. "ఏం చేసినా శిక్ష పడదన్న ధీమాతో అమెరికా ఉంది. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తే సైనిక దాడులకు సిద్ధంగా ఉండాలి. అవసరమైతే అమెరికా కోస్ట్ గార్డ్ పడవలను ముంచేయాల్సి వస్తుంది" అని ఆయన హెచ్చరించారు. ఈ చర్యను 'సముద్రపు దోపిడీ' అని రష్యా అధికారులు అభివర్ణించారు. ఇది అంతర్జాతీయ సముద్ర చట్టాలను ఉల్లంఘించడమేనని రష్యా రవాణా శాఖ ఖండించింది. వెనెజువెలా చమురు ఎగుమతులపై అమెరికా విధించిన ఆంక్షలను అమలు చేయడంలో భాగంగానే ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఆంక్షలను తప్పించుకోవడానికి వెనెజువెలా, ఇరాన్ వంటి దేశాలు ఉపయోగిస్తున్న 'షాడో ఫ్లీట్' నౌకలను లక్ష్యంగా చేసుకుని అమెరికా ఈ ఆపరేషన్లు నిర్వహిస్తోంది. ఈ తాజా ఘటనతో అమెరికా, రష్యా మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.

### బంగ్లాదేశ్ విద్యార్థి నేత హాదీ హత్యను భారత్‌తో
# ముడిపెట్టడంపై స్పందించిన షేక్ హసీనా

బంగ్లాదేశ్: బంగ్లాదేశ్ విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్యను భారత్‌తో ముడిపెట్టడాన్ని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఖండించారు. ఆమె ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, హాదీ హత్య విషాదకరమని, ఖండించదగినదని అన్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక యూనస్ ప్రభుత్వంలో దేశంలో హింస పెరుగుతుందనడానికి ఇది నిదర్శనమని అన్నారు. ఉస్మాన్ హాదీ మరణాన్ని ప్రభుత్వం రాజకీయ సాధనంగా ఉపయోగించుకుంటోందని ఆమె ఆరోపించారు. ప్రజలను రెచ్చగొట్టడానికి, ప్రజాస్వామ్య సంస్థలపై దాడి చేయించేందుకు తీవ్రవాద గ్రూపులు ఉపయోగించుకుంటున్నాయని అన్నారు. దేశంలో శాంతిభద్రతలను కాపాడటంలో తాత్కాలిక ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉస్మాన్ హాదీ హత్యను భారతదేశంతో ముడిపెట్టడానికి తాత్కాలిక ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆమె తప్పుబట్టారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేస్తున్న పని అని, భారత్‌పై ఆరోపణలు నిరాధారమని ఆమె అన్నారు. యూనస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి విదేశీ కుట్ర అంటూ భారతదేశం వైపు వేలు చూపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఈ హత్యను భారతదేశంతో ముడిపెట్టే ప్రయత్నాలు ఉద్దేశపూర్వకంగా చేస్తున్నవే. పూర్తిగా నిరాధారం కూడా. బంగ్లాదేశ్‌కు భారత్ అత్యంత సన్నిహిత మిత్ర దేశం. అలాంటి దేశాన్ని శత్రువుగా చిత్రీకరించే ప్రయత్నాలు తాత్కాలిక ప్రభుత్వం చేస్తోంది" అని షేక్ హసీనా అన్నారు. హాదీ హత్యను భారత్‌తో ముడిపెట్టడం రెండు దేశాల మధ్య దశాబ్దాలుగా ఉన్న స్నేహం, పరస్పర విశ్వాసాన్ని దెబ్బతీయడమే అన్నారు. భారత్‌పై తాత్కాలిక ప్రభుత్వం అభిప్రాయాలు బంగ్లాదేశ్ ప్రజలకు వర్తించవని ఆమె అన్నారు.

# టేస్ట్ చాలా బాగుంది...
# హల్వా రుచి చూసిన చంద్రబాబు

అమరావతి: గుంటూరు నగర శివార్లలో నిర్వహిస్తున్న 'సరస్ ఎగ్జిబిషన్ - అఖిల భారత డ్వాక్రా బజార్'ను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ఈరోజు అక్కడకు వెళ్లిన ముఖ్యమంత్రి ప్రదర్శనలో భాగంగా డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక స్టాల్లో ఏర్పాటు చేసిన మాడుగుల హల్వాను చంద్రబాబు రుచి చూశారు. టేస్ట్ చాలా బాగుందని ప్రశంసించారు. దీంతో, ఆ స్టాల్ ను ఏర్పాటు చేసిన మహిళలు ఉప్పొంగిపోయారు. అనంతరం ఇతర స్టాళ్లలోని ఉత్పత్తులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వెంట కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే మాధవి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తదితరులు ఉన్నారు.

### ఫామ్ హౌస్ లో కేసీఆర్ ను
### కలవనున్న మంత్రులు సీతక్క, కొండా సురేఖ...

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకోబోతోంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను మంత్రులు సీతక్క, కొండా సురేఖ కలవబోతున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎర్రవల్లిలోని ఆయన ఫాంహౌస్ కు వీరు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా మేడారం జాతరకు కేసీఆర్ ను వీరు ఆహ్వానించనున్నారు. అధికారిక ఆహ్వాన పత్రికను అందించి మేడారం జాతరకు ఆహ్వానిస్తారు. మరోవైపు, అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు సన్నాహాలు జోరుగా సాగుతున్నాయి. ఈ జాతర జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు అత్యంత వైభవంగా జరగనుంది. 28న సారలమ్మ అమ్మవారు, 29న సమ్మక్క అమ్మవారు గద్దెకు విచ్చేస్తారు. 30న భక్తులు మొక్కులు చెల్లించుకుని దర్శనం చేసుకుంటారు, 31న అమ్మవార్లు మళ్లీ వన ప్రవేశంతో జాతర ముగుస్తుంది. తెలంగాణ కుంభమేళాగా పిలవబడే ఈ పండుగకు లక్షలాది మంది భక్తులు తరలి వస్తారు. ఈ జాతరను ప్రజలందరి పండుగగా నిర్వహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అందరినీ ఆహ్వానిస్తోంది. ఇందులో భాగంగానే సీతక్క, కొండా సురేఖ ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు వెళ్లి ఆయనను ఆహ్వానించనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. అమ్మవారి గద్దెలు, ప్రాంగణం పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవం జనవరి 19న జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు హాజరవుతారు.

### 'అన్వేష'తో 2026కి శ్రీకారం...
### మరో ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమవుతున్న ఇస్రో

అమరావతి: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) 2026 సంవత్సరంలో తన తొలి ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఈ నెల 12వ తేదీన ఉదయం 10:17 గంటలకు శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్‌ను ప్రయోగించనున్నట్లు ఇస్రో ప్రకటించింది. ఈ ప్రయోగం ద్వారా ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ తో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టనున్నారు. ఈ మిషన్‌లో ప్రధాన ఉపగ్రహమైన ఈవోఎస్-ఎన్1కు 'అన్వేష' అని కూడా పేరు పెట్టారు. వ్యవసాయం, పట్టణ ప్రణాళిక, పర్యావరణ పర్యవేక్షణ వంటి కీలక రంగాలలో దేశ సామర్థ్యాన్ని పెంచడానికి ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది. "రాకెట్, ఉపగ్రహాల అనుసంధాన ప్రక్రియ పూర్తయింది. ప్రయోగానికి ముందు జరగాల్సిన తనిఖీలు కొనసాగుతున్నాయి" అని ఇస్రో ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ ప్రయోగంలో స్పెయిన్‌కు చెందిన ఒక స్టార్టప్ అభివృద్ధి చేసిన 'కెస్ట్రెల్ ఇనీషియల్ టెక్నాలజీ డెమాన్‌స్ట్రేటర్' అనే ఒక చిన్న రీ-ఎంట్రీ వాహనాన్ని కూడా పరీక్షిస్తున్నారు. అన్ని ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టిన తర్వాత ఇది భూ వాతావరణంలోకి తిరిగి ప్రవేశించి దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో కూలిపోనుంది. పీఎస్ఎల్వీ రాకెట్‌కు ఇది 64వ ప్రయోగం కాగా, రెండు స్ట్రాప్-ఆన్ మోటార్లు కలిగిన పీఎస్ఎల్వీ-డీఎల్ వేరియంట్‌తో ఇది ఐదో ప్రయోగం. చంద్రయాన్-1, మార్స్ ఆర్బిటర్ మిషన్, ఆదిత్య-ఎల్1 వంటి ఎన్నో ప్రతిష్ఠాత్మక ప్రయోగాలను పీఎస్ఎల్వీ విజయవంతంగా పూర్తి చేసింది. కాగా, గత ఏడాది మే నెలలో చేపట్టిన పీఎస్ఎల్వీ-సీ61 ప్రయోగం సాంకేతిక లోపం కారణంగా విఫలమైన విషయం తెలిసిందే.

### డ్రగ్స్ దందా... కువైట్‌లో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష

ఢిల్లీ: కువైట్ న్యాయస్థానం మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసులో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష విధించింది. హెరాయిన్, మెథాంఫెటమైన్‌లతో పట్టుబడిన ఇద్దరికి అక్కడి న్యాయస్థానం మరణ శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. దేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించిన కువైట్ అంతర్గత వ్యవహారాల శాఖ, ఇటీవల ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది. ఇందులో భాగంగా డ్రగ్ కంట్రోల్ అధికారులు కైఫాన్, షువైఖ్ ప్రాంతాల్లో నిఘా పెట్టి ఇద్దరు భారతీయులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 14 కిలోల హెరాయిన్, 8 కిలోల మెథాంఫెటమైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులకు అంతర్జాతీయ డ్రగ్స్ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్నట్లు దర్యాప్తులో తేలిందని సమాచారం. ఈ మేరకు ఆధారాలను ప్రాసిక్యూటర్లు కోర్టులో ప్రవేశపెట్టగా, దోషులకు మరణశిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది.

## కళాశాల ఆవరణములో వాకింగ్ చేసుకునేందుకు
# మహిళలకు ప్రత్యేక అవకాశం
### కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాతూరి తేజేంద్ర



**(నేటి శుభోదయ):** నూజివీడు పట్టణంలో గల ఎంప్లాయిస్ కాలనీలోని శ్రీ మదుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణములో బాలికలతో పాటు, ఎంప్లాయిస్ కాలనీలోని మహిళలు కూడా వాకింగ్ చేసుకునే సౌకర్యం కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాతూరి తేజేంద్ర తెలిపారు. కళాశాలలో ఆయన గురువారం మాట్లాడుతూ ఎగుడు దిగుడు గుంతలుగా ఉన్న ప్రదేశాన్ని చదును చేయించామన్నారు. కళాశాల ఆవరణం లో సాంఘిక సంక్షమ శాఖ బాలికల హాస్టల్ ఉండడంతో సమీపంలోని మహిళలకు మాత్రమే వాకింగ్ చేసుకునే అవకాశం ఇస్తున్నామన్నారు. ఇక్కడ ఇప్పటి వరకూ గుంతల మయం కావడంతో ఆట స్థలం నిరుపయోగంగా ఉన్నదన్నారు. వ్యయ ప్రయాసలకోర్చి స్థలాన్ని చదును చేయడంతో విద్యార్థులు ఆడుకుంటున్నట్లు చెప్పారు. ఉదయం మరియు సాయంత్రం వేళల్లో కాలనీ మహిళలు మాత్రమే వాకింగ్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశం కాలనీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాలనీవాసులకు కళాశాల నుండి తమ వంతు సహాయ సహకారం అందించాలని బృహత్తర కార్యక్రమంతో ముందడుగు వేస్తున్నట్లు చెప్పారు.







## శంకర్ పల్లి మండలం పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన స్థానిక శాసనసభ్యులు శ్రీ "కాలే యాదయ్య"



తేదీ: 08-01-2026 చేవెళ్ల నియోజకవర్గం:- శంకర్ పల్లి మండలం పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన స్థానిక శాసనసభ్యులు శ్రీ "కాలే యాదయ్య" ప్రణాళికాయుతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తాం:- చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య" శంకర్ పల్లి మండలం లక్ష్మరెడ్డిగూడ గ్రామంలో 25 లక్షల నిధులతో సీసీ రోడ్డు - స్ట్రీట్ లైట్స్ శంకుస్థాపన చేశారు. శంకర్ పల్లి మండలం గాజులగూడ గ్రామంలో 35 లక్షల నిధులతో సీసీ రోడ్డు - స్ట్రీట్ లైట్స్ శంకుస్థాపన చేశారు. శంకర్ పల్లి మండలం అంతప్పగూడ గ్రామంలో 25 లక్షల నిధులతో సీసీ రోడ్డు - స్ట్రీట్ లైట్స్ శంకుస్థాపన చేశారు. శంకర్ పల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో 25 లక్షల నిధులతో సీసీ రోడ్డు - స్ట్రీట్ లైట్స్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## సర్పంచులు వారి గ్రామ పంచాయతీ పరిధిలో గల్లీ గల్లీ పర్యటించి సమస్యలు తెలుసుకోవాలి
### - చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య
### చేవెళ్ల మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షునిగా గొల్లపల్లి గ్రామ లొంక శ్రీనివాస్ గౌడ్



**(నేటి శుభోదయ):** చేవెళ్ల నియోజకవర్గం:-ఈరోజు చేవెళ్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల మండల సర్పంచుల సంఘం అధ్యక్షన్నీ ఎన్నుకున్నారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షునిగా లొంక శ్రీనివాస్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా "నక్క బుచ్చి రెడ్డి" ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సర్పంచులు వారి గ్రామ పంచాయతీ పరిధిలో గల్లీ గల్లీ పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. ప్రజల్లో మమేకమై పనిచేయాలన్నారు. సర్పంచులందరితో కలిసిమెలిసి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## దేవుని గుట్ట తండాలో సీసీ కెమెరా అమరిక



కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండలంలోని దేవుని గుట్ట తండాలో గ్రామ నాయకులు బద్రు నాయక్ సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నిఘా నేత్రాలు అమర్చడం వలన నేరాలను నియంత్రించగలవని స్థానికులు తెలిపారు. గురువారం స్థానిక కానిస్టేబుల్ అశోక్ రెడ్డి, మల్లేష్ తదితరులు గ్రామస్తులతో కలిసి కెమెరాను బిగించారు.

## జాతీయ బాస్కెట్ బాల్ పోటీలకు సెంట్ మేరీస్ విద్యార్థి రేవంత్ ఎంపిక



**(నేటి శుభోదయ):** నూజివీడు పట్టణంలోని ఎంప్లాయిస్ కాలనీలో గల సెయింట్ మేరీస్ పాఠశాలలో టెన్త్ చదువుతున్న విద్యార్థి పి రేవంత్ బాస్కెట్ బాల్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఫాదర్ జోజి బాబు తెలిపారు. పాఠశాలలో ఆయన గురువారం మాట్లాడుతూ బాస్కెట్ బాల్ క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ ఘనపరిచి రేవంత్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణం అన్నారు. జార?ండ్ రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు రేవంత్ కెప్టెన్ గా వ్యవహరించనున్నట్లు చెప్పారు. రేవంత్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం తో క్రీడా కిట్టును అందజేసి ప్రిన్సిపల్ జోజి బాబు అభినందనలు తెలిపారు. జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో రేవంత్ బంగారు పతకం సాధించాలని ఆకాంక్షంచారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు రేవంత్ ను ప్రశంసించారు.

## తిరుమల వైకుంఠ ద్వార దర్శనం అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను
# మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీకాంత్ గౌడ్

**స్వామివారి తిలకం, కంకణం, అక్షంతలు, లడ్డు ప్రసాదం అందజేత**

**ప్రజలకు శాంతి, సుభిక్షం కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్ష**

**రాజేంద్రనగర్ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తాం : ప్రకాష్ గౌడ్**

**మౌలిక సదుపాయాలపై చర్చ : శ్రీకాంత్ గౌడ్**









**(నేటి శుభోదయ):** శంషాబాద్, జనవరి 8 తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి వైకుంఠ ద్వార దర్శనం అనంతరం రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌ను నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బొమ్మ దవణాకర్ గౌడ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్... కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి తిలకం, కంకణం ధరింపజేసి, లడ్డు ప్రసాదాన్ని తినిపించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వామివారి అక్షంతలు శ్రీకాంత్ గౌడ్ తలపై వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్... "భగవాన్ శ్రీ వెంకటేశ్వర స్వామివారి కటాక్షంతో రాజేంద్రనగర్ ప్రజలందరికీ శాంతి, సుఖం, సుభిక్షం కలగాలి. ప్రజల సేవే నా ధర్మం. అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజల జీవిత స్థాయిని మరింత ఎత్తుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నాను. ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని మా లక్ష్యం" అని పేర్కొన్నారు. నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ... "ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రధాన ధ్యేయం. పెద్దగోల్కొండ గ్రామం సహా పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యేతో విశ్లేషణాత్మక చర్చ జరిగింది. మౌలిక సదుపాయాలు, రోడ్లు, నీటి సౌకర్యాలపై దృష్టి సారించాలనే అంశాన్ని ప్రస్తావించాము. అభివృద్ధితో పాటు ఆధ్యాత్మికత, సామాజిక సామరస్యాన్ని కాపాడేందుకు మా వంతు కృషి చేస్తాం" అని తెలిపారు. ఈ మర్యాదపూర్వక సందర్శన ప్రజాప్రతినిధులు, సామాజిక నాయకుల మధ్య సత్సంబంధాలకు మరింత బలం చేకూర్చినట్లు, స్థానికులుఅభిప్రాయపడుతున్నారు.

# గ్రామ క్రీడలకు ఊపిరి పోసిన కెపిఎల్6 టోర్నమెంట్

కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కొండారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కెపిఎల్6 క్రికెట్ టోర్నమెంట్ గ్రామ క్రీడలకు కొత్త ఉత్సాహాన్ని నింపింది. మాజీ జడ్పిటిసి పల్లె నర్సింగ్ రావు, సర్పంచ్ పల్లె ఆనంద్ చేతుల మీదుగా టోర్నమెంట్ ప్రారంభమైంది. ఐదు జట్లకు యువనాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ టీషర్టు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె ఆనంద్ కుమార్ మాట్లాడుతూ..గ్రామ యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలంటే క్రీడలు అత్యంత అవసరమని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. గ్రామ స్థాయిలో ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్లు యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచి మంచి మార్గంలో నడిపిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో గ్రామంలో క్రీడా వసతుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని సర్పంచ్ పల్లె ఆనంద్ కుమార్ హామీ ఇచ్చారు. మాజీ జడ్పిటిసి పల్లె నర్సింగరావు మాట్లాడుతూ.. గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడంలో ఇలాంటి టోర్నమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడలు ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ, సహనం, పోటీ తత్వాన్ని అలవర్చుతాయని తెలిపారు. గ్రామ స్థాయిలో క్రీడలకు ప్రోత్సాహం లభిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపే క్రీడాకారులు ఎదుగుతారని పేర్కొన్నారు. యువత క్రీడలను జీవనశైలిగా మార్చుకోవాలని మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగరావు పిలుపునిచ్చారు. యువనాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..గ్రామ యువతను సరైన దిశలో నడిపించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం, నాయకత్వ గుణాలు పెరుగుతాయని అన్నారు. గ్రామ స్థాయిలో క్రీడా పోటీలకు తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని, యువత ప్రతిభను ప్రోత్సహించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలు నిర్వహించి గ్రామ యువతకు మరింత అవకాశాలు కల్పిస్తామని యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ నరేష్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటారు. యువత అధిక సంఖ్యలో హాజరై గ్రామ క్రీడల ప్రాధాన్యతను మరోసారి చాటారు.





## ఐదో వార్డ్ లో గోడ గడియారాలు పంపిణీ
### వార్డు ప్రజలకు శుభాకాంక్షలు తెలియ జేసిన నాయకులు



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ 5 వ వార్డు నందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గోడ గడియారాల ను కాంగ్రెస్ నాయకులు జాలాది రామకృష్ణ, కొప్పురావు శబరినాథ్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా పట్టణ కాంగ్రెస్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఏలూరు సీతారాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ తదితరులు భట్టి విక్రమార్క మల్లు గోడ గడియారాలను ప్రజలకు బహుమతిగా అందించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రానన్న మున్సిపాలిటీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో 20 వార్డులను 20 వార్డులను కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో విజయాన్ని అందించాలని పేర్కొన్నారు. వార్డు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారుఅబశ్రీశ్రీ. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐవీ నాగేశ్వరరావు, మిట్టపల్లి శ్రీను, పెద్దపోలు లక్ష్మయ్య , కంభంపాటి సత్యనారాయణ, తోటకూర వీరబాబు గ్రంధి ప్రవీణ్ కుమార్, కుర్రా రవికుమార్ ,తాటికొండ రాము, భద్రాచలం తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి పిల్లలకు యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం
### గ్రామ సర్పంచ్ బానోత్ చీమ్లా నాయక్



తిరుమలాయపాలెం: జనవరి 8 (నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండల పరిధిలోని హైదర్ సాయి పేటగ్రామంలో అంగన్వాడీ పిల్లలకు ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులను ముఖ్యఅతిథిగా విచ్చేసినటు వంటి గ్రామ సర్పంచ్ భానోత్ చీమ్లా నాయక్ పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులను పిల్లలు సద్వినియోగం చేసుకునేటట్లుగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆయన కోరారు. అంగన్వాడి పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి పౌష్టికాహారం మరియు ఇతర సౌకర్యాలను వినియోగించుకోవాలని పిల్లలు, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలంటే అంగన్వాడి ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా వినియోగించాలని ఆయన సూచించారు. గ్రామ సర్పంచ్ వారిని మర్యాదపూర్వకంగా సూపర్వైజర్ సావిత్రి, అంగన్వాడీ టీచర్లు శాలువాలు కప్పి సత్కరించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి మాట్లాడుతూ అంగన్వాడి పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులను క్రమం తప్పకుండా వినియోగించాలని అలాగే ఐసిడిఎస్ ద్వారా అందజేయబడుతున్న సంక్షమ పథకాలను గర్భిణీలు బాలింతలు వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి సర్పంచ్ వార్డు మెంబర్లకు, గ్రామ పెద్దలకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సావిత్రి, ఉపసర్పంచ్ మందడి జ్యోతి, అంగన్వాడీ టీచర్లు రజని,సుశీల ఆశవర్కర్స్,స్కూల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా లేని నవ భారతాన్ని నిర్మిద్దాం
### పిల్లలకు సేవ చేయడం అంటే దేవునికి సేవ చేసినట్లే
### సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రాజేష్ గార్గె
### చిన్నారులకు రక్త పరీక్షలను ప్రారంభించిన వైద్యులు





ఖమ్మం, నేటి శుభోదయ ::: తలసేమియా వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు రాజేష్ గార్గె అన్నారు. గురువారం ఖమ్మంలో సంస్థ కార్యాలయం వద్ద తలసేమియా చిన్నారులకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్‌గార్గె మాట్లాడుతూ తలసేమియాతో కొత్తగా పిల్లలు జన్మించకుండా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. తలసేమియా అనే పదాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవడంతో పాటు వ్యాధి గ్రస్థ పిల్లలు ఎలా జన్మిస్తారనే విషయంపై అవగాహన కల్పించాలన్నారు. తలసేమియా చిన్నారులను తల్లిదండ్రులు, సమాజం భారంగా చూడవద్దని, వారికి సేవ చేస్తే దేవుడికి సేవ చేసినట్లే అని అన్నారు. రక్తదాతలు తలసేమియా చిన్నారుల కోసం ముందుకొచ్చి రక్తం దానం చేయడం అభినందనీయమని, చిన్నారులకు ఏదో రకంగా సేవ చేస్తున్న ప్రతి ఒక్కరికి సంకల్ప తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 12న తలసేమియా జాతీయ సొసైటీ బాధ్యులు డాక్టర్ అరోరా బృందం ఖమ్మం వస్తున్నారని, సంకల్ప సంస్థతో కలిసి వ్యాధిపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ రోజు రక్త పరీక్షలు చేయించుకున్న చిన్నారులకు వారు వైద్య పరీక్షలు చేస్తారని అన్నారు. అనంతరం తలసేమియా చిన్నారుల కోసం సేవలందించేందుకు ముందకొస్తున్న దాతలను డాక్టర్ రాజేష్‌గార్గె సత్కరించి, మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ ఎన్.నర్సయ్య, డాక్టర్ డి.నారాయణమూర్తి, డాక్టర్ లక్ష్మదీపా, సంస్థ ఫౌండర్ పి.అనిత, ఉపాధ్యక్షురాలు పావని, కోశాధికారి పి.రవించదర్, ఉదయ్ భాస్కర్, ఎన్.ఉపేందర్, అనురాధ, షీవేన్, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## రక్తదాన శిబిరంలో పాల్గొన్న దడియాల ఆదినారాయణ

### ఆపదలో ఉన్న వారి కోసం రక్తదానం చేసిన టిడిపి మండల కన్వీనర్







యాడికి జనవరి 08 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మ చెన్నకేశవ స్వామి గుడి ఎదురుగా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు వేడుకాపుర ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలుగుదేశం మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ ఆపదలో రక్తం దొరకక ఇబ్బంది పడుతున్న వారి గురించి తెలుసుకొని వెనువెంటనే తన విలువైన రక్తాన్ని దానం చేయడం జరిగింది. ఈ శిబిరంలోనే తెలుగుదేశం నాయకుడు కోదూరు నీలకంఠారెడ్డి కూడా రక్తాన్ని దానం చేయడం జరిగింది. రక్తాన్ని దానం చేసిన మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ కు మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య ప్రశంసా పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గోర్తి రుద్రమనాయుడు,మహమ్మద్ రఫీ, అలవకోండ చందు, సెల్ పాయింట్ చాంద్, హాజీవలీ, షేక్షవలి, తెల్లాకులా వెంకటేష్, బాలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## శిధిలావస్థలో పాఠశాల భవనం

### భయాందోళన లో విద్యార్థులు.



ఏన్కూర్, నేటి శుభోదయ :: పెచ్చులూడి పోతున్న పైకప్పు, వర్షం వస్తే పైనుండి నీరు కారిపోతున్న భవనం..... ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులలో భయం. ఏన్కూర్ మండల పరిధిలోని భద్ర తండా గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల పాత భవనం దుస్థితి. గత 40 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ పాఠశాల భవనం శిథిలావస్థలో కి చేరుకుంది. శ్లాబ్ పెచ్చులూడి విద్యార్థులపై పడి గాయాలైన ఘటనలు ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. పాఠశాల భవనం గోడ నాని పోతు పెచ్చులూడుతుందని ఎప్పుడు





కూలిపోతుందో తెలియదని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం కూల్చివేసి కొత్త భవనాన్ని ఏర్పాటు చేయాలని మండల అధికారులకు వినతి పత్రాన్ని అందజేసినప్పటికీ స్పందించలేదని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. పాఠశాల భవనాన్ని నిర్మించి ఈనాటికి గత 40 సంవత్సరాలు అవుతోంది అని,అప్పట్లో పిల్లర్లు లేకుండా నిర్మించారని , భవనం ఎప్పుడు కూలి విద్యార్థులకు ఏ ప్రమాదం పొంచి ఉందో నని తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారు. దీంతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ విద్యాభ్యాసన చేస్తున్నారు. విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఈ పాఠశాల భవనాన్ని కూల్చివేసి కొత్త భవనాన్ని ఏర్పాటు చేయాలని అధికారుల ను గ్రామస్తులు కోరుతున్నారు.



## జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారిని కలిసిన కంబాల



నేటిశుభోదయ-గోకవరం.: బికాకినాడ జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గారిని గురువారం ఇర్రిపాక గ్రామంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ నాయకులు కంబాల శ్రీనివాసరావు పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. జ్యోతుల నెహ్రూ ని, కంబాల శ్రీనివాసరావు సాలువతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందజేసి, రామసేన డైరీ 2026, క్యాలెండర్, స్వీట్ బాక్స్ అందజేసి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో బస్ పాస్ కౌంటర్ మార్పు..

## నోటీసు లేక ప్రయాణికులకు ఇబ్బందులు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 08 నేటి శుభోదయ: ఆర్టీసీ బస్టాండ్‌లో బస్ పాస్‌లు ఇచ్చే కౌంటర్ స్థానాన్ని అధికారులు ఇటీవల మార్చారు.అయితే ఈ మార్పు గురించి బస్టాండ్‌లో ఎలాంటి నోటీసు గాని,సూచన బోర్డు గాని ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.బస్ పాస్‌ల కోసం వచ్చే విద్యార్థులు,జర్నలిస్టులు,రోగులు ఎప్పటిలాగే పాత కౌంటర్ వద్దకు వచ్చి,అక్కడ పాస్‌లు ఇవ్వడం లేదని తెలిసి నిరాశతో వెనుదిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రస్తుతం బస్ పాస్‌లు హైదరాబాద్ వైపు వెళ్లే బస్సుల స్టాప్ వద్ద ఇస్తున్నప్పటికీ,ఈ సమాచారం సరైన విధంగా తెలియక ప్రజలు ఒక చోట నుంచి మరో చోటికి తిరుగుతూ సమయం వృథ అవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు వెంటనే స్పందించి,బస్టాండ్‌లో స్పష్టమైన నోటీసు బోర్డులు ఏర్పాటు చేసి,పాస్ కౌంటర్ మార్పు విషయాన్ని ప్రజలకు ముందుగానే తెలియజేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం

### ఎంపీడీవో కంకణాల శ్రీజ రెడ్డి



మంథని, జనవరి-08, నేటిశుభోదయ: మంథని మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో మండల పరిషత్ కార్యాలయం లో గురువారం ఎంపీడీవో కంకణాల శ్రీజ రెడ్డి అధ్యక్షతన, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య తో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులకు పన్నువసులను 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. గ్రామాలలో పారిశుధ్యం పై దృష్టి సారించాలన్నారు. ప్రతి ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ మరియు చెత్తను సేగ్రిగేషన్ షెడ్డులో వేరు చేయాలని సూచించారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ సిటిజన్ సర్వీసెస్ పోర్టల్ అప్డేట్ చేయాలని సూచించారు. గ్రామపంచాయతీ రికార్డును ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని కోరారు. గ్రామసభల నిర్వహణ గురించి పలు సూచనలు తెలియజేసారు.

## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఏర్పాటు చేసిన రక్తదానానికి భారీ స్పందన

### రక్తదానం చేసిన 77 మంది రక్తదాతలు

యాడికి జనవరి 08 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోనే



కాక చుట్టుపక్కల మండలాల్లో కూడా తమ సేవలు కొనసాగిస్తున్న యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఏడవ వార్షికోత్సవం



సందర్భంగా మెయిన్ బజార్ లో ఉన్న శ్రీ లక్ష్మ చెన్నకేశవ స్వామి గుడి ఎదురుగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి భారీ స్పందన లభించింది. ఈ రక్తదాన శిబిరంలో రక్తదాతలు పెద్ద ఎత్తున పాల్గొని తమ రక్తాన్ని దానం చేసి ఆపదలో ఉన్న వ్యక్తులకు ప్రాణదాతలుగా మారారు. మొదట ఈ కార్యక్రమంలో యాడికి సిఐ ఆర్. శ్రీనివాసులు, ఎమ్మార్వో కే ప్రతాప్ రెడ్డి,యాడికి తెలుగుదేశం మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, గొర్తి రుద్రమ నాయుడు తదితర నాయకులు విచ్చేసి రక్తదానం చేసిన వ్యక్తులకు ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారు చేస్తున్న సేవలు అమోఘమని, ఆపదలో ఉన్న వారికి రక్తం అవసరమైనప్పుడు ఎంత దూరమైనా వెళ్లి రక్తం





అందించడం, నిరుపేదలకు సరుకులు అందించడం, ఉచిత కంటి



వైద్య శిబిరం, ఉచిత గుండె వైద్య శిబిరం, ఉచిత ఊపిరితిత్తుల శిబిరాలు తదితర హెల్త్ క్యాంపులు నిర్వహించడంతో పాటు, అంతిమ కార్యక్రమం చేయడానికి ఆ నలుగురు తోడు లేని వారికి ఎలా చేయాలో అనే మదనపడే వారికి అండగా మేమున్నాము అంటూ పార్థివ దేహాలను చివరి మజిలీకి చేర్చడంలో మీరు చేస్తున్న సేవ ఎనలేనిదని తెలిపారు. ఈ సందర్భంగా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ దేవుడు మాకి తోడున్నంతవరకు మా సేవలు కొనసాగిస్తామని ఎటువంటి అవాంతరాలు ఎదురైనా వెనకాడబోమని తెలియజేశారు. యాడికిలో ఉచిత అంబులెన్స్, ఉచిత వైకుంఠ రథం, ఉచిత ఫ్రీజర్ బాక్స్, ఏర్పాటు చేయాలనుకుంటున్నామని నిధులు సమకూరగానే వాటిని ఉచితంగా ప్రజలకు అందించడం కర్తవ్యం గా



పెట్టుకున్నామని తెలిపారు. అలాగే తొందరలో అవయవ దానం కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేయాలనుకుంటున్నామని ఎవరైనా అవయవ దాతలు ఉంటే తమ సంప్రదించాలని తెలిపారు. ఈ రక్తదాన కార్యక్రమంలో 77 మంది రక్తదాతలు రక్తదానం చేయడం జరిగిందని తాడిపత్రి సేవా బ్లడ్ సెంటర్ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాడపత్రి సేవా బ్లడ్ సెంటర్ డాక్టర్ బి వెంకట కిషోర్, నిర్వాహకులు పేరి అశోక్ కుమార్, పేరి విజయకుమార్, టెక్నికల్ సూపర్వైజర్ పవన్ , సిబ్బంది వినయ్, రాంబాబు , యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు బండారు



బాలకృష్ణ, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, చందగాని ధృవ నారాయణ, చింతా నరసింహ, గాంధీజీ స్కూల్ రామ మోహన్,సాకరే శంకరప్ప, బోయ అశోక్ , రాజస్థాన్ టీ స్టాల్ హరీష్, టి లక్ష్మకాంతమ్మ, సిద్ధవటం తిరుమలరెడ్డి, పర్లపాటి మహేంద్ర,దాసరి ఆంజనేయులు, ఎ,యుగంధర్,బి ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు...

## సమాజ సేవ చేసేందుకు దూకుడు

### మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహం బీసీ రిజర్వేషన్లో ఎక్కడైనా పోటీకి వీరంశెట్టి సీతారాములు కాంగ్రెస్ పెద్దల ఆశీర్వాదంతోనే మిన్నంటిన ఆత్మవిశ్వాసంతో ముందుకు





వైరా, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ పార్టీ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టునుందనే విషయం స్పష్టమవుతుంది.అబశ్రీశ్రీ సామాజిక స్పృహ, చైతన్యం కలిగిన వ్యక్తులకు ఈసారి అవకాశం ఇచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాజకీయాలపై, సామాజిక పరిస్థితులపై ఆసక్తి అనుభవం కలిగిన వ్యక్తుల వైపు కాంగ్రెస్ పెద్దలు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. రాజకీయ కుటుంబ నేపథ్యం లేనప్పటికీ, సామాజిక సేవ చేయాలని రాజకీయాల్లోకి అడుగుపెట్టిన, ఆశావాహులు చూపిస్తున్న ఉత్సాహానికి ఆయా వార్డుల ప్రజలతో పాటు పలువురు ఫిదా అవుతున్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలనే యోచనలో కూడా ఆశావాహులు ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డుల్లో ప్రజలు కూడా ఆసక్తిగా ఉన్నట్లు కూడా తెలుస్తోంది. ఎంతోమందిని ఆదరించి ఓట్లు వేసి గెలిపించి నాయకులుగా సమాజం లో గొప్ప నేతలుగా తయారు చేశామని, ఈ ఒక్కసారి రిజర్వేషన్ ఆశావాహుడైన సామాజిక వర్గానికి కేటాయిస్తే, తమ మద్దతును కచ్చితంగా ఆయనకే ఇచ్చేందుకు సర్వత్రా సిద్ధమవు తున్నట్లు తెలుస్తోంది. ఆ జాబితాకు చెందిన వ్యక్తే తన వ్యాపారాన్ని ఇంటిపేరుగా మార్చుకొని భవాని రియల్ ఎస్టేట్ సీతరాములుగా గుర్తింపు తెచ్చుకున్న ప్రజల్లో తలలో నాలుక గా మెలుగుతున్న సీత రాములు. గత సంవత్సరన్నర కాలం నుండి రాజకీయ ఆరంగ్రేటం చేసి తన వ్యాపారాన్ని సైతం పక్కనపెట్టి ప్రజాసేవ చేయాలనే ఏకైక అరుణ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు సీతారాములు. పలు వార్డుల్లో నీ ప్రజలను కలుస్తూ వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు తను ఆశీర్వచాలంటూ పలువురిని కోరు కుంటున్నారు ఆయన ఎంతోమందికి ఓట్లు వేసి గెలిపించి, తమ ఓట్లతో గొప్ప నాయకులుగా విలువందేందుకు కృషి చేశామని ఒక్కసారి సీతారాములకు అవకాశం ఇవ్వాలంటూ ప్రజల్లో చర్చ జరుగుతోంది. బీసి సామాజిక వర్గంలో మహిళకు కేటాయించిన తన భార్యను పోటీలో ఉంచేందుకు తను సిద్ధంగా ఉన్నట్లు ఆయన సన్నిహిత వర్గాల ద్వారా సమాచారం. సామాజిక స్పృహ కలిగిన నాయకుని గెలిపించాలని ఆసక్తి చూపే



ఆశావాహులకే కాంగ్రెస్ పెద్దలు మద్దతు ప్రకటించాలని విషయంపై వారు కూడా ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. కాంగ్రెస్ పెద్దలు ఆశీర్వదిస్తే ప్రజల అభిమానం ఆశీర్వాదంతో ప్రజా సేవ చేసుకునే భాగ్యం తనకు ఇవ్వాలని.. సీతారాములు ప్రజా ఆశీస్సులు కోసం ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది.

### కనుమరుగవుతున్న సంక్రాంతి శోభ

### జాడ లేని హరిదాసులు, తగ్గిపోతున్న గంగిరెద్దులు

## అలనాటి సంబరాల సందడేది

వైరా, నేటి శుభోదయ ::: సంక్రాంతి పండగ వస్తుందంటే సందడి కనిపించేది. ప్రస్తుతం చూద్దాం అన్నా అలాంటి సంప్రదాయాలు ఎక్కడ కనిపించడం లేదు. నేటి ఆధునిక యుగం లో పాశ్చాత్య పోకడలకు అలవాటు పడిన ప్రజలు పాతతరం, అచ్చతెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు మంగళం పాడుతున్నారు. మొదటి పండగ శో భకి చాలా ప్రత్యేకత ఉంది.గోదావరి ధనుర్మాస వ్రతం ఆచరించి శ్రీ రంగ నాథ స్వామితో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని, దానికి సంకేతంగా నే భోగి పండుగ ఆచరణలో వచ్చినట్లు పెద్దలు చెబుతున్నారు. అందుకే సంప్రదాయ ముగా భోగి పండుగను జరుపు కుంటారు.భోగి పండుగ రోజున తెల్లవారు జా మునే నిద్రలేచి ఇంట్లో ఉన్న పాత సామాన్లు, కర్రలను వేసి మంట పెడతారు. భోగి మంటల అనంతరం తైలంగాభ్యన స్నానం చేసి కొత్తబట్టలు ధరించి దే వుడిని పూజిస్తూ నైవేద్యం పెడతారు. సాయంత్రం పిల్లలు మీద భోగి పం డ్లు, సెనగలు, పూలు అక్షంతలతో ఆశీర్వదిస్తారు. ఇలా చేయడం వలన నూతన సూర్యకాంతితో పిల్లల కు బుద్ధి వికాసం ఆరోగ్యం జరుగుతుందని పెద్దలు భావిస్తారు.రెండవ రోజు పండుగ సంక్రాంతి, ఉత్తరాయాన పుణ్యా కాల మైన సంక్రాంతి అంటే సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే రోజు ఆనాటితో దక్షణాయాన ముగిసి ఉ త్తరాయణం ప్రారంభ మవుతుంది.ఇది మహాపుణ్య కాలమని ఈ సమయంలో మరణించేవారు. స్వర్గానికి వెళ్తారని భావిస్తూ పి తృ దేవతలకు తర్పణం చేయడం దానం చేయడం సంప్రదాయంగా ఎంచు కుంటారు. అంతేగాక ఎల్ల కాలం సుమంగళిగా ఉండాలని



మహిళలు సుగంధి ద్రవ్యాలను దానం చేస్తారు.సంక్రాంతి రోజు చిన్నవారు, పెద్దలకు దండం పెట్టి ఆశీర్వాదం పొందడం వలన మొక్కులు పండుగ అని కూడా పిలుస్తారు.ఇక మూడోవ రోజు జరుపు కునేది కర్షకులకు, రైతులకు ప్రీతి పాత్రమైన కనుమ, కనుమ సంక్రాంతి ఆ నందాన్ని పశు పక్షదులు కూడా పొందాలన్న ఉద్దేశంతో కనుము రోజున వాటికి పూజ చేస్తారు. హరిదాసు నీ జాడ ఎక్కడ హరిలో రంగ హరి శ్రీముద్ర రామణ గోవిందా హరి అంటూ భక్తి రస సంప్రదాయాల తో రాగ యుక్తంగా పాట పాడుతూ గజ్జలు కట్టిన కాళ్లతో లయబద్ధంగా చిం దులు వేస్తూ సంక్రాంతి మాసంలో పల్లె వాకిట పలకరించే హరిదాసులంటే తె లుగు నాట తెలియని వారు ఉండరు.ఇది ఒకప్పటి మాట కానీ నేటి తరాని కి వీరి గురించి లోగడ మనకు హరిదాసులు ఉండేవారని తెలుసా అంటూ వి వరించాల్సిన పరిస్థితి ప్రస్తుతం నెలకొంది.జోష్ తగ్గిపోతుందా ఒకప్పుడు సం క్రాంతి వచ్చిందంటే చాలు ఇళ్ల ముందు తెల్లారే సరికి హరిదాసులు దర్శనమి చ్చేవారు.కీర్తనలు ఆలకిస్తూ జనాలను ఆనందపరిచేవారు.తంబోరా భజన చెక్కలు మెడలో దండ కాళ్లకు గజ్జలు తలపై అక్షయపాత్ర పెట్టుకొని సిని మాలలో నారదునిగా కనిపించేవారు. హరిదాసులు తమ తంబురాను వాయి స్తూ చేతిలోని చెక్కలతో భజన చేస్తూ ఇంటింటికి తిరుగుతూ కీర్తనలకు నా ట్యం చేసేవారు.సంక్రాంతి అంటే..పల్లెల్లో ఎక్కువగా కనిపించేది. గంగిరెద్దుల సందడే పల్లె గ్రామాలలో కూడా సంక్రాంతి వారం రోజులు ముందు నుండి గం గిరెద్దులు వారి సందడి చాలా ఎక్కువగా ఉండేది.మారుతున్న సమాజంతో పాటు ప్రజలు కూడా బిజీ కావడంతో సంక్రాంతి సందడి ఏమి కనిపించడం లే దు.గంగిరెద్దుల వారి చప్పుడులే కనిపించడం లేదు.అప్పట్లో పెద్దలు అందరూ వారిని ఎంతో ఆప్యాయతంగా దానాలతో ఇచ్చి పంపించేవారు. గంగిరెద్దుల వారి హంగులు శృతి, సన్నాయి బూర,డోలు, చేతిలో కంచుతో చేయబడిన చిన్న చే తిగంట వేషధారణలో నెత్తికి రంగుల తలగుడ్డ, మూతి మీద కోరమీ సాలు చెవులకు కమ్మల జోడు వారు వీరు ఇచ్చిన పాతకోటు భుజం మీద కండువా చేతికి వెండి మురుగులు నుదుటన పంగనామంతో పంచ కట్టు కట్టి ఆకర్షణీయంగా తయారవుతారు. గంగిరెద్దులను చక్కగా అలంకరించి ఇంటింటికి తిప్పుతూ అయ్యవారికి దండం పెట్టు అమ్మ కి దండం పెట్టు అంటూ వివిధ



భంగిమలలో నృత్యాలు చేస్తూ దానం స్వీకరిస్తారు. గంగిరెద్దు ల ఆటల తో పల్లెలన్నీ కనుల పండుగగా ఉంటాయి. ఇంటిల్లిపాది చుట్టాలతో కళ కళ లాడుతూ సంబరాలు జరుపుకునేవారు. ప్రస్తుతం మాత్రం మారిన టె క్నాలజీతో ఫోన్లను చేత పట్టుకొని.. పెద్దవారి నుండి చిన్నవారివరకు వాటిలో నిమగ్నమై పోవడం విచారకరమనే చెప్పొచ్చు. మానవ సంబంధాలకు విలువ లను ఇస్తూ సాంప్రదాయ కళలను.. కులవృత్తులను కాపాడవలసిన బాధ్యతా ప్రతి ఒ క్కరిపై ఉంది.

## వివేకానంద జయంతి ఉత్సవాలు నిర్వహించిన సొసైటీ సోల్జర్స్ యూత్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 08 నేటి శుభోదయ: అర్సపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సొసైటీ సోల్జర్స్ యూత్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి ఉత్సవాలను నిర్వహించడం




జరిగింది.కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు ఇంపార్టెంట్ బిట్ బ్యాంక్ ను అందజేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనపరుస్తున్న విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సొసైటీ సోల్జర్స్ యూత్ అధ్యక్షులు మేదరి శేఖర్ మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం విద్యార్థులను ప్రోత్సహిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పడం జరిగింది.కార్యక్రమంలో అతిధులుగా నిజామాబాద్ నార్త్ మండల్ ఎంఈఓ ఆర్.వెంకట్ నారాయణ పాల్గొని మాట్లాడుతూ..”స్వామి వివేకానంద భారత దేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలల విస్తరింప చేశారని నేటి ఆధునిక యువతకు ఆయన ఎంతో ఆదర్శ ప్రాయుడని,ఆయనను ఆదర్శంగా తీసుకొని మన యొక్క భారతీయ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలని” ఆయన అన్నారు.మరో అతిధి డిస్టిక్ చీఫ్ లీగల్ హెడ్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రముఖ న్యాయవాది రాజ్ కుమార్ సుబేదర్ మాట్లాడుతూ..”ఇనుప కండరాలు,ఉక్కు నరాలు,వజ్ర సంకల్పం కలిగినటువంటి 100 మంది యువకులను నాకు ఇస్తే నేను దేశాన్ని మార్చగలను అని వివేకానంద స్వామి అన్నారని” ఆయన అన్నారు.యువ న్యాయవాది పిల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ..”విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని చరిత్ర తెలుసుకుంటేనే చరిత్రను సృష్టించగలరని మనం అందుకు వివేకానంద చరిత్రను ఆదర్శంగా తీసుకొని పాటించాలని” ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు,యూత్ సభ్యులు వంశీ,పాండు,సాయి తేజ,చందు విష్ణు,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

## యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యం

### వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఉపసర్పంచ్ ప్రమోద్ రెడ్డి

### మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహణ





కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: క్రీడాకారులు తమ ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని లేమామిడి గ్రామ ఉపసర్పంచ్ ప్రమోద్ రెడ్డి అన్నారు. గురువారం లేమామిడి గ్రామ క్రీడా మైదానంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి క్రీడా పోటీలను వేదికగా చేసుకొని యువత రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ టోర్నమెంట్‌కు ఉపసర్పంచ్ ప్రమోద్ రెడ్డి, దిద్దెల శివకుమార్‌లు స్పాన్సర్‌లుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు శ్రీకాంత్ రెడ్డి, గ్రామ యువకులు బషీద్, భరత్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, ఇంతియాజ్, పురుషోత్తం, హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నామకరణ వేడుకల్లో మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



పులిచెర్ల, జనవరి 8,(నేటి శుభోదయ) :తిరుపతిలో గురువారం జరిగిన.. చిత్తూరు జిల్లా. పులిచెర్ల మండలం గడ్డంవారిపల్లి పంచాయతీ పాపిరెడ్డిగారిపల్లెకు చెందిన వైసిపి నాయకులు గుండుపల్లి భాస్కర్ రెడ్డి లత దంపతుల కుమార్తె విష్ణు ప్రియ కుమారుడు నామకరణ వేడుకల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. నామకరణం వేడుకల్లో విష్ణుప్రియ కార్తీక్ దంపతులను ఆశీర్వదించి. చిన్నారికి శుభాశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో పులిచెర్ల ఎంపిపి సురేంద్రనాథ రెడ్డి వైసిపి నాయకులు లోకనాథరెడ్డి, జయచంద్రారెడ్డి, బంధువులు, సన్నిహితులు,స్నేహితులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 08 నేటి శుభోదయ: జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ గురువారం సందర్శించారు.సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు.ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు.ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును గమనించి పలు సూచనలు చేశారు.కలెక్టర్ వెంట నిజామాబాద్ అగ్ని మాపక శాఖ అధికారి శంకర్,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు,సిబ్బంది సాత్విక్,విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నేటి నుండి వేదాద్రిగుట్టపై శ్రీ లక్ష్మనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

### వెల్జాల్ వేదాద్రి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి మాజీ ఎంపీపీ.సిఎల్. శ్రీనివాస్ యాదవ్

జనవరి 8 తలకొండపల్లి:నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో వేదాద్రి గుట్టపై వలసిన శ్రీ లక్ష్మనరసింహస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.ఈనెల 9,10,11,తేదీలలో మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రులు,ఎంపీలు ఎమ్మెల్యేలు,వివిధ పార్టీల నాయకులు, గ్రామంలోని నూతన పాలకవర్గం సభ్యులు,పెద్ద ఎత్తున



పాల్గొని బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ ధర్మకర్త శ్రీనివాసమూర్తి తెలిపారు. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ఈ శుక్రవారం నుండి ఆదివారం వరకు వేదాద్రి గుట్టపై శ్రీ శ్రీ




స్వయంభూగా వెలసిన శ్రీ లక్ష్మనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా దిగ్విజయంగా కన్నుల పండుగ జరుగుతాయని ఈ వేడుకను చూడడానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భక్తులు రావడం జరుగుతుందని,తెలిపారు.మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ స్వామివారిని దర్శించుకుని బ్రహ్మోత్సవాల ఏర్పాటు గురించి ఆలయ ధర్మకర్త శ్రీనివాసమూర్తితో చర్చించడం జరిగింది.ఈ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఉదయం గణపతి పూజ,గోపూజ, శ్రీ లక్ష్మనరసింహస్వామి వారికి అభిషేకము, లక్ష పుష్పార్చన, అగ్ని ప్రతిష్ట,సాయంత్రం తీర్థ ప్రసాదాలు,సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి,శనివారం మండప పూజలు పుష్పార్చన అభిషేకం,నవగ్రహ మహా సుదర్శన హెూమం,సాయంత్రం బండ్ల త్రిప్పుట,పుష్పార్చన,వేద పండితులు కాకునూరు సూర్యనారాయణ మూర్తి దివ్య ప్రవచనములు,భజన కీర్తనలు కార్యక్రమాలు జరుగుతాయి.ఆదివారం గణపతి ప్రార్ధన మండప పూజ చక్రతీర్థం,ఆలయ బలి,పూర్ణాహుతి అనంతరం శ్రీ వేదాద్రి



లక్ష్మనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరుగుతుంది.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయి.ధర్మో రక్షతి రక్షతః ధర్మమును కాపాడితే ఆ ధర్మమే మనల్ని రక్షస్తుంది.ఆలయ అభివృద్ధికి అందరూ మన ధర్మముగా భావించి యధాశక్తిగా ధన, వస్తు రూపంలో సహకరించగలరని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి,వేద పండితులు మురళీ శర్మ,అశోక్ గుప్త, ఆయిల్ నరేందర్ గౌడ్,కటిక మోహన్లాల్,బోయ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ ఎమ్మెల్యే నివాసంలో అయ్యప్ప పడిపూజ

### భక్తి శ్రద్ధలతో గురు స్వామి బల్యపల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహణ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 08 నేటి శుభోదయ: జిల్లా కేంద్రంలోని మిర్చి కాంపౌండ్ కిసాన్ వేర్ హౌస్ లో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా దంపతులతో సహా వారి కుటుంబ సభ్యులు,ఆయన తనయుడు ధన్పాల్ ప్రణయ్ స్వామి నిర్వహించిన పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా,కన్నుల పండుగగా జరిగింది.ఎమ్మెల్యే స్వస్థలం





కిసాన్ వేర్ హౌస్ అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది.అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులతో “పడిపూజ మహోత్సవాన్ని”బ్రహ్మశ్రీ బల్యపల్లి సుబ్బారావు గురుస్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు.పడిపూజ కోసం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ కిసాన్ వేర్ హౌస్ లో వారి తనయుడు ధన్పాల్ ప్రణయ్ కుమార్ ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి పూలతో వైభవంగా అలంకరించారు.వాస్తు పూజ,గణపతి, సుబ్రహ్మణ్యస్వామి,అయ్యప్ప స్వామి ల ప్రాణప్రతిష్ట, పడిపూజ, అయ్యప్ప స్వామికి అభిషేకం,మంత్రపుష్పం తదితర క్రతువులతో పూజలు నిర్వహించారు. పడిపూజ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ సతీమణి ధన్పాల్ మణిమాలతో పాటు సకుటుంబ సపరివార సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు.పడిపూజ మహోత్సవ వేడుకలను తిలకించడానికి అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.పడిపూజ సందర్భంగా అయ్యప్ప స్వాములకు,భక్తుల కోసం ఎమ్మెల్యే ప్రత్యేకంగా బిక్షను ఏర్పాటు చేశారు.బల్యపల్లి సుబ్బారావు గురు స్వామి మాట్లాడుతూ....“అయ్యప్ప స్వామి ఆశీస్సులతో హిందూ ధర్మ పరిరక్షణ కోసం పాటు పడే నాయకులు దొరకడం మన అదృష్టమన్నారు.భక్తుల కోసం ఇంత అద్భుతంగా కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యేకి హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతున్నాను” ఆయన బాటలో వారి తనయులు ఆధ్యాత్మిక బాటలో నడవడం గొప్ప విషయం అని ఆయన తనయుడు ధన్పాల్ ప్రణయ్ స్వామి అయ్యప్ప మాలధారణ వేసి ఇంత గొప్పగా ఓ పండగ వాతావరణంలో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు.అయ్యప్ప స్వామి పడి పూజ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ హైందవ సంస్కృతిలో కుటుంబ వ్యవస్థకు ఉన్న విలువ అపరమని ముఖ్యంగా సంస్కారం,సేవ,పరస్పర గౌరవం,ప్రేమ ఇవన్నీ మన కుటుంబాన్ని నిలబెట్టే వేర్లలాంటివన్నారు.ఈ విలువలన్నింటినీ కాపాడుతూ మన సనాతన ధర్మం వేల ఏళ్లుగా నడుస్తుంది.ప్రపంచం మారినా,యుగాలు మారినా,మన కుటుంబ వ్యవస్థ మాత్రం ధర్మాధారంగా వెలుగుతూ వస్తోందన్నారు.అయ్యప్ప స్వామి భక్తి కూడా అంతే పవిత్రం అని అన్నారు.ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు 41 రోజుల దీక్షలోకి ప్రవేశిస్తారన్నారు.ఈ మాలధారణ అంటే కేవలం ఆచారం కాదని,ఇది మనస్సును శుద్ధి చేసే సాధన,శరీరాన్ని నియంత్రించే నియమం అని అన్నారు.ఆత్మను ఉన్నత స్థితికి చేర్చే మార్గం అని అన్నారు.ఈ 41 రోజులు భక్తులు పాటించే అహింస,సత్యం,సాధన ఇవన్నీ మన



సనాతన ధర్మం నేర్పిన విలువలే అని,ఒకరి పై మరొకరికి గౌరవం,సమానత్వం,అన్నదమ్ముల బంధం ఇవే అయ్యప్ప స్వామి భక్తి అని తెలిపారు.అయ్యప్ప స్వామి ఆశీస్సులతో సమాజంలో ఐక్యత, కుటుంబాల్లో ఆనందం,ప్రతి ఇంట్లో సంపూర్ణ ఆరోగ్యం,సంపద,శాంతి ప్రసాదించాలని స్వామి వారిని భక్తి శ్రద్ధతో పూజించారు.

# పొంగులేటి ఇంట ఆత్మీయ ‘మాధురి’యం

### స్వరాజ్యమ్మ శ్యామలమ్మల పర్యవేక్షణలో పసందైన వంటకం

ఖమ్మం, నేటి శుభోదయ ::: అధికార హెూదా కన్నా ఆత్మీయతకే పెద్దపీట వేస్తోంది తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసం. సంక్రాంతి పండుగ అంటే కేవలం వేడుక మాత్రమే కాదు, తోటి మనుషుల నోరు తీపి చేయడమే అసలైన పండుగ అని చాటుతున్నారు ఆయన సతీమణి మాధురి. ప్రతీ ఏటా తమను నమ్ముకున్న వారికి రుచికరమైన పిండివంటలు



అందించే ఆనవాయితీని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు.

#### అమ్మ, అత్తమ్మల పర్యవేక్షణలో ఆప్యాయత వడ్డన



ఈసారి పిండివంటల తయారీలో ఒక ప్రత్యేకత సంతరించుకుంది. తన అత్తమ్మ స్వరాజ్యమ్మ, అమ్మ శ్యామలమ్మల పర్యవేక్షణలో ఈ వంటలను సిద్ధం చేయిస్తున్నారు. కుటుంబంలోని ఈ ఇద్దరు పెద్దల సమక్షంలో పాతకాలపు రుచులు ఉట్టిపడేలా వంటశాల సందడిగా మారింది. హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చి మరీ ముఖ్యంగా ఇంట్లోని పెద్దల మార్గనిర్దేశంలో ఈ వంటకాలు



చేయించడం విశేషం.

#### ఘుమఘుమలాడే పసందైన రుచులు



ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ప్రస్తుతం ఓ పెద్ద వంటిల్లులా మారిపోయింది. నేతి అరిసెలు, ఫ్లవర్, బాదుషాలు, మిక్చర్, నెలవంకలు వంటి నోరూరించే రుచులు అక్కడ సిద్ధమవుతున్నాయి. “మా కోసం నిరంతరం శ్రమించే సిబ్బంది కూడా మా కుటుంబ సభ్యులే” అని మాధురి పేర్కొన్నారు. బయట కొన్న స్వీట్ల కంటే తమ చేతులతో చేసి పెట్టే వంటకాల్లోనే నిజమైన ప్రేమ ఉంటుందని ఆమె నమ్మకం.

#### ఏడాది పొడవునా పంచే అనురాగం

పొంగులేటి కుటుంబానికి పదిమందితో ప్రేమను పంచుకోవడం ఎప్పటి నుంచో ఉన్న అలవాటు. వేసవిలో ఆవకాయ







పచ్చడి, ప్రతీ సంక్రాంతి పండుగ వేళ పిండివంటలు పంపడం ఆ కుటుంబానికి ఒక ఆచారంగా మారిపోయింది. ఎన్ని పనులున్నా, తమను నమ్ముకున్న మనుషులను గౌరవించే ఈ సంస్కృతి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అందరి హృదయాలను హత్తుకుంటోంది.

# చైల్డ్ పోర్నోగ్రఫీ కేసులో వ్యక్తిని అరెస్టు చేసిన
# ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: సోషల్ మీడియాలో చిన్న పిల్లల అశ్లీల ( చైల్డ్ పోర్నోగ్రఫీ) వీడియోలను చూసి షేర్ చేసిన కేసులో ఒక వ్యక్తిని ఖమ్మంలో అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఈ కేసు వివరాలకు వెళ్తే టిజి సిఎస్ బి, ఎన్ సి ఆర్ పి, ఎన్ సిఎం ఈసి, (నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్సప్లోయిటెడ్ చిల్డ్రన్ ) ఆధ్వర్యంలో సోషల్ మీడియాలలో జరిగే మానిటరింగ్ లో భాగంగా ఫేసుబుక్ లో చైల్డ్ పోర్నోగ్రఫీ చూసి, షేర్ చేసిన కేసులో సిఎస్ ఈఏఎం (చైల్డ్ సెక్సువల్ ఎక్సప్లోయితతిన్ అండ్ అబ్యూస్ మెటీరియల్) కంటెంట్ ఆధారంగా నమోదు చేసిన కేసులో భాగంగా వి నిరంజన్ కుమార్, 40 సం,రాల వ్యక్తిని ఖమ్మంలో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆన్లైన్లో గాని, ఇంటర్నెట్లలో గాని, సోషల్ మీడియాలో గాని ఎవరైనా చైల్డ్ పోర్నోగ్రఫీ గురించి సెర్చ్ చేసిన గాని , చూసినా గాని, షేర్ చేసిన గాని, చట్ట ప్రకారం నేరస్తులు అవుతారని తెలిపారు. ఈ కేసును దర్యాప్తు చేసిన సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఫణిందర్, ఇన్స్పెక్టర్ కే నరేష్, ఎస్ఐలు రంజిత్ కుమార్, విజయకుమార్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## ఆర్మూర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడం పట్ల ఆగ్రహం
### విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టీకరణ
### మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 08 నేటి శుభోదయ: ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని అవుట్ పేషంట్,ఇన్ పేషంట్ విభాగాలను,ఆపరేషన్ థియేటర్,శస్త్ర చికిత్స వార్డు,రిసెప్షన్ సెంటర్ తదితర వాటిని సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు.అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేసి,విధుల్లో ఉన్న వైద్యులు,సిబ్బంది హాజరు గురించి వాకబు చేశారు.ఈ సందర్భంగా డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎవరైనా అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రికి వస్తే ఎలా అని సిబ్బందిని నిలదీశారు.ఈ తరహా నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని,వైద్యులు, సిబ్బంది అందరూ విధుల్లో అందుబాటులో ఉంటూ



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు.తాను క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు జరుపుతానని,నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.ప్రతిరోజు సగటున ఎంత మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారు,వారిలో ఎంతమంది ఇన్ పేషంట్లుగా అడ్మిట్ అవుతున్నారు, వైద్యులు, సిబ్బంది సరిపడా సంఖ్యలో ఉన్నారా,ఔషధాలు పూర్తి స్థాయిలో ఉన్నాయా అని ఆరా తీశారు.స్థానికంగా నెలకు సగటున ఎన్ని సాధారణ ప్రసవాలు చేస్తున్నారు,సిజేరియన్లు ఇక్కడే అవుతున్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని,వాటిని సద్వినియోగం చేసుకుని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ ఉన్నారు.



## గ్రామాలను సందర్శించిన
## జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య





మంథని రూరల్, జనవరి-08, నేటిశుభోదయ: మంథని మండలంలోని గద్దలపల్లి, సూరయ్యపల్లి గ్రామాలను గురువారం జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. గ్రామాలలో కాలువలను, నర్సరీలను ,సెగ్రిగేషన్ షెడ్లను పరిశీలించారు. 100% ఇంటి పన్ను వసూలు చేయాలని, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. గ్రామాలలో పారిశుద్ధ్యం అందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమం లో అయన వెంట నూతన సర్పంచ్ లు, ఆర్ల నాగరాజు, సుజాత, ఉప సర్పంచ్ లు అరెల్లి సుచిత- వరుణ్ గౌడ్ కార్యదర్శి జైపాల్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని ప్రారంభించిన
### గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి



గజల్ నియోజకవర్గం 08 జనవరి 2026 : నేటి శు భోదయం: సిద్దిపేట జిల్లా : గజ్వేల్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఆశ్రయం హాండ్స్ ఆఫ్ హెూప్ వారి సహకారంతో తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ పోసానిపల్లి రాజు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు అనంతరం ఆశ్రయం హాండ్స్ ఆఫ్ హెూప్ వారిని, సర్పంచ్ రాజును అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్నలను పొందాలున్నారు ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి మందులను పంపిణీ చేశారు ప్రజలందరూ ఆరోగ్యాలను



కాపాడుకోవాలన్నారు ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, సరైన ఆహారం తినాలని, వాకింగ్ వ్యాయమం లాంటి రోజు గంట సేపు చేయాలని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే వంటనూనెలను తగ్గించుకోనీ, బయట తినే ఆహారపు అనువాట్లను మానుకోవాలని, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, పీర్లపల్లి మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీశైలం మాజీ కో అప్షన్ ఇక్బాల్, ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్ డాక్టర్. అభిషేక్ స్వాతి, నందిని,మనోజ్ఞా జయరాజు డాక్టర్లు పాల్గొన్నారు.అలాగే మెడికల్ టీమ్ లీడర్ స్వామి - ఫార్మసీ ఇమ్మానుయేల్ - ల్యాబ్ టెక్నీషియన్ అండ్ పారామెడికల్ టీమ్ తిమ్మాపూర్ గ్రామ ఉపసర్పంచ్ నాగరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మహేందర్, వార్డు మెంబర్లు రామచంద్రం భార్గవి అనూజ సుదర్శన్ ప్రశాంత్ కవిత సీనియర్ నాయకులు రాజయ్య కనుకయ్య సత్యనారాయణ తదితరులున్నారు

# సైబరాబాద్‌ను హైదరాబాద్‌లో కలపవద్దు
# బండ్లగూడ జాగిర్ అఖిలపక్ష ప్రజా వేదిక డిమాండ్



నేటి శుభోదయ రాజేంద్రనగర్: సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌ను హైదరాబాద్ నగరంలో విలీనం చేయాలన్న ప్రతిపాదన తోపాటు రాజేంద్రనగర్ సర్కిల్ గా ఏర్పాటు చేసిన జిహెచ్ఎంసి సర్కిల్ ను శేరిలింగంపల్లి జోన్లోకి మార్చాలని బండ్లగూడ జాగీర్ అఖిలపక్ష ప్రజా వేదిక నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సి వై ఆర్ ఫంక్షన్ హాల్ లో గురువారం అఖిలపక్ష ప్రజావేదిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.హిమాయత్ సాగర్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు స్పష్టమైన తీర్మానాన్ని ప్రకటించారు. కొత్తగా రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు




కానీ ఈ సర్కిల్ ను శేరిలింగంపల్లి జోన్ లోకి మార్చాలన్నారు చార్మినార్ జూన్లోకి మార్చడం వల్ల తాము పూర్తిగా వెనుకబడి పోతామని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమ ప్రాంతం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతూ ఉందని దీనిని పూర్తిగా ప్రభుత్వం అన్యాయం చేస్తూ చాన్నార్ జోన్లోకి మార్చడం సరికాదన్నారు. అలాగే సైబరాబాద్ ప్రాంతంలో అనుసంధానమైన తమ ప్రాంతాన్ని హైదరాబాద్ నగరంలోకి మార్చడం అన్యాయమన్నారు హైదరాబాద్ కమిషనరేట్ లోకి తమ ప్రాంతాన్ని అంతా విలీనం చేయాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలన్నారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకమైన భౌగోళిక, జనాభా, పరిపాలనా అవసరాలు కలిగి ఉందన్నారు.హైదరాబాద్‌లో కలపడం వల్ల భద్రతా వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడుతుందని నాయకులు హెచ్చరించారు. ఇప్పటికే సైబరాబాద్ పోలీస్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తోందని, దాన్ని మార్చాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు.ఈ నిర్ణయం ప్రజలపై భారాన్ని మోపుతుందని, ట్రాఫిక్, శాంతిభద్రతలు, సేవల పంపిణీలో గందరగోళం ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు. గతంలో తమ ప్రాంతాన్ని శేరి లింగంపల్లి జోన్లోకి మార్చారని అదే జోన్లోకి తమను విలీనం చేయాలన్నారు తమకు చార్మినార్ జోన్ అనుకూలంగా ఉండదని స్పష్టం చేశారు.ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ఈ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మాజీ రైతు సహకార సంఘం చైర్మన్ రాందాస్ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు అన్నపురెడ్డి భీమార్జున్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మాజీ రైతు సహకార సంఘం ఉపాధ్యక్షుడు అన్నపురెడ్డి మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీశైలం ముదిరాజ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి పార్టీ కోకన్వీనర్ మహాలింగం గౌడ్, రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యుడు నీరుడు శేకర్ ముదిరాజ్, బండ్లగూడ జాగిరపు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, బిజెపి పార్టీ అధ్యక్షుడు మహేష్ యాదవ్, మాజీ సర్పంచ్ కె.సదానంద్, మాజీ వార్డ్ సభ్యుడు సురేష్ ముదిరాజ్, మాజీ కార్పొరేషణ్ మేయర్ ప్రతినిధి ప్రేమ్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు ప్రశాంత్ నాయక్, భూపాల్ గౌడ్,సురేష్ గౌడ్, గోపాల్ ముదిరాజ్, నిరుడు పవన్ సాయి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,నరేష్ యాదవ్ అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాధనంతో ఆటలాడుతున్న కాంట్రాక్టర్లు

### పట్టుమని పది రోజులు గడవకముందే
### నాణ్యత లోపించిన బిటి రోడ్డు?
### కోట్ల రూపాయల వెచ్చించి పోసిన
### రోడ్డు కాంట్రాక్టర్ల జేబు నింపుతోందా?
### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
### లక్ష్యన్ని నీరుగారుస్తున్న కాంట్రాక్టర్ల?



చింతకాని, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలోనే మధిర అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రాముఖ్యత ఉంది. ఆ మధిర నియోజకవర్గంలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరుగుతున్న విషయం విదితమే.దీన్ని అదునుగా భావించిన బడా కాంట్రాక్టర్లు తమకు ఇష్టానుసారం రోడ్లను పోస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. చింతకాని మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం నుండి వయా చిన్నమండవ, పోలంపల్లి సరిహద్దు వరకు గత సంవత్సరంలో సుమారు 9 కోట్ల రూపాయల పైచిలుకు డబ్బులను వెచ్చించి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతులు మీదుగా శంకుస్థాపన జరిగింది. సంవత్సర కాలం నుండి బీటీ రోడ్డు పనులు కొనసాగాయి గత పది రోజులు క్రితం రోడ్డుపై తారువేసినారు. గ్రామంలో యువకులు,గ్రామ ప్రజలు కొందరు చూడగా రోడ్డు నాణ్యత లోపం కనిపించింది,అందులో కొందరు తారు



రోడ్డుని తమ ఎడమ చేతితో కిందకి పెట్టి పైకి లాగితే ఒక చాపను లేపి మడత వేసిన విధంగా తారు రోడ్డు లేచి వస్తున్నది ఈ పనుల్లో నాణ్యత లేదని మాట్లాడుకుంటూ,పట్టుమని పది రోజులు కాకముందే తారు రోడ్డు ఇంత నాణ్యత తక్కువగా ఉన్నదని ఒకరికొకరు చెప్పుకుంటూ వాపోయారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిరని రూపురేఖలు మారుస్తానని కంకణం కట్టుకొని తనదైన శైలిలో ముందుకు పోతుంటే కాంట్రాక్టర్లు మాత్రం తమ జేబులు నింపుకునే పనిలో ఉన్నారని గ్రామాల్లో ప్రజలు చెవుల కోరుకుంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు రోడ్డు పరిశీలనకు వచ్చి రోడ్డు యొక్క నాణ్యత ప్రమాణాలు పాటించారో లేదో తెలుసుకోవాలని వారు కోరారు. ఇలా నాసిరకమైన రోడ్లు పోసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా చూడాలని,కనీసం పోసిన రోడ్డు సంవత్సరాల కాలం కూడా ఉంతుందో, ఉండదో అని నమ్మకాన్ని నిలబెట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరు తున్నారు.ఒకవైపు మధిర నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.మరోవైపు ఆయన ఆశయానికి తూట్లు పొడుస్తున్నారంటూ ప్రజానికం గుసగుస లాడుతున్నారు.

# త్యాగాల చరితకు వందేళ్లు

### ఖమ్మంలో ముగింపు ఉత్సవాలు
### ట్రంపుకు భయపడుతున్న మోడీ
### చర్చల ద్వారా జల వివాద పరిష్కారం
### పోలవరం నిర్వాసితుల కోసం పోరాటం
### సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ




ఖమ్మం, నేటి శుభోదయ ::: సిపిఐ త్యాగాల చరితకు వందేళ్లు నిండాయని, ఆవిర్భాల నుంచి నిర్బంధాలను ఎదుర్కొంటూ ప్రజల పక్షన నిలిచిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ శాసన సభ్యులు కె. రామకృష్ణ తెలిపారు. భూమి భుక్తి ప్రజల కోసం పోరాడిందని తెలంగాణ సాయుధ పోరాటంలో 4,500 మంది కార్యకర్తలు రక్తతర్పణం చేశారని ఆయన తెలిపారు. పోరాటాల పురిటిగడ్డ ఖమ్మంలో సిపిఐ శత వసంతాల ముగింపు వేడుకలు నాలుగు రోజుల పాటు జరగనున్నాయని జనవరి 18న గొప్ప బహిరంగ సభ జరుగుతుందని 19న సిపిఐ జాతీయ కార్యవర్గం, 20న జాతీయ స్థాయి సెమినార్ జరుగుతుందని రామకృష్ణ తెలిపారు. గురువారం ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశంలో ప్రస్తుత పరిస్థితులు వామపక్షం ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై జనవరి 20న జరిగే సెమినార్లో ప్రధాన వామపక్షల కార్యదర్శులు ఎంఏ బేబీ, దీపాంకర్ భట్టాచార్య, మనోజ్ భట్టాచార్య సహా ప్రధాన వామపక్షల నేతలు పాల్గొంటారన్నారు. ట్రంప్ బెదిరింపులకు మోడీ భయపడుతున్నాడని ఆయన ఏమి చెప్పినా సరే అనడం తప్ప సమాధానం చెప్పలేని స్థితిలో మోడీ ఉండడంతో భారతదేశ విలువలు ప్రపంచ వ్యాప్తంగా పడిపోతున్నాయని రామకృష్ణ తెలిపారు. అలీన దేశంగా కీర్తిగడించిన భారత్ మోడీ




నాయకత్వంలో ట్రంప్కు తలవంచే పరిస్థితి వచ్చిందని ఆయన ఆరోపించారు. వెనిజులా అధ్యక్షుడు మధురో ఆయన భార్యను బంధిస్తే కనీసం నోరు విప్పలేని స్థితిలో దేశ ప్రధాని ఉన్నారని భవిష్యత్తులో ట్రంప్తో భారతదేశం సైతం ఇబ్బందులు పడక తప్పని పరిస్థితి వస్తుందని రామకృష్ణ హెచ్చరించారు. చర్చల ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవచ్చునని రెండు ప్రభుత్వాలు కూర్చుని చర్చించుకుంటే సమస్య పరిష్కారం అవుతుందని ఆయన తెలిపారు. వివాదాలకు పోవడం వల్ల రెండు రాష్ట్రాలు నష్టపోతాయని ఇప్పటికే సముద్రంలో రెండువేల టిఎంసిలు కలుస్తున్నాయని బేషజాలకు పోకుండా పరస్పర ప్రయోజనాలే లక్ష్యంగా జల వివాదాలను పరిష్కరించుకోవాలని రెండు ప్రభుత్వాలు ఇందుకు పూనుకోవాలని రామకృష్ణ సూచించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని అవలంభిస్తుందన్నారు. 2027 -నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తానని చెబుతున్న చంద్రబాబు నిర్వాసితులకు పరిహారం ఎందుకు చెల్లించడం లేదని ఆయన ప్రశ్నించారు. 72 శాతం ప్రాజెక్టు పూర్తయిందని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాని కానీ పరిహారం చెల్లింపు మాత్రం 21 శాతం మాత్రమే జరిగిందని ఇలా ఎందుకు జరుగుతుందని రామకృష్ణ ప్రశ్నించారు. పోలవరం నిర్వాసితుల పట్ల ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు. పోలవరం ముంపు మండలాల్లో పర్యటించి త్వరలో పోరాట కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు.

### కార్పొరేట్ల కోసమే కగార్

కార్పొరేట్ శక్తులకు ఖనిజ సంపదను కట్టబెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారన్ను తీసుకు వచ్చిందని రామకృష్ణ ఆరోపించారు. బూటకపు ఎన్ కౌంటర్ల పేరుతో మావోయిస్టులను కాల్చి చంపుతున్నారని ఈ క్రమంలోనే హిడ్మాను కూడా ఆంధ్రప్రదేశ్లో కాల్చి చంపారని ఆయన తెలిపారు. కేంద్ర హెూంశాఖ మంత్రి “అమిత్ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని మావోయిస్టుల కారణంగా రక్షంచబడిన అటవీ సంపదను ఇప్పుడు కార్పొరేట్లకు కట్టబెడుతూ ప్రశ్నించే వారిని అర్బన్ నక్సలైట్ల పేరుతో నిర్బంధాలకు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు. బిజెపి నిర్బంధాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాడాల్సిన బాధ్యత వామపక్షలతో పాటు అన్ని ప్రజాతంత్ర శక్తులపై ఉందని రామకృష్ణ తెలిపారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ కె జానిమియా, బిజి క్లెమెంట్, పోటు కళావతి, రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, తాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో అన్నదానం




మంథని, జనవరి-08 నేటి శుభోదయ: మంథని పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పుష్య మాసం గురువారం రోజున ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. పనకంటి మురళీ దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారని ఇప్పటినుండి ప్రతినెల రెండో గురువారం ఈ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ అధ్యక్షురాలు మహావాది జలజ సత్యనారాయణ తెలిపారు.

## ఘనంగా త్యాగరాజ స్వామి గ్రామోత్సవం




యాడికి జనవరి 08 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రమైన యాడికి నందు త్యాగరాజ స్వామి ఉత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక నాయి బ్రాహ్మణుల కమిటీ హాల్ నుండి యాడికి పురవీధుల గ్రామోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, విజన్ స్కూల్ విశ్వం, రమేష్, సుబ్బయ్య, రంగనాయకులు, రామకృష్ణ, అశోక్, విజయ్, చందు, రంగనాథ్, రవి తదితర నాయి బ్రాహ్మణ సోదరులు పాల్గొన్నారు.

## కన్నాల పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

### లయన్స్ క్లబ్ ఆఫ్ వాసవి, గోదావరి ఖని దాతృత్వానికి ప్రశంసలు




మంథని, జనవరి 08 నేటి శుభోదయ: మంథని మండలంలోని కన్నాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ వాసవి, గోదావరిఖని ఆధ్వర్యంలో గురువారం రోజున స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుమారు 40 వేల రూపాయల విలువైన స్కూల్ బ్యాగులను విద్యార్థులకు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి, ప్రభుత్వం అందించే సహాయానికి తోడు వారి ఇతర విద్యా అవసరాలను తీర్చేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ వాసవి ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కానుగంటి శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల విద్యాభ్యాసం సాఫీగా సాగేందుకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి లయన్ కొమురవెల్లి రోహిత్ స్పాన్సర్‌గా వ్యవహరించగా, లయన్ కొమురవెల్లి రాహుల్, లయన్ కోదాటి ప్రవీణ్, లయన్ జై ప్రకాష్ పాల్గొని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమం అనంతరం లయన్స్ క్లబ్ ప్రతినిధులను పాఠశాల ఉపాధ్యాయ బృందం పైడిద్య రాజు, రాధిక, సావిత్రి, శ్రీలత, వెంకటేశ్వర్లు, సంపత్, మధు ఘనంగా సన్మానించారు.

## విజన్ ప్లాన్ శిక్షణ సమావేశం




నేటి శుభోదయం దేవీపట్నం జనవరి 8: ఈవిసి ఆదేశాల మేరకు అనగా గురువారం దేవీపట్నం మండలం ఎంఎంఎస్ ఆఫీస్ నందు గ్రామ సంఘ ఓబీలకు, వివో ఏ లకు విజాన్ ప్లాన్ శిక్షణ లో భాగంగా గురువారం సమావేశం ఏర్పాటు చేయడం, ఈ సమావేశం ప్రకృతి వ్యవసాయ విభాగం డీపీఎం శ్రీ రాబిన్ సుదర్శన్ మండలం లో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయ వివరించడం జరిగింది, అలాగే మండలం లో రెండు యూనిట్ ఉండగా దేవరం యూనిట్ లో 3గ్రామ సంఘాలు, చొప్పకొండ యూనిట్ లో 3 గ్రామ సంఘాలు గతం నుంచి పనిచేస్తున్నాయి. ఇప్పుడు కొత్తగా రెండు యూనిట్లలో ఎన్.ఎం. ఎన్ ఎఫ్ జీపీ లలో మరో నాలుగు గ్రామ సంఘాలను తీసువడం జరిగిందాని చెప్పడం జరిగింది మరియు ప్రాథమిక సమాచారం కొరకు కావలసిన ఆధారాలు అన్ని వివాలని ఏపీఎం కోరడమైనది. ఈ కార్యక్రమం లో వెలుగు సిబ్బంది, మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## అందరికీ తాగునీరు అందించడమే లక్ష్యం..!




మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి జనవరి 8;నేటి శుభోదయ: నియోజకవర్గ ప్రజలందరకీ సురక్షత తాగునీరు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పురుద్ఘాటించారు. గురువారం మండల కేంద్రంలో జల్ జీవన్ మిషన్ ద్వారా దాదాపు రూ. 60 లక్షలు నిధులతో లక్ష లీటర్ల సామర్థ్యం ఉన్న రెండు ఓవర్ హెడ్ ట్యాంకులకు ఆయన భూమి పూజతో శంకుస్థాపన చేశారు. అనంతరం వెల్దుర్తి మండల పరిధిలో జల్ జీవన్ మిషన్ ద్వారా అందించే తాగునీటి పైపుల రోడ్ మ్యాప్ ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దివ్యాంగుల అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ అమలు

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### అర్హులైన దివ్యాంగులకు పారదర్శకంగా సదరం సర్టిఫికెట్ జారీ
### బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి కట్టుదిట్టమైన చర్యలు
### అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో దివ్యాంగుల అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం





పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల కారణంగా నెలరోజులు ఆలస్యంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని అన్నారు. దివ్యాంగుల సంక్షమ కార్యక్రమాల అమలులో ఖమ్మం జిల్లా యంత్రాంగం ముందంజలో



ఉంటుందని అన్నారు. దివ్యాంగుల వివాహ ప్రోత్సాహకం సంబంధించి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, జిల్లాలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన దివ్యాంగ జంటలకు సంబంధిత వివాహ ప్రోత్సాహకం త్వరగా అందేలా చూడాలని అన్నారు. స్కాలర్ షిప్, దివ్యాంగులకు అవసరమైన పరికరాల పంపిణీలో లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అర్హులైన దివ్యాంగులందరికి పారదర్శకంగా సదరం సర్టిఫికెట్ అందించేలా చర్యలు తీసుకున్నామని, అర్హులకు అందేలా సదరం సర్టిఫికెట్ జారీ అంశాన్ని ర్యాండంగా చెక్ చేస్తామని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో కంటి చూపు సమస్య వల్ల బిడ్డను పాఠశాలకు పంపడం లేదని ఒక దరఖాస్తు వచ్చిందని, ఖమ్మం జిల్లాలో కంటిచూపు సమస్య ఉన్న పిల్లల కోసం ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని, త్వరలోనే దీనిని ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. వీధి వ్యాపారాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులలో దివ్యాంగులకు 5 శాతం అమలు అయ్యేలా చర్యలు చేపట్టామని అన్నారు. దివ్యాంగులకు ఆత్మ గౌరవ భవనం మంత్రి అనుమతితో త్వరలో భూ కేటాయింపులు చేస్తామని అన్నారు. నూతన మీ-సేవా కేంద్రాల ఏర్పాటులో దివ్యాంగులకు 5 శాతం అందేలా చూస్తామని, కేంద్ర ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలను కూడా పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. హైదరాబాద్ కలెక్టర్ గా పని చేస్తున్న సమయంలో తాను బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేశానని అన్నారు. ఖమ్మం జిల్లాలో కూడా నిబంధనల ప్రకారం బ్యాక్ లాగ్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని అన్నారు. దివ్యాంగ క్రీడా పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. దివ్యాంగ ఉద్యోగుల సంఘం ప్రతినిదులు మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ఆత్మ గౌరవం భవనం కేటాయింపు చేయాలని అన్నారు. దివ్యాంగులకు రవాణా నిమిత్తం వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ జారీ లో సమస్యలు రాకుండా చూడాలని కోరారు. విద్యా శాఖలో నూతనంగా ప్రారంభించిన ఎర్లీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అద్భుతంగా పని చేస్తుందని, దీనిని అద్భుతంగా రూపొందించినందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా స్థాయి ఆటల పోటీలలో పాల్గొని మొదటి, రెండవ స్థానంలో నిలిచిన దివ్యాంగులకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేసి దివ్యాంగులతో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షమ అధికారిణి విజేత వేల్పుల , డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ. డా. వేణుమాధవ్, డి. హెచ్. ఈ. డబ్ల్యూ సమ్రీన్, దివ్యాంగ సంఘ ప్రతినిధులు, స్వచ్ఛంధ సంఘ సభ్యులు, దివ్యాంగులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి వేడుకల్లో విద్యార్థుల ఉత్సాహం

### ప్రియదర్శిని సాంకేతిక కళాశాలలో పండుగ వాతావరణం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో జనవరి 8వ తేదీన సంక్రాంతి వేడుకలు ఘనంగా







నిర్వహించ బడ్డాయి. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థినుల కోసం పలు సాంస్కృతిక పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. సంక్రాంతి వేడుకల సందర్భంగా గ్రూప్ డాన్స్, సాంప్రదాయ ఫ్యాషన్ షో, రంగోలి పోటీలు నిర్వహించబడాయి. రంగోలి పోటీలలో విజేతలకు నగదు బహుమతులు ప్రకటించడంతో విద్యార్థుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలను విద్యార్థులు కలిసి జరుపుకోవడం ద్వారా మన సంస్కృతి, విలువలు మరింత బలపడతాయని, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకతను, ఐక్యతను పెంపొందిస్తాయని, కళాశాల నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో ఆనందకరం. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ప్రిన్సిపాల్




డాక్టర్ బత్తుల గోపాల్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా, సాంస్కృతిక, సామాజిక రంగాలలో కూడా ప్రతిభ చూపినప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని, కళాశాల నిర్వహించిన సంక్రాంతి వేడుకలు విద్యార్థులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే ఉత్తమ వేదికగా నిలిచాయని, విద్యా కార్యక్రమాలతో పాటు ఇలాంటి సాంస్కృతిక వేడుకలను నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెంపొందుతాయని, అకాడమిక్ పరంగా కూడా సంస్థ విద్యార్థులకు నాణ్యమైన విద్య, పరిశోధనాత్మక ఆలోచన, ప్రాక్టికల్ నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఆయన తెలిపారు. అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు సమన్వయంగా కొనసాగినప్పుడే విద్యార్థుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, సంక్రాంతి వేడుకల సందర్భంగా నిర్వహించిన పోటీలు విద్యార్థుల ప్రతిభను వెలికి తీసి, వారి



సృజనాత్మకతను ప్రోత్సహించాయని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ కాటేపల్లి అప్పారావు, ప్రియదర్శిని పీజీ కళాశాల ప్రిన్సిపాల్ సాధినేని రంగారావు, కళాశాలకు చెందిన కంప్యూటర్





సైన్స్ విభాగాధిపతి ఇంజమ్ నరసింహారావు, సి ఎస్ ఎం అండ్ ఏ ఐ డి విభాగాధిపతి మద్దినేని వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి దాసరి రమేష్, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి నున్నా అనిత, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ పోతూల విజయలక్ష్మి, ఐక్యూఏసి ఇంచార్జ్ నేలవల్లి జయమ్మ, బిసిఎ ఇంచార్జ్ గంగవరపు హరికృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ గారే విల్సన్, కల్చరల్ ఇంచార్జ్ ఆర్ ఎన్ వి ప్రసాద్, అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటల సాగకు కృషి చేయాలి..!

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల :ఆర్ సి ఇన్చార్జి జనవరి 8 ;నేటి శుభోదయ: నియోజకవర్గ పరిధిలో రైతులను ఉద్యాన పంటలు సాగు చేసేందుకు ప్రోత్సహించాలని అధికారులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. గురువారం ఎమ్మెల్యే జూలకంటితో ఉద్యాన శాఖ అధికారులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన సమీక్షస్తూ.., మార్కెట్లో డిమాండ్ ఉన్న పామాయిల్, జామాయిల్, చింత, కుంకుడు, సీతాఫలం, మునగ వంటి తదితర ఉద్యాన పంటల వైపు రైతు దృష్టిని మరలించేలా అవగాహన పరచాలని




కోరారు. సరిహద్దు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో పర్యటించి అక్కడున్న ఉద్యానవన పంటల సాగు, తీసుకుంటున్న యాజమాన్య పద్ధతులను పరిశీలించి, మన ప్రాంత రైతులకు అవగాహన పరచాలని చెప్పారు. సాంప్రదాయ పంటలైన పత్తి, మిరపా, వరి పంటల సాగును తగ్గించి, ఉద్యానవన పంటలు.., అందులో అంతర పంటలు వంటి వాటిపై రైతులు దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## గంజాయి ముఠాను పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు

### ఐదుగురి అరెస్ట్,ఎక్సైజ్ సూపర్డెంట్ మల్లారెడ్డి వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 08 నేటి శుభోదయ: గురువారం ఉదయం నిజామాబాద్ ఎక్సైజ్ సూపర్డెంట్ మల్లారెడ్డి ఆదేశానుసారం ఎక్సైజ్ సీఐ స్వప్న ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా 5 గురు నిందితుల వద్ద నుండి 13 కేజీలు గంజాయి,5 సెల్ ఫోన్లను స్వాధీన పరుచుకుని 5 గురిని అరెస్టు చేయడం జరిగింది.పూజ పవర్,దుర్పాద బాయ్ జాదవ్ అను ఇద్దరు అదిలాబాద్ మహిళలు కలిసి మధ్యప్రదేశ్ లోని సిర్పూర్ పట్టణంలో ఒక వ్యక్తి దగ్గర కిలో గంజాయి 9 వేల రూపాయలకు కొని,మహారాష్ట్రకు చెందిన కిషన్ మోతీరాం దాలే,ఇంద్రజిత్ టాగ్రే లను కలుసుకొని బస్సు ద్వారా నిర్మల్ వచ్చి నిర్మల్ నుండి నిజామాబాద్ కి వచ్చి కంటేశ్వర్ బైపాస్ రిలయన్స్ మార్ట్ దగ్గర మంజ వెంకట్రాం చద్మల్ గ్రామం గాంధారి మండలం కామారెడ్డి వ్యక్తికి ఇస్తుండగా పట్టుకోవడం జరిగింది.కేజీ గంజాయిని 15 వేల రూపాయల చొప్పున కొనుక్కొని నిజామాబాద్ పట్టణంలో 20 వేల చొప్పున అమ్ముతానని విచారణలో తెలిపారు.ఈ దాడులలో సిఐ స్వప్న తోపాటు ఎస్సైలు మల్లేష్,సుస్మిత సిబ్బంది సునీల్,ప్రభాకర్,రవి,సంగయ్య, సౌమ్య,సుచరిత,సంజయ్ లు పాల్గొన్నారు.వీరిని ఎక్సైజ్ సూపర్డెంట్ మల్లారెడ్డి అభినందించారు.

## మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగాలి

### యస్.బి.ఐ.టి కళాశాల మహిళా సదస్సులో వక్తల సూచనలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక స్వర్ణభారతి ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో జరిగిన విద్యార్థినుల సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐద్వా రాష్ట్ర కోశాధికారి యస్. పుణ్యవతి మాట్లాడుతూ గత



తరంతో పోలిస్తే నేటి తరం మహిళలు పలు శాస్త్రీయ విజ్ఞాన, పారిశ్రామిక, క్రీడా మరియు పాలనా రంగాలలో రాణిస్తున్నారని, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ వంటి కీలక కార్యక్రమాలలో కూడా తమ సామర్థ్యం, నాయకత్వం మరియు దేశ భక్తిని నిరూపించారని తెలిపారు. కావున అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా సద్వినియోగించుకొంటూ నైపుణ్యాలను పెంపొందించుకుంటూ వ్యక్తిగతంగా ఎదగటమే కాకుండా మహిళలపై జరిగే దాడులను ధైర్యంగా ఎదుర్కోవాలని, స్వశక్తిని పెంపొందింప చేసుకొని ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేసి సమాజ మరియు దేశ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించాలని తెలిపారు. స్త్రీ కొత్తగా బలమైన శక్తిగా మారాల్సిన అవసరం లేదని, స్త్రీ అంటేనే శక్తి అని, మారాల్సింది వారి ఆలోచనా విధానమని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. అవకాశాల కోసం ఎదురు చూసే బదులు అవకాశాలను కల్పించే స్థాయికి స్త్రీ ఎదిగిందని అభిప్రాయపడ్డారు. గత తరంలో కేవలం ఇంటికే పరిమితమైన మహిళలు నేడు అంతరిక్షంలో సైతం తమ స్థానాన్ని నిలబెట్టుకున్నారని, భవిష్యత్తు స్త్రీలదేనని, మహళలు లేని రంగమే లేదని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి అభిప్రాయ పడ్డారు. కుటుంబం అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని, కుటుంబ భాధ్యత స్త్రీ పై ఉండటం మహిళల ప్రాధాన్యతను సూచిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్ కుమార్. తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు, విభాగ అధిపతులు డాక్టర్ కె. స్ఫూర్తి, డాక్టర్ సుప్రియ మీనన్, డాక్టర్ పద్మావతి, డాక్టర్ యోజన, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి భగవద్గీత పోటీల్లో పాల్గొన్న శ్రీ భాషిత విద్యార్థులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 08 నేటి శుభోదయ: జిల్లాస్థాయి భగవద్గీత పారాయణ,పఠన పోటీల్లో శ్రీ భాషిత పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ పోటీలు విద్యార్థుల్లో ఆధ్యాత్మిక చైతన్యం,నైతిక విలువలు,శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించబడ్డాయి.శ్రీ బాలాజీ సత్సంగ్ నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో శ్రీ భాషిత పాఠశాల నుండి ఎస్.కౌశిక్ 4వ తరగతి,విధున్ రాజ్ 5వ తరగతి,యక్షత్ నాయుడు 4వ తరగతి,ఆద్య 5వ తరగతి,విజ్ఞాన్ యాదవ్ 4వ తరగతి వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను శుద్ధ ఉచ్చారణతో,భావ వ్యక్తీకరణతో పఠించి ప్రేక్షకులూ,నిర్వాహకుల ప్రశంసలు పొందారు.విద్యార్థుల ఆత్మవిశ్వాసం,క్రమశిక్షణ, సంస్కృతి పట్ల అవగాహన ఈ కార్యక్రమంలో స్పష్టంగా కనిపించాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ..భగవద్గీత వంటి మహత్తర గ్రంథం ద్వారా విద్యార్థులు జీవన విలువలను అలవర్చుకోవడం గర్వకారణమని తెలిపారు.భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సాంస్కృతిక,ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్,ప్రిన్సిపల్, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీపాద కాలనీలో మెగా క్రికెట్ టోర్నమెంట్



మంథని, జనవరి-08, నేటిశుభోదయ: పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాద కాలనీలో మెగా క్రికెట్ టోర్నమెంట్ సంక్రాంతి 2026 కప్ ను ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ నాయకులు మూల సరోజన పురుషోత్తం రెడ్డి. ఈ కార్యక్రమానికి హాజరైన స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశి భూషణ్ కాచే , కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ , మాజీ కౌన్సిలర్ గుండా- విజయలక్ష్మ పాపారావు ,మాజీ వార్డ్ మెంబర్ ఆకుల శ్రీనివాస్ ,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం , పేరవేన లింగయ్య యాదవ్ , విద్యార్థి జేఏసీ నాయకులు బెజ్జంకి డిగంబర్, బండారి సమ్మయ్య, అక్కపాక సది, మిడివెల్లి చిన్న తోపాటు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.... క్రీడలు శారీరక దృఢత్వానికి ఉపయోగపడతాయని చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, గెలుపు ఓటములు సహజమని తెలిపారు. భారతదేశంలో క్రికెట్ కు ప్రాధాన్యత చాలా ఉందని సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ లాగా భవిష్యత్తు లో మీరందరూ ఎదగాలని తెలిపారు.

## నూతన సర్పంచ్ లకు ఘన సన్మానం




గజ్వేల్ నియోజకవర్గం 08 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ఇటీవల గెలుపొందిన నూతన సర్పంచ్ లను వెల్ నెస్ హాస్పిటల్



హాస్పిటల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిస్తూ దేవుని ప్రతిమ గల ఫోటో ఫ్రేమ్ లను బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యజమాన్యం వారు మాట్లాడుతూ గెలుపొందిన సర్పంచులకు అభినందనలు తెలుపుతూ, ఆయా గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పోరాటం చేసి ప్రజల్లో మంచి పేరు సంపాదించుకోవాలని కోరారు. ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ టిఆర్ రెడ్డి, మేనేజర్ శ్రీకాంత్ పటేల్ సిబ్బంది నూతన సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సేవా ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ గౌడ్



గజ్వేల్ నియోజకవర్గం 08 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన గంగమొల్ల వడ్ల నర్సింలు(60) అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న సేవా ఫౌండేషన్ తరుపున తాండ బాలకృష్ణ గౌడ్ గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సేవా ఫౌండేషన్ 24వ, కార్యక్రమం కావడంతో సామాజిక వివిధ కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్న బాలకృష్ణ గౌడ్, బీద కుటుంబాలకు సేవా కార్యక్రమలో అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డచారి, రుద్రారం భాస్కర్, కాళీదాసు, కొత్వల రాజు, కుమ్మరి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి మార్కెట్ యార్డ్ ఆధునీకరణ పనులు ఫిబ్రవరి 15 నాటికి పూర్తి

### రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల కార్యదర్శి సురేంద్ర మోహన్

### మిర్చి మార్కెట్ యార్డ్ ఆధునీకరణకు 155 కోట్ల 30 లక్షలు మంజూరు

### మిర్చి మార్కెట్ యార్డ్ ఆధునీకరణ పనులను జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించిన రాష్ట్ర కార్యదర్శి



ఖమ్మం, నేటి శుభోదయ ::: మిర్చి మార్కెట్ యార్డ్ మొదటి దశ ఆధునీకరణ పనులు ఫిబ్రవరి 15 నాటికి పూర్తి చేయాలని



వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ తెలిపారు. ఖమ్మం లోని మిర్చి మార్కెట్ యార్డ్ లో చేపట్టిన ఆధునీకరణ పనులను గురువారం వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ మిర్చి మార్కెట్ యార్డ్ ఆధునీకరణలో భాగంగా రాబోయే మార్కెటింగ్ సీజన్ లో మిర్చి తరలింపుకు అనుకూలంగా ఉండేందుకు అవసరమైన అదనపు మార్కెట్ షెడ్స్, ఇతర స్ట్రక్చర్ల నిర్మాణ పనులను ఫిబ్రవరి 15 వరకు పూర్తి చేయాలని అన్నారు. రైతులు మార్కెట్ యార్డ్ లోకి రాగానే మంచి అనుభూతి పొందాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అన్ని వసతుల కల్పన ఉండాలన్నారు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ లలో ఆరోజు ధర ఎల్ఇడి స్క్రీన్లలో ప్రదర్శించా లన్నారు. ఏజెంట్, ట్రేడర్, రైతులకు లాభసాటి గా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంచి గ్రేడ్ కు మంచి రేట్ రావాలన్నారు. ప్రవేశం వద్దనే ఏ లాట్ కి వెళ్ళాలి, ఎంత టైం పడుతుంది, స్లాట్ బుకింగ్, రష్ గురించి రైతుకు పూర్తి సమాచారం ఉండాలన్నారు. రైతు దర్జాగా వచ్చి, స్లాట్ బుకింగ్ చేసుకొని, ధర కూడా పారదర్శకంగా పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. మార్కెట్లో సిసి టివి కెమెరా ల ఏర్పాట్లు చేయాలన్నారు. రైతులు రాత్రి బస చేస్తే, అందుకు తగ్గట్టు అన్ని



వసతుల కల్పన చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, క్యాంటీన్, సోలార్ పవర్, వేయింగ్ బ్రిడ్జ్ ల ఏర్పాట్లు ఉండాలన్నారు. హార్టికల్చర్ అధికారితో తక్కువ నిర్వహణ, ఆకర్షణీయం, నీడనిచ్చే మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మంలోని మిర్చి యాడ్ ఆధునీకరణ కోసం ప్రభుత్వం 155 కోట్ల 30 లక్షల రూపాయలను కేటాయించిందని, ఆధునీకరణ పనులను రెండు దశలలో చేపట్టాలని నిర్ణయించామని, మొదటి దశలో 114 కోట్ల 96 లక్షల రూపాయలతో పనులు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. మిర్చి మార్కెట్ యార్డ్ ఆధునీకరణలో భాగంగా 7 షెడ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ చేసి 5



షెడ్లను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మార్కెట్ యార్డు వద్ద అవసరమైన టాయిలెట్స్, ఓవర్ హెడ్ ట్యాంక్, ఆర్ఓ ప్లాంట్, సంపు, పంప్ రూమ్, ప్రహరీ గోడ, హై మాస్ లైటింగ్, అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఫైర్ ఫైటింగ్ పైప్స్ వేసే పనులు జరుగుతున్నాయని, ప్రభుత్వం ఇప్పటి వరకు 39 కోట్ల 41 లక్షల రూపాయలు ఖర్చు చేసిందని అన్నారు. ప్రస్తుతం సాగవుతున్న మిర్చి పంట మార్కెట్ కు వచ్చే సమయానికి వినియోగించుకునే విధంగా మార్కెట్ షెడ్లు, ఇతర స్ట్రక్చర్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీల సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం, తిరుమలాయపాలెం గ్రామంలో నిర్వహించిన

# ఎన్ ఎస్ ఎస్ శీతాకాల శిబిరం విజయవంతం

తిరుమలాయపాలెం జనవరి 8 (నేటి శుభోదయ): తిరుమలాయ పాలెం గ్రామంలో ఈనెల 2 వ తేదీ నుంచి 8 వ తేదీ వరకు 7 రోజులపాటు శీతాకాల ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భానోత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం మైభారత్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ భానుచందర్ గారు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువత పాత్ర గురించి వివరించారు.





దేశాభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించే విధంగా నేటి యువత భాగస్వాములు కావాలన్నారు . వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా జరుగుతున్న ప్రతి అంశంలో వీరి పాత్ర గణనీయంగా ఉండాలని పేర్కొన్నారు. ఒక లక్ష్యంతో క్రమశిక్షణతో ముందుకు సాగితే సాధించలేనిది, ఏమీ లేదని వెల్లడించారు. ఖమ్మం ూా=దీ+చీ= కళాశాల ఎకనామిక్స్ ప్రొఫెసర్ లక్ష్మణ్ రావు గారు మాట్లాడుతూ విద్యార్థులు ఆర్థిక దృక్పథన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ రవి శంకర్ మాట్లాడుతూ శ్యామలాదేవి గారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ ఈ క్యాంపు విజయవంతంగా చేయడాన్ని అభినందించారు. శ్రీ రామ కుమారస్వామి మాట్లాడుతూ కాస్మిక్ వ్యాలీలో పర్వతారోహణ చేస్తూ ప్రకృతితో మమేకమై చాలా ఆనందించారని తెలిపారు. సోషల్ అసిస్టెంట్ శ్రీమతి శ్రీదేవి జడ్పిహెచ్ఎస్ తిరుమలాయపాలెం, మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల క్రమశిక్షణ తనకు ఎంతో నచ్చింది అని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్యామలాదేవి మాట్లాడుతూ ప్రిన్సిపల్ గారి తోడ్పాటు, హెడ్మాస్టర్ గారి తోడ్పాటు పాఠశాలలో చక్కని వసతులు కల్పించి ఎలాంటి అవాంతరాలు లేకుండా ఈ ప్రోగ్రాంను వెన్నంటి ప్రోత్సహించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తిరుమలాయపాలెం గ్రామ సర్పంచ్ సుజాత గారు మాట్లాడుతూ ఖమ్మం మహిళా కళాశాల విద్యార్థులు మా గ్రామంలో చాలా ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు నిర్వహించి క్రమశిక్షణతో నిలిచి, ఏడు రోజుల శిబిరం తర్వాత విజయవంతంగా ఖమ్మం వెళ్లడం మాకు ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. ఉప సర్పంచ్ శ్రీనివాస్ గారు ఎన్ఎస్ఎస్ విద్యార్థులని ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ భానోత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ లో నేర్చుకున్న విషయాలు తమ జీవితంలో ఉపయోగించుకొని చక్కటి యువతగా ఎదగాలని అన్నారు. హెడ్ మాస్టర్ విజయ కుమారి గారు ఖమ్మం



మహిళా కళాశాల పూర్వ విద్యార్థి కావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. మా చీూా విద్యార్థులతో క్యాంప్ మొదటిరోజు రాత్రి విద్యార్థులతో ఉండి పాఠశాలలో చక్కని వసతులు కల్పిస్తూ రోల్ మోడల్ గా ఉన్నారని కొనియాడారు. తిరుమలాయపాలెం స్పెషల్ క్యాంపు ఎలాంటి ప్రాబ్లమ్స్ లేకుండా చక్కగా కొనసాగిందని, వాలంటీర్లు చక్కగా మాట్లాడారని ఏడు రోజుల క్యాంపు విషయాలు చక్కగా వివరించారని కొనియాడారు. పాఠశాలలో క్లీన్ అండ్ గ్రీన్ , సర్వే , ప్లాస్టిక్ అవేర్నెస్ ర్యాలీ, చెట్లను పెంచాల్సిన ఆవశ్యకత, గ్రామంలో చెత్త తొలగించడం, బాల్య వివాహాల రద్దు,పర్వతారోహణ గ్రంథలయం, దేవాలయం పరిశుభ్రం చేయడం ఇవన్నీ చక్కగా చక్కటి కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. అనంతరం విద్యార్థులు స్కిట్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆడపిల్లల చదువు ఎంత ముఖ్యమో స్కిట్లో వివరించారు. స్వాతి, స్పందన , అమృత, చందన పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో టోనీ, స్వాతి, పల్లవి, లావణ్య పాల్గొన్నారు. ఈ ముగింపు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు శ్యామలాదేవి మరియు రామ కుమారస్వామి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం జువాలజీ



అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రవిశంకర్, తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్ రమేష్ , రామారావు, శ్రీనివాసరావు ,రాజేష్ , వెంకన్న, శ్రీను, జానకిరామ్ ప్రసాద్ , సత్యనారాయణ, విజయ, వీరన్న ,



తిరుమలాయ పాలెం హెడ్మాస్టర్ శ్రీమతి విజయ కుమారి, అధ్యాపకులు, గ్రామస్తులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం: రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

### కళ్యాణలక్ష్మఉషాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 08 నేటి శుభోదయ: నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో గురువారం కళ్యాణలక్ష్మఉషాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి నాలుగు మండలాలకు చెందిన 214 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన నేపథ్యంలో పేదలకు తోడుగా వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం అప్పులు చేసి తెలంగాణను దివాళా తీసిందని విమర్శించారు.వృద్ధులకు త్వరలోనే పెన్షన్ ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారని గుర్తు చేశారు.బస్సుప్రయాణం,వడ్డీలేని రుణాలు,రైతు భీమా,రైతు భరోసా,రుణమాఫీ,ఇందిరమ్మ ఇండ్లు,200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాల ద్వారా పేదలు ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక శక్తివంతనకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వ లక్ష్యం కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా తీర్చిదిద్దడమేనన్నారు. ఇందిరామహిళా శక్తి కింద డ్రాక్వా గ్రూపులు సిండికేట్‌గా ఏర్పడి బస్సులు కొనుగోలు చేసి



ఆర్టీసీకి అద్దెకిస్తే నెలకు రూ.70,000 ఆదాయం వచ్చే అవకాశమున్నట్లు వివరించారు.రైతును రాజును చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని,రైతులకు ఉచిత కరెంట్,రైతుభరోసా,రుణమాఫీ వంటి పథకాలు కొనసాగుతున్నాయన్నారు.హైదరాబాద్‌ను గ్లోబల్ సిటిగా అభివృద్ధి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు లేకపోవడం ప్రజలు గమనించాలని సూచించారు.ఎన్నికల సమయంలో రాముడి పేరు తెరపైకి తెచ్చి ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్‌లో ఆస్తుల పంచాయతీ నడుస్తోందని,కుటుంబ విభేదాలు బయటపడటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.శాసనమండలిలో ఎమ్మెల్సీ కవిత కన్నీరు కార్చడం కూడా ఆస్తి వివాదాలకే సంకేతమని ఎద్దేవా చేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికార యంత్రాంగం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ):: చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు గురువారం నాడు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ముందుగా కళాశాల ప్రాంగణంలో భోగి మంటలు వేసి సంక్రాంతి పాటలు పాడుతూ విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా విద్యార్థినులకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలను నిర్ణయించుటకు న్యాయ నిర్ణేతలుగా కళాశాల ప్రిన్సిపాల్ కే. రమేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ కే.గణేశ్వర రావు లు పాల్గొని ముగ్గులు బాగా వేసిన వారిని విజేతలుగా నిర్ణయించడం జరిగింది.మొదటి బహుమతి కుంజా కళ్యాణి, ద్వితీయ బహుమతి పి. సాయి మేఘన,



తృతీయ బహుమతి శ్వేత లను విజేతలుగా నిర్ణయించారు. అంతేకాకుండా ముద్రం సీతాలక్ష్మ, ప్రవళిక మరియు సత్యలకు కన్సలేషన్ బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది అప్పల నాయుడు, భూలక్ష్మ,దుర్గా ప్రసాద్, సుశీల, రాము, శివయ్య,విజయలక్ష్మ,సాయిచంద్రిక, చంద్రశేఖర్, సూర్యనారాయణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## బిఆర్ఎస్ పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుంది

- డాక్టర్ మెతుకు ఆనంద్





నేటి శుభోదయ వికారాబాద్ 08 జనవరి : మోమిన్ పేట్ లోని ఏజెఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మోమిన్ పేట్ మండల బిఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపిన గెలిచినా మరియు పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థుల సన్మాన కార్యక్రమం లో మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారితో కలిసి పాల్గొన్న వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... సర్పంచ్ అనేది పవర్ ఫుల్ పోస్ట్ సర్పంచ్ లేకుంటే గ్రామంలో ఏ కార్యక్రమం జరగదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ ఎప్పుడూ ఉంటుందో, ఎప్పుడూ పోతుందో రోజు చూస్తూనే ఉన్నాం. అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రోజు జనరేటర్ పెట్టుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో 24 గంటలు కరెంటు ఉండేది. గ్రామాల్లో కేసిఆర్ గారు అమలుచేసిన పనులు చేయండి మిమల్ని ప్రజలు గుర్తుపెట్టుకుంటారు. మీమీద తప్పుడు కేసులు పెడితే ఎవరు భయపడవద్దు మీకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుంది. తప్పుడు కేసులు పెట్టిన వాల్ల పేర్లు పింక్ బుక్ లో రాసుకుంటున్నం. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి అక్రమ కేసులు పెట్టలేదు, మనం అనుకుంటే రేవంత్ రెడ్డి ఆరోజు ప్రజల్లో తిరగకపోతుండే. కొత్తగా గెలిచిన సర్పంచ్ లకు ప్రభుత్వం డబ్బులు ఆపేస్తే పార్టీ దృష్టికి తీసుకురండి. పార్టీ మీకు అండగా ఉంటుంది ఎవరు అధైర్యపడద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ౫ాజుఔ×ఊజ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్ గారు, బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ గారు, జెడ్ పీ మాజీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ గారు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## గజ్వేల్ కోర్టుకు హాజరైన బిజెపి నేతలు



గజ్వేల్ నియోజకవర్గం 08 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : గత ప్రభుత్వంలో సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా గజ్వేల్ పట్టణకేంద్రంలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం పైన జాతీయ జెండా ఎగరవేసిన సందర్భంగా అక్రమంగా పెట్టిన కేసులో నేడు గజ్వేల్ కోర్టులో హాజరైన గజ్వేల్ నియోజకవర్గ నాయకులు బండారి మహేష్, మండల పార్టీ అధ్యక్షులు పంచల అశోక్ గౌడ్, బిజెపి యువ నాయకుడు బెండ సతీష్, వీరితో పాటు న్యాయవాదులు నరసింహ చారి, శ్రీనివాస్ లు ఉన్నారు.

## ఎస్ ఎస్ ఆర్ కళాశాల డిగ్రీ ఫలితాలను విడుదల చేసిన

### వైస్ ఛాన్సలర్ టి.యాదగిరి రావు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 08 నేటి శుభోదయ: తెలంగాణ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలైన ఎస్ ఎస్ ఆర్ (స్వయం ప్రతిపత్తి) కళాశాల డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలను తెలంగాణ వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య టి.యాదగిరిరావు,రిజిస్ట్రార్ ఆచార్య ఎం.యాదగిరి చేతుల మీదుగా ఈ ఫలితాలను వైస్ ఛాన్సలర్ చాంబర్లో విడుదల చేయడం జరిగింది.డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలు శాతం 40%59 రాగా అందులో బాలికల శాతం 57న14% ఉండగా బాలురులకు శాతం 30న27% ఉత్తీర్ణులయ్యారు.ఈ ఫలితాలపై తెలంగాణ వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య టీ.యాదగిరిరావు మాట్లాడుతూ..ఎస్ఎస్ఆర్ కళాశాల విద్యపై విద్యార్థులపై శ్రద్ధను అభినందించారు.విద్యార్థులు ఇలానే మెరుగైన ఫలితాలను సాధించాలని ఎస్ఎస్ఆర్ సిబ్బందికి సూచించారు.రిజిస్ట్రార్ ఆచార్య ఎం.యాదగిరి మాట్లాడుతూ..ఎస్ఎస్ఆర్ కళాశాల సిబ్బంది విద్యార్థులపై చూయించే క్రమశిక్షణను ఇలానే చూయిస్తూ విద్యార్థుల భవిష్యత్తును ఉన్నత స్థాయికి తీసుకువెళ్లే దిశగా ఉండాలని తెలియజేశారు.ఈ డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల కార్యక్రమంలో ఎస్ ఎస్ ఆర్ కళాశాల అధినేత డా.మారయ్య గౌడ్,తెలంగాణ వర్సిటీ ఆడిట్ సెల్ డైరెక్టర్ గంట చంద్రశేఖర్,పరీక్షల నియంత్రణ అధికారి కె.సంపత్ కుమార్,యుజిసి డైరెక్టర్ ఆంజనేయులు,అడిషనల్ కంట్రోలర్స్ శాంతాబాయి,సంపత్,ఎస్ ఎస్ ఆర్ కళాశాల సిబ్బంది కరస్పాండెంట్ డా.ఎన్.హరిత గౌడ్,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ జి.శ్యాం కుమార్,అడిషనల్ కంట్రోలర్ ఎం.డి.యూసుఫ్ సలీం,ఎస్.ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడలతో ఉజ్వల్ భవిష్యత్



పులిచెర్ల, జనవరి 8,(నేటి శుభోదయ): విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలతోనూ ఉజ్వల భవిష్యత్తు ఉందని హెచ్ఎం లక్ష్మదేవి అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జడ్పీ హైస్కూల్ పరిధిలోని సీఆర్పీ కేంద్రాలకు క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం లక్ష్మదేవి మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందించిన క్రీడా పరికరాలను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి వేణుగోపాల్, వ్యాయామ ఉపాధ్యాయుడు శివకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోమిన్పేట్ మండల సర్పంచుల కోరం అధ్యక్షుడిగా కోసిగి శ్రీనివాస్



నేటి శుభోదయ వికారాబాద్ 08 జనవరి : మోమిన్పేట్ మండల సర్పంచుల కోరం అధ్యక్షుడిగా తనను ఎంపిక చేయడం పట్ల గౌరవాన్ని, కృతజ్ఞతను తెలియజేస్తూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకుడు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకాన్ని ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గౌరవ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ గారికి, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి గారికి, మండలంలోని గ్రామాల సర్పంచులందరికీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి, సర్పంచుల సమస్యల పరిష్కారమే తన ప్రథమ కర్తవ్యమని, సర్పంచుల సంక్షమం కోసం కృషి చేస్తానని నమ్మకంతో తెలిపారు. అందరి సహకారంతో బాధ్యతను నిజాయితీగా నిర్వహిస్తానని తెలియజేశారు.

# మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు

### డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కృషిచేయాలి

### పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి



మంథని/అంతర్గాం, జనవరి- 08 నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కేంద్రంలోని విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యలను చేరుకోవాలని పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి సూచించారు. పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్స్,



మత్తు పదార్థాల వలన కలుగు అనర్థాల పై అవగాహన లో భాగంగా సే నో టూ డ్రగ్స్ అనే నినాదం తో గురువారం అంతర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని టిటిఎస్ అంతర్గం రామాలయం గ్రౌండ్ లో అంతర్గం పోలీస్ ఆధ్వర్యంలో గంజాయి మత్తుపదార్థాల నియంత్రణ, సైబర్ క్రైమ్స్, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు సేఫ్టీ పై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలతో విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యలకు చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని వీటి వినియోగం వలన తమ జీవితాలను అంధకారం చేసుకోవడంతో పాటు, ఆరోగ్య, ఆర్థికపరంగా చాలా నష్టపోతారని ముఖ్యంగా మీ కోసం జీవించే తల్లిదండ్రుల సంతోషాన్ని దూరం చేస్తారని, మీ గ్రామాలలో, మీ చుట్టూ ప్రక్కల ప్రాంతం లో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్న, విక్రయిస్తున్న తక్షణమే స్థానిక పోలీసులకు, నార్కోటిక్ విభాగం 1908 నంబర్ కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యం వుంచబడుతుందని డీసీపీ తెలిపారు.సైబర్ నేరాలపై డీసీపీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో నేర గాళ్ళు టెక్నాలజీ వినియోగించుకొని నేరాలకు పాల్పడుతున్నారని గుర్తు తెలియని వ్యక్తుల నుండి మీ సెల్ ఫోన్లకు, ఈమెయిల్ కు వచ్చే సందేశాల పట్ల అప్రమత్తం వుండాలని. తెలియని వెబ్ సైట్లలో మీ వ్యక్తిగత సమాచారం, ఫోటోలను పోస్ట్ చేయవద్దని, ప్రధానం గుర్తు తెలియని వ్యక్తులతో ఆన్ లైన్ ద్వారా ఎలాంటి లావాదేవీలు జరపవద్దని, అలాగే పెట్టుబడులు పెట్టవద్దని డీసీపీ సూచించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కళాబృందం సభ్యులు రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్స్, మూఢనమ్మకాలు, గంజాయి వంటి మత్తుపదార్థాల వలన కలుగు అనర్థాలపై పాటల రూపంలో నాటకాల రూపంలో స్క్రిట్ చేసి ప్రజలలో అవగాహన చైతన్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, అంతర్గం ఎస్ ఐ వెంకట్, 300 మంది మండలం ప్రజలు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ.. ఆయుధాలు జర్నలిస్టులు

### శాసన సభలో ..
### షాద్ నగర్ జర్నలిస్టుల ప్రస్తావన..
### మొదటిసారి జర్నలిస్టుల తరపున గళం వినిపించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
### 12 ఏళ్ల కాలంలో
### ఎవరికి పట్టని జర్నలిస్టులు..
### థంక్యూ ..శంకరన్నా..
### ఎమ్మెల్యే వీర్లపల్లికి షాద్ నగర్ జర్నలిస్టుల సత్కారం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 08 : సంస్థలు వద్దని వారించినా.. సంఘాలు ఎందుకులే.. అని తీర్మానించిన అక్షర యోధులు ఆగలేదు.. ఒకవైపు అక్షరంతో ఉద్యమానికి ఊపిరి పోస్తూ.. ఉద్యమ కాలంలో రోజంతా అక్కడే గడిపేస్తూ ఆందోళనకు ఆయుధంగా నిలిచారు.. అంతేకాకుండా ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్గొని ప్రభుత్వాలు గుర్తించకపోయినా ఉద్యమకారులుగా పేరు తెచ్చుకున్నారు.. అయినా గడిచిన 12 ఏళ్ల కాలంలో అసెంబ్లీలో జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయం గురించి ఏ ప్రస్తావన లేదు.. వారికి ఎలాంటి కృతజ్ఞతలు చెప్పలేదు.. అసలు వాళ్ళ ఊసే ఎక్కడా కనిపించలేదు.. పైపెచ్చు తెలంగాణ వచ్చాకే జర్నలిస్టులపై కేసులు, దాడులు పెరిగాయి. అలాంటిది 12 ఏళ్ల తర్వాత ఒక ఎమ్మెల్యే జర్నలిస్టుల ప్రస్తావన తెచ్చారు. వాళ్లకు ప్లాట్లు ఇవ్వాలని అడిగారు. ఉద్యమంలో వారి పాత్ర గురించి మాట్లాడారు.. ఆయన ఎవరో కాదు.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. అవును.. ఇటీవల అసెంబ్లీలో జర్నలిస్టుల సమస్యల గురించి మొట్టమొదటిసారి షాద్ నగర్ జర్నలిస్టులను ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రస్తావించారు. ప్రభుత్వం స్పందిస్తుందా..? జర్నలిస్టులకు ఫ్లాట్లు ఇస్తుందా..? అన్నది అప్రస్తుతం.. కానీ ఒక ఎమ్మెల్యే జర్నలిస్టులను గుర్తుపెట్టుకొని వారి సమస్యల గురించి మాట్లాడడం ప్రశంసనీయం. అందుకే షాద్ నగర్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను పాత్రికేయులు శాలువాలతో సత్కరించారు. ఆయనకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఒకవేళ ప్రభుత్వం ఇవ్వకపోతే ఏం చేయాలో కూడా తనకు తెలుసని ఈ సందర్భంగా వెల్లడించారు. నియమావళి ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు తప్పనిసరిగా న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. సీనియర్ జర్నలిస్టులు ఎండి ఖాజాపాషా (కేపీ), లట్టుపల్లి మోహన్ రెడ్డి, కస్తూరి రంగనాథ్, సంజయ్ కుమార్, శరత్, శ్రీశైలం, భాస్కర్, జాకీర్, ధనరామ్ రమేష్, షకీల్, ఎస్పీ బాలు, జగన్, రాకేష్, నరసింహారెడ్డి, 6 టీవీ శ్రీను, ఇలియాజ్, సమీ, రియాజ్, శివ తదితర జర్నలిస్టులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు బాపట్ల లో రవాణా శాఖ అధికారులు నిర్వహించారు




బాపట్ల నేటి శుభోదయ 08 జనవరి : పిల్లల తల్లి తండ్రులు తమ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చెయ్యకుండా డ్రైవింగ్ చెయ్యాల్సిన బాధ్యత స్కూల్ బస్ డ్రైవర్లపై ఉందని బాపట్ల డి.ఎస్.పి, జి. రామాంజనేయులు అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఈ రోజు స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నందు స్కూల్ బస్ డ్రైవర్లకు రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం జరిగింది . ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ డ్రైవర్ వృత్తి ఎంతో బాధ్యతా యుతమైనదని నిర్లక్ష్యం తో వాహనాలను నడపడం తగదని అన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని కోరారు. అన్ని జంక్షన్ లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యడం జరిగిందని డ్రైవర్లు రూల్స్ అతిక్రమిస్తే సీసీ ఫుటేజ్ ఆధారంగా వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాపట్ల జిల్లాలో ప్రమాదాల సంఖ్యను జీరో తీసుకొచ్చేందుకు అందరూ కృషి చెయ్యాలని కోరారు.



మరొక అతిథిగా పాల్గొన్న జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరంధామ రెడ్డి మాట్లాడుతూ ఓవర్ స్పీడ్ వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని డ్రైవర్లందరూ పరిమిత వేగంతో వాహనాలను నడపాలని కోరారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డి. విజయమ్మ మాట్లుడుతూ డ్రైవర్లందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత వహించాలని, కంటి చూపు కాపాడుకోవాలని డ్రైవర్లను కోరారు. ఇంకా ఈ సమావేశంలో ఎన్.జి.ఓ రాజా సల్మాన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి.బి.వి. రంగా రావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు, మెడికల్ ఆఫీసర్ ఎ. నరేంద్రకుమార్ మరియు అధిక సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

## బాపట్ల నేటి శుభోదయ జనవరి 8 : ఈరోజు తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన బాపట్ల వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ కోన రఘుపతి



## 19 వ సచివాలయ పరిధిలోని 33వ వార్డు నందు చెంగల్రాయుడు తోట ,ఆరవ కాలనీ ప్రాంతాల నందు ఉదయం మునిసిపల్ కమీషనర్ శ్రీ.జి.రఘునాధ రెడ్డి సిబ్బంది తో కలిసి పర్యటించారు



బాపట్ల పురపాలక సంఘం,బాపట్ల నేటి శుభోదయ: జనవరి 8 : 19 వ సచివాలయ పరిధిలోని 33వ వార్డు నందు చెంగల్రాయుడు తోట ,ఆరవ కాలనీ ప్రాంతాల నందు ఈ రోజు ఉదయం మునిసిపల్ కమీషనర్ శ్రీ.జి.రఘునాధ రెడ్డి సిబ్బంది తో కలిసి పర్యటించారు . ఈ సందర్భంగా కమిషనర్ స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి ఇంటింటికి అందుతున్న మునిసిపల్ సేవల అమలుపై వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ నిర్వహణ వంటి మౌలిక వసతులపై ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు. మైనారిటీ ప్రజలు ఎక్కువగా నివసించే ప్రాంతము నందు సరియైన రోడ్డు లేక గడచిన కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నామని వర్షా కాలము నీరు నిలిచి నడక మార్గము కూడా ఉండదని కమిషనరు దృష్టికి ఆ ప్రాంత ప్రజలు విన్నవించారు .తక్షణమే అంచనాలు తయారు చేసి పనులు ప్రారంభం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. పారిశుధ్యం మరియు నీటి సరఫరా సేవల పనితీరును సమీక్షించి, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ను దగ్గరుండి పరిశీలించారు. ప్రతిరోజూ పారిశుధ్యం మరియు నీటి సరఫరా సిబ్బంది క్షత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సేవలు నిరంతరంగా అందించాలని కమిషనర్ స్పష్టంగా ఆదేశించారు. ఈ పర్యటనలో రెవిన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్,శానిటరీ ఇన్స్పెక్టర్ చేవూరి కరుణా ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు షేక్ ఇమామ్ ,గండికోట శివరామ కృష్ణ,పురపాలక సంఘ సిబ్బంధి మరియి సచివాలయ సిబ్బంధి పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### వెల్ జర్ల గ్రామానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 08: ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని వెలిజర్లకు జాంగారి నర్సింహులు కు మంజూరు అయిన 20,500 చెక్కును స్థానిక సర్పంచ్ ఆర్ బాబు నాయక్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వెంకట్ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, యువ నేత జాంగారి రవి, సీనియర్ నేతలు కటికేల తిరుపతి యాదవ్, అనిమి గణేష్ గౌడ్ ,కావాలి యాదయ్య, కావాలి నర్సింహులు కెవి ఎం, మంద రాజు, మల్లేష్,గ్రామ వార్డు సభ్యులు కావాలి లక్ష్మయ్య, తుప్పారి రమేష్ , వెంకటయ్య నాయక్, వడ్ల అనిత ఆచారి తదితరులు పాల్గొన్నారు

# బాధితులను ఆపదలో ఆదుకున్న

## గాదె వెంకటేశ్వరరావు(జివిఅర్)
## టిడిపి విస్సన్నపేట మండల కోశాధికారి )



విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం పుట్రెల గ్రామపంచాయతీలో ఉత్తర ఎస్సీ కాలనీలో సుమారు రాత్రి 11 గంటల సమయంలో గ్యాస్ సిలిండర్ లీకై రెండు కుటుంబాలకు చెందిన గ్యాస్ బండలు మంటలతో కాలి పగిలి పోయినవి ప్రాణహాని ఏమీ జరగలేదు కొలికపోగు శ్రీనివాసరావు సతీమణి జ్యోతి మరియు పక్కనే ఉన్న కొలిక పోగు ఏలియా(లేటు)వారి సతీమణి నాగమ్మ చాలా పేద కుటుంబం మంటలు చెలరేగి ఇద్దరి ఇండ్లు కూడా కాలి పోయి నిరాశ్రయులు అయిన విషయం తెలుసుకొని ఉటా ఉటేనా అక్కడకు వెళ్లి బాధితులకు ధైర్యంగా చెప్పి వారికి వారి కుటుంబానికి పాలు పండ్లు కూరగాయలు ఒక్కొక్క బియ్యం బస్తా బట్టలు దుప్పట్లు అందించి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందనీ ఆ కుటుంబానికి విసన్నపేట మండల తెలుగుదేశం పార్టీ కోశాధికారి గాదె వెంకటేశ్వరరావు జీ వి అర్ భరోసా ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో చండిక,వేణు,దొంతు హైమావతి మరియు నార్త్ ఎస్సీ కాలనీ నుండి యాకోబు,స్కూల్ చైర్మన్ దుబ్బాక వెంకటేశ్వరరావు, జంగాల సురేష్, మొదలగు వారితో బంధువులు తదితరులు పాల్గొన్నారు వారికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలుపుతూ ముందుగా అక్కడకు వచ్చిన గ్రామ ప్రజలకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసారు

# 'ప్రజా సంక్షమమే ధ్యేయం.. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం..'

## 'పల్లె పండుగ 2.0' కార్యక్రమంలో రూ. 50 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే 'బత్తుల'..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె); ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ 2.0 వారోత్సవాలలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం



(పల్లె పండుగ ప్రోగ్రాం) కింద కోరుకొండ మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గురువారం శ్రీకారం చుట్టారు. ముందుగా రూ. 50 లక్షల రూపాయల వ్యయంతో మండలం కేంద్రం కోరుకొండ గ్రామం నుండి వెస్ట్ గానుగూడెం వరకు నిర్మించిన రోడ్డును శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అదేవిధంగా కోరుకొండ మండలం నిడిగట్ల





గ్రామంలో 23 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును, గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకను, మంచినీటి కుళాయిలను ఎమ్మెల్యే దంపతులు ప్రారంభించారు. అదేవిధంగా పది లక్షల రూపాయలతో కోరుకొండ మండలం గాడాల గ్రామంలో నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ హాలుకు ఎమ్మెల్యే బలరామకృష్ణ సతీమణి వెంకటలక్ష్మలు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# పెద్దఅవుటపల్లి జోసఫ్ తంబి మహొత్సవాలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కు ఆహ్వానం



గన్నవరం, జనవరి 8 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షత్రమైన పెద్దఅవుటపల్లిలో సెయింట్ జోసఫ్ తంబి 81వ వర్ధంతి మహొత్సవాలు జనవరి 13 నుంచి 15వ తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. ఈ వేడుకలకు హాజరుకావాల్సిందిగా గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ను పుణ్యక్షత్ర రెక్టర్ ఫాదర్ పాలడుగు జోసఫ్ ఎమ్మెల్యేను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల విశిష్టత, భక్తుల కోసం చేస్తున్న ఏర్పాట్లను ఈ సందర్భంగా ఫాదర్ జోసఫ్ వివరించారు. ప్రతి ఏటా ఈ వర్ధంతి మహొత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారని, ఈ ఏడాది కూడా వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల పార్టీ అధ్యక్షులు కొలుసు రవీంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు మున్నా రామకృష్ణ, కుందేటి చంద్రశేఖర్, రెబ్బా తంబి తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు,బాలింతలకు వంద శాంతం పౌష్టికాహారం అందించాలి

## రాంపూర్ అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రసన్న కార్యక్రమం
## గ్రామ సర్పంచ్ నిర్మల శ్రీశైలం యాదవ్



జనవరి 8 తలకొండపల్లి :నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు చిన్న పిల్లలకు, పౌష్టికాహారం. ఆమంగల్ వెసిడిఎస్ ప్రాజెక్టులో వెల్జాల్ సెక్టార్ లోని రాంపూర్ 1,2, అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రసన్న కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు వంద శాంతం పౌష్టికాహారం అందించి రక్తహీనతను అధిగమించాలని గ్రామ సర్పంచ్ నిర్మల శ్రీశైలం యాదవ్ అన్నారు.అంతేకాకుండా పరిశుభ్రతపై అవగాహన అంగన్వాడి నుంచి పౌష్టికాహారం అందరూ తల్లులు, పిల్లలు వినియోగించుకోవాలని చెప్పడం జరిగింది.చిన్నపిల్లలకు అంగన్వాడి తొలిమెట్టు, ఈ అంగన్వాడి కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పడం జరిగింది. సర్పంచ్ అంగన్వాడి పిల్లలకు అవసరమైన కుర్చీలు ఆట బొమ్మలు ఇప్పిస్తానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ తిరుమల,అంగన్వాడి టీచర్స్ ఎం పద్మ, లక్ష్మదేవి, హెల్పర్స్ సునీత, నాగమణి, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయుడు ఖబీర్,వార్డ్ నెంబర్ సునీత గర్భిణీలు తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్‌ఉవికసిత గ్రామాలు లక్ష్యంగా గ్రామీణ అభివృద్ధికి విప్లవాత్మక మార్పు విబి-రామ్-జి చట్టం

### ఉ బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 08 నేటి శుభోదయ: గురువారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ...గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో తీసుకువచ్చిన 'వికసిత్ భారత్ - రోజ్ గార్ ఔర్ అజీవిక మిషన్ల(విబి - రామ్ - జి) నూతన చట్టం గ్రామీణ అభివృద్ధిలో ఒక విప్లవాత్మకమైన ముందడుగు అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంతాలలో ఈ చట్టంపై గందరగోళం సృష్టించి,సామాన్య ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్,ఇతర ప్రతిపక్ష పార్టీలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయి.గతంలో ఉన్న ఎంజీఎంఆర్ఈజీఏ కింద 100 రోజులు మాత్రమే పని కల్పించేవారు,కానీ ఈ నూతన చట్టం ద్వారా 125 రోజుల ఉపాధి లభిస్తుంది.ఈ చట్టం వల్ల గ్రామీణ కార్మికులు తమ ఉపాధిని కోల్పోతారని జరుగుతున్న ప్రచారం కేవలం అపోహ మాత్రమే.పని కోరిన 15 రోజుల్లోగా పని కల్పించకపోతే వారికి 'నిరుద్యోగ భృతి' చెల్లించే నిబంధనను ఈ చట్టంలో మరింత బలోపేతం చేశారు.గతంలో వేతనాల చెల్లింపులో జాప్యం జరిగేది,కానీ ఇప్పుడు ప్రతి వారం నేరుగా కూలీల ఖాతాల్లో వేతనాలు జమ చేయడం జరుగుతుంది.ఒకవేళ వేతనాలు సరైన సమయానికి చెల్లించకపోతే,అదనపు పరిహారం చెల్లించే వెసులుబాటును కూడా ఈ చట్టంలో చేర్చారు.వ్యవసాయ సీజన్లో కూలీల కొరత రాకుండా,విత్తులు,నాట్లు,పంటకోత సమయాల్లో 60 రోజుల పాటు ఉపాధి పనులకు విరామం ఇచ్చే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించారు.గ్రామ పంచాయతీ,గ్రామసభలే స్వయంగా తమ గ్రామానికి సంబంధించిన అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేసుకునే అవకాశం ఉంది.ఈ పథకం కింద ప్రధానంగా నీటి సంరక్షణ,మౌలిక సదుపాయాల కల్పన,జీవనోపాధి ఆధారిత పనులు,విపత్తు నిర్వహణ వంటి నాలుగు రకాల పనులు చేపట్టనున్నారు.ఇందులో చెరువులు,చెక్ డ్యామ్లు,పాఠశాలలు, ఆసుపత్రులు,రోడ్లు,కాలువల వంటి నిర్మాణాలతో పాటు,మహిళా స్వయం సహాయక బృందాల ఆదాయాన్ని పెంచే పనులను కూడా చేర్చారు.ఆధార్,బయోమెట్రిక్ అనుసంధానం ద్వారా నిధులు పక్కదారి పట్టకుండా అడ్డుకట్ట వేయడంతో పాటు, ఎప్పటి కప్పుడు తనిఖీలు చేపట్టడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతన్కార్ లక్ష్మనారాయణ, నాగోల్ల లక్ష్మనారాయణ,నాయకులు ప్రమోద్,జ్యోతి,బద్దం కిసాన్,వీరేందర్,ఓం సింగ్,ఇప్పకాయల కిషోర్,తారక్ వేణు,మాస్టర్ శంకర్,బుర్గుల వినోద్,ఆమందు విజయ్ కృష్ణ,సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల మానసిక సమస్యలను గుర్తించి కౌన్సిలింగ్,చికిత్స అందించాలి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 08 నేటి శుభోదయ: మహిళా శిశు సంక్షమ శాఖ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,ఇండియన్ మెడికల్ అసోసియేషన్,చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ల ఆధ్వర్యంలో పిల్లల మానసిక సమస్యల ద్వారా కలిగే నడవడికలో మార్పులను సమన్వయ పరిచే విధానంపై వర్క్ షాప్(శిక్షణ)కార్యక్రమాన్ని చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్,చైల్డ్ హెల్ప్ లైన్,సాధన,డిసిపియుకు చెందిన సూపర్డెంట్లు,వార్డెన్లు,టీచర్లు, సిబ్బందికి ఐ డి ఓ సి కి దగ్గరలోని డిఆర్సి- జిల్లా వనరుల కేంద్రం వద్ద నిర్వహించినట్లు జిల్లా సైకియాట్రిస్టు డాక్టర్ రవితేజ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల సంరక్షణ కేంద్రాల్లో ఉన్న ప్రతి పిల్లవాడి మానసిక అనారోగ్యాన్ని ముందుగానే గుర్తించి,ప్రారంభ దశలోనే కౌన్సిలింగ్ ద్వారా,విలువలతో కూడిన నడవడిక ద్వారా వారి






ప్రవర్తనలో మార్పు తీసుకొచ్చే విధంగా సంరక్షకులు నడుచుకోవాలన్నారు.అయినప్పటికీ వారిలో మార్పు రానట్లయితే జిల్లా మానసిక వైద్య నిపుణులను సంప్రదించి కౌన్సిలింగ్,చికిత్స ఇప్పించాలన్నారు.జిల్లా సైకియాట్రిస్టు డాక్టర్ రవితేజ మాట్లాడుతూ..చిన్నపిల్లల మనసును అర్థం చేసుకుంటూ వారితో సమయాన్ని గడుపుతూ అన్ని విషయాల్లో వారికి సలహాలు సూచనలు ఇస్తూ వారి నడవడికలో,అల వాట్లలో మార్పు తెచ్చే విధంగా తల్లిదండ్రులు ప్రవర్తించాలన్నారు.లేకుంటే వారిలో అభద్రతాభావం పెరిగిపోయి చెడు స్నేహాలతో మానసిక రుగ్మతలకు అనారోగ్యానికి గురవుతారన్నారు.జిల్లా సంక్షమ అధికారిని రసూల్ బి మాట్లాడుతూ.. చైల్డ్ కేర్ కేంద్రాల సిబ్బందికి ఈ తరహా ఓరియంటేషన్ శిక్షణ ఇప్పించడం హర్షించదగ్గ విషయమని,ఇకముందు కూడా ఇలాంటి శిక్షణను సిబ్బందికి తరచుగా ఇప్పించినట్లయితే మంచి అవగాహనతో పిల్లలను నడవడికలో మార్పులు తీసుకురావడం జరుగుతుందన్నారు. చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ వ్యవస్థాపకులు,ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ విశాల్ మాట్లాడుతూ..పిల్లల్లో శారీరక,మానసిక ఎదుగుదల కోసం నిరంతరం అవగాహన కల్పిస్తూ కౌన్సెలింగ్,చికిత్స ద్వారా సేవలు అందించడం కోసమే చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అశ్విని,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షురాలు సంపూర్ణ,కమిటీ మెంబర్ దారం గంగాధర్,నాగేశ్వరరావు,డిహెచ్ఇ ఘన్పూర్ వెంకటేశ్వర్లు,ఐసీపీఎస్ జిల్లా కోఆర్డినేటర్ చైతన్య,సాధన సంస్థ ప్రతినిధి మధు,చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ పురంధేశ్వరి, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూలను మర్యాదపూర్వకంగా కలిసిన 'రామసేన' అధ్యక్షులు 'కంబాల'..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);: తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు, శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరిని, రాజమండ్రి ఆమె కార్యాలయంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి, సాలువతో ఆమెను సత్కరించి, రామసేన 2026 డైరీ, క్యాలెండర్, స్వీట్ బాక్స్ అందజేసి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పలు విషయాలు గురించి చర్చించారు. అనంతరం జగ్గంపేట శాసన సభ్యులు, జ్యోతుల నెహ్రూని ఇర్రిపాక గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి, సాలువాతో సత్కరించారు. రామసేన డైరీ, క్యాలెండర్, స్వీట్ బాక్స్ ను అందజేసి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బీజేపీ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల కృష్ణ వర్మను జగ్గంపేటలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పలు విషయాల గురించి ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, కరిబండి వెంకటేశ్వరరావు, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, చింతల కన్నారావు, దేశాల నరేష్, కర్రి మణికంఠ, తాటికొండ సురేష్, పలకం శెట్టి శ్రీను, ధార శ్రీను, నెల్లి శ్రీను, గని రాజు, తదితరులు పాల్గొన్నారు...





# ఖమ్మంలో అటల్ పెన్షన్ యోజన (ఏపివై) అవగాహన సమీక్ష కార్యక్రమం



ఖమ్మం, నేటి శుభోదయ ::: పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథరిటీ (పిఎఫ్ ఆర్ డి ఏ ) ఆదేశాల మేరకు ఎస్ ఎల్ బి సి తెలంగాణ సమన్వయంతో, ఖమ్మంలోని జిఎం ఆర్ ఫంక్షన్ హాల్‌లో అటల్ పెన్షన్ యోజన (ఏపివై) పై భారీ అవగాహన సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పిఎఫ్ ఆర్ డి ఏ టీమ్ నుండి జనరల్ మేనేజర్ దౌలత్ అలీ ఖాన్, పి. అజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు ఎస్ బి ఐ రీజనల్ మేనేజర్ బి. రాజశేఖర్, యుబిఐ డిప్యూటీ రీజనల్ హెడ్ ఎన్. సుధాకర్ రావు, టిజిబి రీజనల్ మేనేజర్ ఎ. ప్రసన్న కుమార్, నాబార్డ్ డిడిఎం సుజిత్ కుమార్ పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు ఈ సమావేశంలో భాగస్వాములయ్యారు. పిఎఫ్ ఆర్ డి ఏ ? జనరల్ మేనేజర్ మాట్లాడుతూ అసంఘటిత రంగ





కార్మికులకు సామాజిక భద్రత కల్పించడంలో ఏపివై పథకం ఎంతో కీలకమని నొక్కి చెప్పారు. పిఎఫ్ ఆర్ డి ఏ బృందం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలోని బ్యాంకుల పనితీరును విశ్లేషించింది. వివిధ బ్యాంకుల రీజనల్ మేనేజర్లు ఈ పథకం యొక్క నిబంధనలు మరియు ప్రయోజనాల గురించి వివరించారు. ఈ సందర్భంగా, జిల్లాలో ఏపివై నమోదులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టాప్ పెర్ఫార్మింగ్ బ్యాంకులకు పిఎఫ్ ఆర్ డి ఏ ప్రశంసా పత్రాలను అందజేసింది. జిల్లా లక్ష్యాలను అధిగమించాలనే ఉత్సాహంతో ఈ కార్యక్రమం ముగిసింది.

# అంగన్వాడి కేంద్రానికి కుర్చీలు బహుకరించిన

## మల్లాపూర్ ఆరో వార్డు సభ్యురాలు చిర్ర సంతోష మధుసూదన్ రావు




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి జనవరి 08:షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ఆరో వార్డు సభ్యురాలు చిర్ర సంతోష మధుసూదన్ రావు సొంత నిధులతో అంగన్వాడీ కేంద్రానికి ఆరు కుర్చీలను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆరో వార్డు సభ్యురాలు చిర్ర సంతోష మధుసూదన్ రావు అన్నారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ ప్రేమలత మాట్లాడుతూ..అడిగిన వెంటనే ఆరు కుర్చీలు ఇప్పించినందుకు ఆరో వార్డు సభ్యురాలు చిర్ర సంతోష మధుసూదన్ రావు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ప్రేమలత,పుష్ప,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు మేడారం జాతరకు ఆహ్వాన పత్రిక అందజేసిన మంత్రులు సీతక్క, కొండ సురేఖ



మంథని / హైదరాబాద్, జనవరి -08, నేటిశుభోదయ: ప్రతి రెండు సంవత్సరాలకు జరిగే శ్రీ సమ్మక్క, సారళమ్మ మహా కుంభ మేళా మేడారం జాతరను ఈ నెల 28 నుండి 31 వరకు జరుగుతుంది. గురువారం మంత్రులు సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ లు మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు ఫామ్ హౌస్ కు వెళ్లి మేడారం జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు.



# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో పెద్దగుట్ట తండాలో బోరు ప్రారంభం

## పెదగుట్ట తండాలో ఎమ్మెల్యే సహకారంతో బోరు వేసి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారము



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 08 : షాద్‌నగర్ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) వీర్లపల్లి శంకర్ చొరవతో మరియు ఆయన ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా, షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల పరిధిలోని పెద్దగుట్ట తండాలో కొత్త బోరు వేయడం జరిగింది,తద్వారా స్థానిక ప్రజల తాగునీటి సమస్య కొంతమేర తీరనుందని తండా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ,ఎమ్మెల్యే గారి చొరవతో తండా వాసుల దాహం తీరబోతుందని, ఇది ప్రజలందరికీ ఎంతో ఉపశమనం కలిగించే విషయమని హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు మరియు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులకు తండా ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా మండల ప్రెసిడెంట్ గొంగళ్ళ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మండలంలోని ప్రతి గ్రామానికి తాగునీటి సదుపాయం కల్పించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు,ఈ కార్యక్రమంలో మక్తగూడ సర్పంచ్ శ్రీరాములు, మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, ఉప సర్పంచ్ రాములుతో పాటు వార్డ్ సభ్యులు మరియు స్థానిక నాయకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుడివాడ వన్ టౌన్, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో

# రోడ్డు భద్రత మాసోత్సవాలు

**రోడ్డు భద్రత, హెల్మెట్ వినియోగం వల్ల కలిగే ఉపయోగాలపై వాహనదారులకు అవగాహన కల్పించిన:డిఎస్పి ధీరజ్ వినీల్**

**ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ముందస్తు చర్యలతో హైవేలపై 50 శాతం ప్రమాదాలు తగ్గాయి**

**వాహనాలకు మూడు ఫైన్లు దాటితే...సీజ్ చేస్తాం**



గుడివాడ, జనవరి 8 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని డిఎస్పీ ధీరజ్ వినీల్ హెచ్చరించారు. గురువారం స్థానిక నాగవరప్పాడు సెంటర్లో రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వన్ టౌన్ మరియు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమం జరిగింది. రోడ్డు భద్రత, హెల్మెట్ వినియోగంపై వినియోగదారులకు డీఎస్పీ ధీరజ్ వినీల్ అవగాహన కల్పించారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత, హెల్మెట్ వినియోగం వల్ల కలిగే ఉపయోగాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న పలువురు వాహనదారులకు జరిమానాలు విధించామన్నారు. నిబంధనలు అతిక్రమించే వారిపై చర్యలు తప్పవని, మూడు ఫైన్లు కట్టకుండా వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చెయ్యడాన్నీ ఆచరణలో పెడతామన్నారు. ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ముందస్తు చర్యల కారణంగా హైవేలపై 50 శాతం ప్రమాదాలు తగ్గాయన్నారు. ప్రతి వాహనదారుడు సురక్షత ప్రయాణం పై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వన్టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్ఐ పూడి నాగరాజు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం రికార్డు అసిస్టెంట్ పి.లక్ష్మణ్ సస్పెండెడ్....

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, జనవరి-08, నేటిశుభోదయ: పెద్దపెల్లి ఆర్డీవో కార్యాలయం విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న రికార్డు అసిస్టెంట్ పి.లక్ష్మణ్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పి లక్ష్మణ్ పూర్తి నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరిస్తున్నారని, ఎటువంటి సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరు కావడం, సమయ పాలన పాటించకపోవడం వంటివి గమనించి అనేక సార్లు మెమోలు, శోకస్ నోటీసుల ద్వారా హెచ్చరించినప్పటికీ ఎటువంటి మార్పు చెందకుండా అదే నిర్లక్ష్య ధోరణితో ఉన్నందున రికార్డ్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటలో పేర్కొన్నారు.

## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు

**పాల్గొన్న తలకొండపల్లి పోలీస్ స్టేషన్ టీం, మండల పరిషత్ టీం**

**హాజరైన ఉప్పల వెంకటేష్ తనయుడు ఉప్పల అనిల్,గ్రామ సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్**



తలకొండపల్లి మండల కేంద్రంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలకొండపల్లి లో తాలూకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో గురువారం తలకొండపల్లి పోలీస్ డిపార్ట్మెంట్ ఎస్ ఐ శ్రీకాంత్ టీం మరియు



తలకొండపల్లి మండల పరిషత్ ఎంపీడీవో శ్రీకాంత్ టీం మొదటి మ్యాచ్ లో ఉప్పల వెంకటేష్ తనయుడు డాక్టర్ అఖిల్ టాస్ వేయటం జరిగింది.టాస్ గెలిచి బ్యాట్ టింగ్ ఎంచుకున్న పోలీస్ టీం ఆటలు విజయం సాధించడం జరిగింది.మొదటగా టాస్ లో పాల్గొన్న నూతన సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్,ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్,మాజీ సర్పంచ్ పెరుమాళ్ళ జ్యోతయ్య,గ్రామ పెద్దలు క్రీడాకారులు, వివిధ గ్రామాల క్రీడాకారులు,పాల్గొన్నారు.ఈనెల 14న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ జన్మదిన కార్యక్రమం కల్వకుర్తి నియోజకవర్గంలో అన్ని మండలాలలో, ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ తెలిపారు.

## గుడివాడ ఆర్టీసీ డిపోలో.

## కార్గో డోర్ డెలివరీ సర్వీస్ పై ప్రచార మాసోత్సవాలు

**గుడివాడ డిపో మేనేజర్ సునీల్ కుమార్**




గుడివాడ, జనవరి 8 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్గో సర్వీసుల డోర్ డెలివరీ సర్వీసుల ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని డిపో మేనేజర్ సునీల్ కుమార్ తెలిపారు. గురువారం గుడివాడ ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ కార్గో డోర్ డెలివరీ సర్వీస్ ల ప్రచార మహోత్సవాలను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు.



ఈ సందర్భంగా ఆర్టీసీ కార్గో డోర్ డెలివరీ పై ప్రజల్లో అవగాహన కలిగించేలా పట్టణ వీధుల్లో ఆర్టీసీ ఉద్యోగులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ డిపో మేనేజర్ సునీల్ కుమార్ ర్యాలీను ప్రారంభించారు. ఉద్యోగులతో కలిసి ర్యాలీలో అధికారులు పాల్గొన్నారు. డిసెంబర్ 20 తేదీ నుండి ఈనెల 19వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్గో సర్వీసుల డోర్ డెలివరీ సర్వీస్ ల ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ సునీల్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలోని 84 ప్రముఖ పట్టణాల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇతర ప్రైవేటు సంస్థ కంటే ఆర్టీసీలో తక్కువ ధరకు, వేగవంతమైన సేవలను అందిస్తున్నామన్నారు. గుడివాడ పరిసర ప్రాంతాల ప్రజలు ఆర్టీసీ అందిస్తున్న నమ్మకమైన కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ సునీల్ విజ్ఞప్తి చేశారు. ఈ ర్యాలీలో ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# టిడిపికి కార్యకర్తలే బలం

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజా వేదిక కార్యాలయంలో ఘనంగా జరిగిన.... ఉత్తమ కార్యకర్తల సత్కార కార్యక్రమం**

**45మంది ఉత్తమ కార్యకర్తలకు...ప్రశంసా పత్రాలతో సత్కరించిన ఎమ్మెల్యే రాము**

**అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షన పోరాడే తత్వం...టిడిపి కార్యకర్తల డిఎన్ఏలోనే ఉంది**

**నిబద్ధత క్రమశిక్షణ..పోరాడే తత్వాలను అన్న ఎన్టీఆర్, చంద్రబాబు మొదటి నుండి మనందరికీ నేర్పారు**



గుడివాడ, జనవరి 8 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలమని, వారి కృషితోనే పార్టీ పటిష్టంగా ఉందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన ఉత్తమ కార్యకర్తలను గుర్తించి, వారిని గౌరవించుకోవడం సంతోషకరమన్నారు.గుడివాడ టిడిపి కార్యాలయంలో ఉత్తమ కార్యకర్తల సత్కార కార్యక్రమం గురువారం ఉదయం ఘనంగా జరిగింది. నియోజకవర్గ పరిధిలో ఎంపికైన 45 మంది ఉత్తమ కార్యకర్తలకు మంత్రి నారా లోకేష్ అభినందనలతో కూడిన ప్రశంసా పత్రాన్ని అందించిన ఎమ్మెల్యే రాము శాలువా పూలమాలలతో వారిని సత్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... కార్యకర్తల అభిమతం మేరకే పార్టీ ముందుకు సాగుతుందన్నారు. అధికారంలో ఉన్న లేకున్న ప్రజల కోసం పోరాడే కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీ టీడీపీ మాత్రమేనని అన్నారు.నిబద్ధత క్రమశిక్షణ ప్రజల కోసం పోరాడే తత్వాలను అన్న ఎన్టీఆర్, చంద్రబాబు మొదటి నుండి మనందరికీ నేర్పారన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా టిడిపి కార్యకర్తలు ప్రజల తరఫున పోరాడతారని ఎమ్మెల్యే రాము ఉద్ఘాటించారు. పోరాడే తత్వం టిడిపి కార్యకర్తల డిఎన్ఎ లోనే ఉందన్నారు. టిడిపిలో కార్యకర్తలకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని, కార్యకర్తల సంక్షమానికి టిడిపిలో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశారని, రానున్న రోజుల్లో మంచి కార్యక్రమాలు కార్యకర్తల కోసం రానున్నట్లు ఆయన చెప్పారు.సుపరిపాలనలో కార్యక్రమంలో ఎవరైతే నూరు శాతం పనిచేశారో వారిని పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తమ కార్యకర్తలుగా ఎంపిక చేసినట్లు చెప్పారు. మిగిలినవారు మరింత పూర్తితో పనిచేసి మరింత ఎక్కువ మంది గుడివాడ నుండి ఉత్తమ కార్యకర్తలుగా ఎంపిక కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రూరల్ నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు వాసే మురళి, దానేటి సన్యాసిరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్,పొట్లూరి రవి,టిడిపి నాయకులు చేకూరు , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గొరిపర్తి సుబ్బారావు, పంద్రాజు సాంబయ్య, కార్పొరేషన్ల డైరెక్టర్లు సాయన పుష్పవతి, మజ్జాడ నాగరాజు, గోకవరపు సునీల్, నియోజకవర్గంలోనికి పలు గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, పార్టీ శ్రేణులు, తెలుగు మహిళలు టిడిపి అనుబంధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అందరికీ మంచి చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యం

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**23 బాధిత కుటుంబాలకు రూ.19 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**గత మోసపూరిత ప్రభుత్వం తిరస్కరించిన వారికి కూటమి హయంలో సీఎంఆర్ఎఫ్ సహాయం అందిస్తున్నాం**

**మనకోసం పనిచేసే కూటమి ప్రభుత్వానికి... ప్రజలందరూ మద్దతుగా నిలవాలి**

**19 నెలల కూటమి పాలనలో...రూ.4 కోట్ల సీఎం సీఎంఆర్ఎఫ్ నగదు బాధితులకు అందించాం**



గుడివాడ, జనవరి 8 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) కుల మత ప్రాంత వర్గాలు చూడకుండా రాష్ట్రంలోని ప్రజలందరికీ మంచి చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని 23 బాధిత కుటుంబాలకు మంజూరైన....రూ.19 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే రాము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న బాధితులు సీఎం చంద్రబాబు... ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మనందరి మంచి కోసం పనిచేసే సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య చికిత్సలు చేయించుకునీ కష్టాల్లో ఉన్నవారికి సీఎం సహాయం నిధి పేరుతో అందించే సహాయం ఎంతో చేయూతనందిస్తుందన్నారు. గుడివాడ చరిత్రలో రికార్డు స్థాయిలో కూటమి 19 నెలల పాలనలో రూ.4 కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధి నగదును బాధితులకు అందించామని ఎమ్మెల్యే రాము తెలిపారు.గత మోసపూరిత కూటమి ప్రభుత్వంలో తిరస్కారానికి గురైన వారికి సైతం ముఖ్యమంత్రి సహాయనిధి సహకారాన్ని అందిస్తున్నామని, నేడు పంపిణీ చేసిన 23 చెక్కుల్లో...4 చెక్కులు గత ప్రభుత్వంలో తిరస్కరించినవి ఉన్నాయని ఎమ్మెల్యే రాము చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ గడ్డ రవికుమార్, సినీ రూరల్ మండలం, నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు వాసే మురళి, దానేటి సన్యాసిరావు, కార్పొరేషన్ల డైరెక్టర్లు సాయన పుష్పవతి, మజ్జాడ నాగరాజు, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, కర్రే వెంకటగిరి, తదితరులు పాల్గొన్నారు.

# వీరి రూటే సెప'రేటు'

**మందు బాబులను దోచుకుంటున్న ఆంధ్రావాలా మాల్స్ దుకాణాల్లో విచ్చలవిడిగా అమ్మకాలు**

ఖమ్మం ,నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో మద్యం పేరుతో నిలువు దోపిడి చేస్తున్న ఏ ఒక్కరూ కూడా పట్టించుకోకపోవడం శోచనీయం. ఆంధ్రావాలా లు తెలంగాణ లో గల ఖమ్మం జిల్లాకు వలస వచ్చి మద్యం పేరుతో వ్యాపారం చేస్తున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మద్యం దుకాణాలను నిర్వహిస్తున్న వీరు మరింత లాభం కోసం మాల్స్ దుకాణాలను నిర్వహిస్తున్న వైనం కూడా ఖమ్మం నగరంలో చోటు చేసుకుంది. ఆయా దుకాణాలలో ధరలు కూడా పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఈ మద్యం వ్యాపారులకు ఎక్సైజ్ శాఖ అధికారులు కొమ్ము కాస్తున్న వైనం ఆలస్యంగా రావడం విశేషం. ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది ఆ మద్యం వ్యాపారులకు అడుగులు మడుగులు ఎత్తడం షరా మామూలే కదా అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. మద్యం సిండికేట్ వ్యాపారులు ఇచ్చే నెల వారీ మామూలు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. వివరాల్లోకి వెళితే... ఎక్కడైనా అతిగా మద్యం సేవించడం వలన, లేక బ్రాండ్ మారడం వలన అంతగా అయితే రోజూ తీసుకునే పెగ్గుల కంటే ఒక పెగ్గ ఎక్కువ తీసుకున్న కిక్ ఎక్కుతుంది. అయితే ఇక్కడ మాత్రం ధరలు ఉంటే చాలు మందు తాగకపోయినా కిక్ ఎక్కుతుందని మందుబాబులు వాపోతున్నారు. ఖమ్మం జిల్లాలో పలు వైన్ షాపులో అధిక ధరలకు మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయని ఆరోపణలు లేకపోలేదు. దీంతోపాటు సదరు వైన్ షాపులో నుండి బెల్ట్ షాపులకు యదేచ్ఛగా స్టాక్ ను పంపిస్తున్నట్లు తెలుస్తోంది.






### విచ్చలవిడిగా అధిక ధరలకు విక్రయాలు




వైన్ షాప్ లతోపాటు బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు మద్యం జోరుగా సాగుతున్నాయని మందుబాబులు ఆరోపిస్తున్నారు. ఎమ్మార్పీ ధరలకు మద్యం విక్రయాలు చేయాలని అధికారులు సూచించిన కానీ ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా అధిక ధరలకే విక్రయిస్తూ మందుబాబుల జేబులకు చిల్లు పెడుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో ప్రతి గల్లీలో పదుల సంఖ్యలో బెల్ట్ షాపులు ఏర్పాటు చేస్తూ ఒక్కోటకు 40 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు.

### బెల్ట్ షాపుల్లో ఇక చెప్పనవసరం లేదు

నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహించడంతో పాటు అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. వైన్ షాపుల్లో దొరకని బ్రాండ్లు సైతం బెల్ట్ షాపుల్లో తారసపడడం ఎక్కువ ధరలకు ఎందుకు విక్రయిస్తున్నారని అడిగితే తమకు సిండికేట్ ద్వారా 20 ఎక్కువ ఇస్తారని తాము విక్రయిస్తున్నందుకు మరో 20 పెంచి విక్రయించాలని సిండికేట్ వారే సూచిస్తున్నారని అందుకే తాము విక్రయిస్తున్నట్లు సదరు వ్యక్తులు చెబుతున్నారు. నిరంతరం పర్యవేక్షంచి ఎమ్మార్పీ ధరలకే మద్యం విగ్రహాలు జరిగేలా చూడాల్సిన ఎక్సైజ్ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం పై మండల ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

### అనేక దుకాణాలలో ఎం ఆర్ పి కంటే అధికమే

జిల్లా వ్యాప్తంగా ఏ మండలంలో అయినా వైన్ షాపుల్లో ఎంఆర్పి ధరలకు మద్యం విక్రయాలు జరుగుతుంటే ఖమ్మం , కూసుమంచి, ఖమ్మం రూరల్, జూలూరుపాడు, అన్నపురెడ్డిపల్లి మండలాల మాత్రం ఎంఆర్పి ధరల కంటే అధికంగానే వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్కడ లేని విధంగా ఈ రెండు మండలాల్లోనే ఎమ్మార్పీ తరాల కంటే అధిక ధరలకు మద్యం విక్రయాలు చేస్తుండటంతో ప్రజలు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు మండలాలు ఇంత దారుణం జరుగుతున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీస్తున్నారు. అధికారులు ఎంఆర్పి ధరలకే మద్యం విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మందుబాబులు కోరుకుంటున్నారు.

### చోద్యం చూస్తున్న అధికారులు

ఎంఆర్పి ధరలకు మద్యం విక్రయాలు జరిగేలా చూడాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంతో జూలూరుపాడు, అన్నపురెడ్డిపల్లి మండలాల్లోని వైన్ షాపుల



నిర్వాహకులు అధిక ధరలకు విగ్రహాలు జరుపుతున్నారు. కల్తీ మద్యం జరగకుండా ఎంఆర్పి ధరలకు నిబంధనలకు అనుగుణంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయా లేదా అని పర్యవేక్షంచాలని అధికారులు ముడుపులకు ఆశ పడుతుండడంతో వీరి ఆగడాలకు అడ్డు అదుపులేకుండా పోతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని పలువురు కోరుకుంటున్నారు.

## రాష్ట్ర అరే కటికల సమస్యలపై పోరాడుతా, మాజీ మంత్రి కేటీఆర్

**అరికటికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ కార్ జాంగిర్ జి**

జనవరి 8 తలకొండపల్లి:నేటిశుభోదయం: హైదరాబాదులో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ కార్ జాంగిర్ జి.రాష్ట్రస్థాయిలో ఆరెకటికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి కేటీఆర్ ఆరెకటిక సంఘం రాష్ట్ర




అధ్యక్షులు కళ్యాణ్ కార్ జాంగిర్ జి ని అడగడం జరిగింది.ఆయన ఆరె కటికల సమస్యల గురించి కేటీఆర్ కి చెప్పడంతో తప్పకుండా ఆరెకటికలు ఏ సమస్య వచ్చిన నాకు తెలియజేయండి మీ సమస్యలపై ముందుండి పోరాటం చేస్తామని ఆయన అన్నారు. మీ ఆరెకటికల ఎవరికి ఆపద వచ్చినా ఎక్కడ ఈ సమస్య వచ్చినా మేము ఆదుకుంటామని ఆయన తెలిపారు.

## కెసిఆర్ ను సమ్మక్క సారక్క జాతరకు ఆహ్వానించిన మంత్రులు



సిద్దిపేట జిల్లా : కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం ఎర్రవల్లికి చేరుకున్న మంత్రులు సీతక్క, కొండా సురేఖ, తెలంగాణ ప్రభుత్వం మేడారంలో నిర్వహిస్తున్న జాతరకు రావాలని కేసీఆర్ కు ఆహ్వాన పత్రికను అందజేసిన అనంతరం మంత్రులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసీఆర్ ను సమ్మక్క సారక జాతరకు రావాలని ఆహ్వానించామని, దేశ విదేశాల నుండి ఎంతో మంది భక్తులు దర్శించే పండుగ సమ్మక్క సారక జాతరని, అసెంబ్లీలోని అందరూ లీడర్లను ఈ జాతరకు రావాల్సిందిగా ఆహ్వానించామని తెలిపారు. కొంగు బంగారంగా కోరిన కోరికలు తీర్చే జాతర సమ్మక్క సారకలమ్మ జాతరని, అమ్మవారి పట్టు వస్త్రాలను కేసీఆర్ కి అందజేశామని కేసీఆర్ సైతం మాకు చీరలు కానుకగా అందజేశామని తెలిపారు.లి బంగారంలా కోరిన కోరికను తీరుస్తున్న కొంగు బంగారం సమ్మక్క సారక్క తల్లులని, ఎలాంటి రాజకీయాలకు సంబంధం లేకుండా నిర్వహించుకునే జాతర సమ్మక్క సారక్క జాతరని, మేము ఇచ్చిన ఆహ్వాన పత్రికను స్వీకరించారని, 1996లోనే రాష్ట్ర పండుగగా సమ్మక్క సారక్క జాతరను ప్రభుత్వం గుర్తించిందిని ఎలాంటి రాజకీయాలకు తావులేకుండా నిర్వహించుకునే పండగ అన్నారు కేసీఆర్, సతీమణి శోభమ్మలు మా ఆహ్వానాన్ని స్వీకరించారని, కేసీఆర్ ఈ పండుగకు రావాలని కోరినం వారు సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈసారి ముఖ్యమంత్రి ఒక ఆలోచనతో సమ్మక్క సారక్క ప్రాంతాన్ని దాదాపుగా 200 వందల కోట్ల రూపాయలను వెచ్చింది అభివృద్ధి చేశారని వందల ఏళ్ళు ఉండే విధంగా రూపుదిద్దాలని సీఎం నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. ఎనిమిది వందల ఏళ్లతో కొలుస్తున్న దేవతలు సమ్మక్క సారక్కలని, సీతక్క గిరిజన బిడ్డ, స్థానికంగా ఉండే ఎమ్మెల్యే కావున అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని, మంత్రులు అందరం కూడా పనులను పరిశీలిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా18,19 తేదిల్లో ప్రారంభించబోతున్నామని అందరినీ పిలవాలి కావున దేవాదాయ శాఖ మంత్రి, స్తానిక ఎమ్మెల్యే గా ఇద్దరం ఆడ బిడ్డలం కేసీఆర్ ను రావాలని ఆహ్వానించామన్నారు. సానుకూలంగా స్పందించారు ఏదో ఒక రోజు కేసీఆర్ హెలికాప్టర్ లో రావడానికి ప్రయత్నిస్తాం అని అన్నారని తెలిపారు.

## ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు ప్రారంభించిన - కొవ్వాసు



పోలవరం ప్రతినిధి: (నేటి శుభోదయ): సంక్రాంతి క్రీడా సంబరాలలో భాగంగా పోలవరం నియోజకవర్గం బుట్టాయిగూడెం లో యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథరిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని క్రీడలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ సంక్రాంతి పండగకు యువత జూదాలకు దూరంగా ఉంటూ సాంప్రదాయ క్రీడల వైపు ఆసక్తిని చూపించాలన్నారు. జూదం డబ్బును మనశ్శాంతిని పోగొడితే సాంప్రదాయ ఆటలు శారీరక దృఢత్వాన్ని మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి అన్నారు. గెలుపోటములకు అతీతంగా ఆటపై దృష్టి సారించి



గిరిపే లక్ష్యంగా కృషి చేయాలని క్రీడాకారులను ప్రోత్సహించారు. కూటమి ప్రభుత్వంలో క్రీడాకారులకు ఎన్నో మంచి అవకాశాలు ఉన్నాయని, యువత తెలుసు కోవాలని ఆమె సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించిన నిర్వాహకులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్, బుట్టాయిగూడెం ఎస్.ఐ దుర్గా మల్లేశ్వరరావు , రాష్ట్ర నాయకులు ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గారావు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు యరమల్ల రాజు, కొవ్వాసు శివ శంకర శ్రీనివాస్ దొర, డాక్టర్ సురేష్ , వెంకటేశ్వరరావు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ కుమార్ ను సన్మానించిన కోవ్వాసు జగదీశ్వరి, విజయ్ నాయక్ దంపతులు




పోలవరం ప్రతినిధి: (నేటి శుభోదయ): అరకు నియోజకవర్గం పెదబయలు మండల ఉపాధ్యక్షులు , లక్ష్మపురం సర్పంచ్, టిడిపి యువ నాయకులు అశోక్ కుమార్ గురువారం పోలవరం మండలం చేగుంటపల్లి శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి కార్యాలయంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోవ్వాసు జగదీశ్వరి, విజయ్ నాయక్ దంపతులు అశోక్ కుమార్ కు సాలువా కప్పి సత్కరించారు. అనంతరం పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, క్రీడల గురించి చర్చించారు.

## ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ చేవెళ్ల జోన్ డిసిపి గా యోగేష్ గౌతమ్ ఐపీఎస్ బాధ్యతలు స్వీకరణ




చేవేళ్ల నేటి శుభోదయ ప్రతి నిధి జనవరి 08: రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం మున్సిపాలిటీ పరిధిలో గల మొయినాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ లో గురువారం నాడు డీసీపీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన చేవెళ్ల డిసిపి కార్యాలయాన్ని మొయినాబాద్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేయడంతో ఆయన విచ్చేసి బాధ్యతలను స్వీకరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చేవెళ్ల జోన్ లో ఇంతకుముందు రాజేందర్ జోన్ ఉండేదని తెలిపారు. సైబరాబాద్ కమిషనరేట్ పార్ట్ ఉండేదని అన్నారు. రేడియోగ్నేషన్.. రేడియో ఆగ్నేషన్ ఇది కొత్త జోన్ ఏర్పాటుచేసి నియమించడం జరిగిందని అన్నారు. ఇంతకుముందు రాజేంద్రనగర్ డిసిపి గా ఉన్నప్పుడు ఈ ప్రాంతం పై అవగాహన ఉన్నందుకు ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మొయినాబాద్ .చేవేళ్ల షాబాద్. ఫామ్హౌజులు అర్బన్ ఏరియాగా ఉన్నాయి ఇండస్ట్రీలు ఉండడంతో వివిధ డెవలప్మెంట్ కార్యక్రమాలు ఉండడంతో ముఖ్యంగా ఏంటంటే. అప్ప జంక్షన్ మొదలుకొని మన్నెగూడ వరకు రోడ్డు నిర్మాణ పనులు విస్తీర్ణం సాగుతూ ఉండడంతో చేసుకొండడం మూలాన చేవెళ్ల సమీపన బస్సు ప్రమాదం అందరికీ తెలిసిన విషయమే. అనేక ప్రమాదాలు జరుగుతున్నందున. రోడ్డు పనులు కొనసాగుతున్నాయి పూర్తిగా అయితే ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంటుంది. ఏవైనా సంఘటనల సమాచారం వస్తే వెంటనే స్పందించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే సంక్రాంతి పండుగ. సమీపిస్తుండడంతో నగరానికి దగ్గరలో ఉన్న మొయినాబాద్ లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా జాగ్రత్తలు ఏర్పాటు చేస్తున్నాం.

## చిలుకూరు రెవెన్యూ కంచ భూమిని అజీజ్ నగర్ లో కలపడం సహించేదే లేదు...

### చిలుకూరు గ్రామస్తుల ఆవేధన

### మున్సివల్ కమిషనర్ చిలుకూరుపై కక్షసాధింపులు.




చేవేళ్ల నేటి శుభోదయ ప్రతి నిధి జనవరి 08: మొయినాబాద్ మున్సివల్ వరిధిలోని చిలుకూరు సర్వే నెంబర్ 1 మృగవాని కంచెను అజీజ్ నగర్ రెవెన్యూలో కలవడం ఎంతవరకు సమంజసం అని అదే విధంగా జరగనున్న మున్సివల్ ఎన్నికల్లో 23వ వార్డును పూర్తిగా మొయినాబాద్ లో కలవడం సరైంది. కాదని చిలుకూరు గ్రామస్తులు మాజీ సర్పంచ్ సంగరి మల్లేష్, బీజేపీ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ ఆంద్రూ, బీజేపీ నాయకులు గరుగు రాజు పేర్కొన్నారు. గురువారం అజిత్ నగర్ గల మున్సిపల్ కార్యాలయంలో సర్వే నెంబర్ 1 మృగవాని కంచెను అజీత్ నగర్ లో కలవవద్దు అని యధావిధిగా చిలుకూరులో ఉండే విధంగా చూడాలని వినతిపత్రం అందజేశారు. అదే విధంగా మొయినాబాద్ మున్సివల్ లో 32 వేల ఓట్లు ఉన్నప్పటికి ఒక్క వార్డుకు 1250 ఓటర్లు ఏర్పాటు చేసినప్పుడు చిలుకూరు, అప్పోజిగూడ కలిపితే ఆరు వార్డులు ఏర్పడతాయని పేర్కొన్నారు. అదే విధంగా చిలుకూరు లో 23వ వార్డును మొయినాబాద్ లో కలవడం సరైంది. కాదన్నారు. చిలుకూరు గ్రామంపై మున్సిపల్ అధికారులు కక్షపూరితంగా ఈ విధంగా చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎలక్షన్ నోటిఫికేషన్ రాకముందే సరి చేయాలని చిలుకూరును యధావిధిగా ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగేరి మల్లేష్,బీజేపీ మొయినాబాద్ మండల మాజీ అధ్యక్షులు గున్నాల గోపాల్ రెడ్డి, చిలుకూరు గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఆంద్రూ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుణుగుర్తి జేవంత్, మంచిరేవుల శ్రీరాములు ముదిరాజ్, మల్లారెడ్డి, దరనరేందర్, గరుగు రాజు, అప్పోజిగూడ రాజు తదితరులున్నారు.

# అంగరంగ వైభవంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జన్మదిన వేడుకలు

### ప్రజాప్రతినిధులు, అతిరథ మహారథుల శుభాకాంక్షలతో పండుగ వాతావరణం




కొయ్యలగూడెం: (నేటి శుభోదయ): కొయ్యలగూడెం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా, అత్యంత




ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు పోలవరం నియోజకవర్గం నలుమూలల నుంచి అభిమానులు, జనసేన పార్టీ కార్యకర్తలు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వేదిక ప్రాంగణం మొత్తం పూల అలంకరణలు, బ్యానర్లు, ఫ్లెక్సీలతో పండుగ వాతావరణాన్ని తలపించింది. అతిరథ మహారథుల రాకతో కార్యక్రమం మరింత వైభవోపేతంగా మారింది. సర్వమత ప్రార్థనలతో ప్రారంభమైన ఈ వేడుకలు ప్రజల హర్షధ్వానాల మధ్య కొనసాగాయి. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు పెద్దపీట వేశారు. ముందుగా మెగా ఉచిత వైద్య శిబిరాలు మరియు రక్తదాన శిబిరాలను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభించారు. వైద్య శిబిరాల్లో నిపుణులైన వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందజేశారు. రక్తదాన శిబిరాల్లో యువత ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేసి మానవతా విలువలను చాటుకున్నారు. శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రజలతో మార్కెట్ యార్డ్ ఆవరణ కిక్కిరిసిపోయింది. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తన సరళమైన స్వభావాన్ని మరోసారి నిరూపించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణపై తన నిబద్ధతను చాటుతూ, పుట్టినరోజు సందర్భంగా అత్యవసర వైద్య సేవలను మరింత మెరుగుపరచే లక్ష్యంతో స్వంత నిధులతో ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్ సేవలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ అంబులెన్స్ సేవలు పోలవరం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసర సమయాల్లో ఎంతో ఉపయోగపడతాయని ఆయన




తెలిపారు. అనంతరం మహిళల్లో సాంస్కృతిక స్ఫూర్తిని, సృజనాత్మకతను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మరియు పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందజేశారు. మహిళల ఉత్సాహాన్ని ప్రశంసిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ సంస్కృతిని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేసి, క్రీడల ద్వారా యువత శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఆయన అన్నారు. యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచేందుకు క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, "ప్రజల ప్రేమాభిమానాలే నాకు నిజమైన పుట్టినరోజు కానుక అని, ప్రజల నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయకుండా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షమం కోసం నిరంతరం శ్రమిస్తానని, పోలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు మీ అందరి సహకారం అవసరం" అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాస్, ఎస్సి కమిషన్ చైర్మన్ జవహర్, జడ్పీ చైర్మన్ గంట పద్మశ్రీ, మాజీ ఎంపీ మాగంటి బాబు, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు,



శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్-ఇన్ఫ్రస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ " పెండ్యాల రమాదేవి" జనసేన జిల్లా కార్యదర్శి ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, గడ్డమణుగు రవికుమార్, ఎస్టి కమిషన్ మెంబర్ కాకి లక్ష్మి, బిజెపి జిల్లా ప్రెసిడెంట్ చౌటుపల్లి విక్రమ కిషోర్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, టిడిపి నాయకులు దాకారపు కృష్ణ, కొయ్యలగూడెం సొసైటీ ప్రెసిడెంట్ దగ్గిన శ్రీనివాస్, కోన కుమార్, మన్నిడి సాయిబాబా, పారేపల్లి రామారావు, సరిపెల్లి సత్యనారాయణ రాజు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, సొసైటీ ప్రెసిడెంట్లు, కూటమి పార్టీల మండల అధ్యక్షులు, అధికారులు, ప్రజలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ 100 కోట్లకు పైగా మాతృక భూమి యదేచ్ఛగా కబ్జా

### నిద్రమత్తులో ఇరిగేషన్ శాఖ అధికారులు, సిబ్బంది మంత్రి అండతో రెచ్చిపోతున్న నూతన ప్రజా ప్రతినిధి క్షత్ర స్థాయిలో చేసుకున్న ఒప్పందాలే కారణమా...?

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మంనాకి కూత వేటు దూరంలోనే కోట్ల రూపాయల విలువైన భూములను కబ్జా చేసి చేతులు మారుతే వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు సైతం మీనా మీసాలు లెక్కిస్తున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే... ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం అమ్మపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలో సుమారు 25 ఎకరాల భూమి రూ 100 కోట్లకు పైగా రేటు పలికిన సందర్భం ఇప్పుడు ఖమ్మం ఉమ్మడి జిల్లాలో హాట్ టాపిక్ గా మారుతోంది. ఇంతా విలువైన భూములను కబ్జా చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత వాసులు అనేక సందర్భాల్లో సంబంధించిన అధికారులకు మెర పెట్టుకున్న కనీసం అటువైపు కన్నెత్తి చూడలేని స్థితి అధికారులది. ఈ భూములను కబ్జా చేసిన వ్యక్తి తెలంగాణ రాష్ట్ర మంత్రి అండ దండ తనకే ఉన్నాయని బహిరంగంగా చెప్పడం కొసమెరుపు. ఈ కబ్జా దారుడు ఇటివల జరిగిన ఆ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సుమారు కోటి రూపాయల పైగా ఖర్చు చేసి విజయం సాధించారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. 25 ఎకరాల మాతృక భూమి యదేచ్ఛగా కబ్జాలకు గురి అయిన


भारतीय गैर न्यायिक
एक सौ रुपये
Rs. 100
ONE HUNDRED RUPEES
रु. 100
भारत INDIA
INDIA NON JUDICIAL

తెలంగాణ तेलंगाना TELANGANA

BK 973280

M/S AADHAR BUILDERS AND INFRASTRUCTURE ... విక్రయ స్వాధీన అగ్రిమెంటు

-: క్రయంపొందినవారు :-

M/S AADHAAR BUILDERS AND INFRASTRUCTURE LLP Represented by SHAIK JANIMIYA Aged 51 years, Occ: Business, S/o. Babumiya, R/o.H.No. 5-1-503, Kaviraj Nagar, Khammam Town, Khammam Dist.

-: విక్రయించినవారు :-

M/S VISWA HOUSING ESTATES (Regd.No. 59 of 2023) Represented By BADDULA CHANDRASHEKHAR Aged 56 years, Occ: Business, S/o. Venkateswara Rao R/o.H.No. 15-17-302/B/505, Lotus Haven Apartment, Dwarakanagar, Khammam Town, Khammam Dist.

అంశములు: లోగా ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, కొణిజర్ల తహశీల్దారు వారి కార్యాలయం వారి

Development Agreement Cum Irrevocable General Power Of Attorney

నెం.లు 1) 686/2023, 1వ పుస్తకం తేది. 19-08-2023, 2) 383/2023, 1వ పుస్తకం తేది. 17-05-2023,
3) 384/2023, 1వ పుస్తకం తేది. 17-05-2023, 4) 359/2023, 1వ పుస్తకం తేది. 10-05-2023,
5) 326/2023, 1వ పుస్తకం తేది. 27-04-2023, 6) 579/2023, 1వ పుస్తకం తేది. 11-07-2023,
7) 370/2024, 1వ పుస్తకం తేది. 01-06-2024, 8) 371/2024, 1వ పుస్తకం తేది. 01-06-2024,
9) 356/202, 1వ పుస్తకం తేది. 29-05-2024, 10) 493/2024, 1వ పుస్తకం తేది. 10-07-2024,
11) 329/2023, 1వ పుస్తకం తేది. 27-04-2023, 12) 519/2024, 1వ పుస్తకం తేది. 19-07-2024,
13) 518/2024, 1వ పుస్తకం తేది. 19-07-2024, 14) 324/2023, ...

For M/s. VISWA HOUSING ESTATES
Managing Partner

Scanned with CamScanner

సంఘటన చోటు చేసుకుంది. నిద్రమత్తులో ఇరిగేషన్ శాఖ అధికారులు జోగు తున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. మంత్రి అండతో ఆ భూ కబ్జా దారుడు మరింత రెచ్చిపోయి తనకు ఎదురే లేదు అని అనడం చూస్తే ఈ కబ్జా వెనుక బలమైన కారణం లేకపోలేదు. ఈ వ్యవహారం బయటకు పొక్కకుండా స్థానికంగా ఉన్న వారితో క్షత్ర స్థాయిలో ఒప్పందాలే కారణమా అనేది నగ్నసత్యం. ఈ భూమిని చుట్టూ చదును చేసి వెంచర్ గా మార్చి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తోంది. ఇదే భూమి పై కోర్టులో కేసు తో పాటు స్టే ఉన్నపటికీ డిటిసిపి ఫైల్ ను హైదరాబాద్ కార్యాలయానికి పంపడం వెనుక ఆంతర్యం ఏమిటో తెలియని పరిస్థితి తయారైందనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఆ భూమి లో కొంత మేర కెనాల్ ఉన్నప్పటికి ఎన్ ఓ సి జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి. అధికారులు నిబంధనలను తుంగలో తొక్కి మరి ఎన్ ఓ సి లు ఇచ్చారు. ఇదంతా పై అధికారులకు తెలిసినా, తెలియక జరిగిందా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఈ భూముల వ్యవహారంలో అధికారులు తెలిసే చేశారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా ఓ ఇద్దరూ బిల్డర్ లు కలిసి నల్లధనం కోట్లలో చేతులు మార్చుకొని సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన డాక్యుమెంట్లు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారుతోంది. ఇన్ని కోట్ల రూపాయల విలువైన భూములను మింగిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు స్పందించక పోవడం శోచనీయంఅబశ్రీశ్రీ. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షత్ర స్థాయిలో జరిగిన అక్రమాలపై విచారణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి. మరోవైపు ఈ భూమి ని అమ్మిన వ్యక్తి వద్ద కోట్ల రూపాయలు ధనం మూలుగుతూ ఉంది అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఇతని చుట్టూ రోజు ముప్పై మందికి పైగా యువతను దెగ్గరగా పెట్టుకొని రాజకీయ ముసుగులో దందాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇతనికి సపోర్ట్ గా ఉన్నది ఎవరూ అనే దానిపై సంబంధించిన అధికారులు విచారణ చేపట్టి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

## 'రాష్ట్రానికి ముందే వచ్చిన సంక్రాంతి శోభ..!!'

### కూటమి ప్రభుత్వం పాలనలో సుఖశాంతులతో పండగ చేసుకుంటున్న రాష్ట్ర ప్రజలు..

### భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు నీరుకొండ వీరన్న చౌదరి





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి సంక్షమం రెండుద్దుల బండిల నల్లేరు మీద నడకలా సాఫీగా కొనసాగుతుందని, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో సంక్రాంతి పండుగను జరుపుకోవడానికి సిద్ధమవుతున్నారని బిజెపి సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలో జరిగిన వివిధ అభివృద్ధి, సంక్షమ కార్యక్రమాల్లో స్థానిక పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సీనియర్ నాయకులు వివిధ అభివృద్ధి, సంక్షమ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు సోము వీర్రాజును మర్యాద బిజెపి నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి, ఏపీ ఆర్ చౌదరి, తదితరులు కలుసుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని వీరన్న చౌదరి సారధ్యంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ సౌజన్యంతో దేశంలో ప్రజలంతా సౌభాగ్యంతో వెలుగొందాలని సందర్భంగా ఆకాంక్షంచారు.



## లాటిన్ అమెరికాపై చైనా పట్టును తగ్గించడానికే మదురో కిడ్నాప్



**న్యూఢిల్లీ,:** ప్రపంచంలో ఆర్థికంగా ఎదిగిపోతున్న చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెనిజులాను ఎరగా చేసుకుంది. అందులో భాగంగానే వెనిజులా అధ్యక్షడు నికోలస్ మదురోపై నార్కో టెర్రరిస్టు అనే అభియోగం మోపి అమెరికా కిడ్నాప్ చేసింది. అమెరికా వెనిజులాలో లభించే చమురు, ఖనిజ నిక్షపాలను తన ఆధీనంలోకి తీసుకునేందుకు మాత్రమే ఈ దురాక్రమణకు పాల్పడలేదు. గత రెండు దశాబ్దాలుగా లాటిన్ అమెరికాపై చైనా పట్టు పెంచుకుంటోంది. లాటిన్ అమెరికా దేశాలకు చైనా ఆర్థిక సహాయమందిస్తోంది. దక్షణ అమెరికాపై చైనా పట్టును సడలించడానికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇలాంటి బెదిరింపులకు దిగుతుతున్నారు. ఆర్థిక కోణంలో పరిశీలిస్తే.. వెనిజులాలో లభించే క్రూడాయిల్ ఎక్కువశాతం చైనాకు ఎగుమతి అవుతుంది. ఇదే కాకుండా ఖనిజాలు (బొగ్గు, బంగారం, బాక్సైట్, ఐరన్) ఎగుమతులు కూడా రెండు దశాబ్దాల్లో చైనాకు విపరీతంగా వియత్నాం ఎగుమతుల్ని పెంచుకుంది. 2000 సంవత్సరంలో ఒక శాతం కన్నా తక్కువగా ఉన్న ఖనిజ ఎగుమతులు అధికారిక లెక్కల ప్రకారం 2018 నాటికి 28 శాతం మేర వియత్నాం ఎగుమతులు పెరిగాయి. రెండు దశాబ్దాల కాలంలోనే.. లాటిన్ అమెరికా దేశాలకు చైనా రుణాలు ఇవ్వడం కూడా పెరిగింది. 1990ల మధ్యలో వెనిజులా దిగుమతులలో అమెరికా వాటా చాలా సంవత్సరాలు స్థిరంగా 40 శాతం మార్కును దాటింది. 2023లో వెనిజులా దిగుమతుల్లో అమెరికా వాటా కేవలం నాలుగో వంతు మాత్రమే. అయితే అదే కాలలో చైనా వాటా మూడింట ఒకవంతుగా ఉంది. గత రెండు దశాబ్దాలలో చైనా వాటా పెరిగింది. అమెరికా నుంచి దిగుమతుల వాటా దాదాపు సగానికి తగ్గింది. చైనా 2001-2023 మధ్యకాలంలో లాటిన్ అమెరికా దేశాలకు చైనా పెట్టుబడుల పరంగానూ, సహాయంగానూ, రుణాలు, గ్రాంట్ల రూపంలో మొత్తం 300 బిలియన్ డాలర్లకు పైగా అందించింది. అందులో మూడింట ఒకవంతు కంటే ఎక్కువ సుమారు 106 బిలియన్ డాలర్లను వెనిజులాలో చైనా పెట్టుబడి పెట్టింది. ఇక అర్జెంటీనా 37 బిలియన్ డాలర్లు, బ్రెజిల్ 64 బిలియన్ డాలర్లు, ఈక్వెడార్ : 26, పెరు : 24, క్యూబా : 8, చిలీ : 8, మెక్సికో : 7, కొలంబియా : 4, జమైకా : 2, బొలీవియా : 2 బిలియన్ డాలర్ల మేర చైనా ఆర్థిక సహాయం అందించింది. లాటిన్ అమెరికాలోనే కాకుండా.. వెనిజులా ప్రపంచవ్యాప్తంగా చైనా నుంచి సహాయం పొందుతున్న నాల్గవ అతిపెద్ద దేశం అని ఎయిడ్ డేటా అనే పరిశోధనా ప్రయోగశాల గణాంకాలు చెబుతున్నాయి. వెనిజులా దిగుమతులతో.. చైనా 170కి పైగా ప్రాజెక్టులను నిర్మించుకుంది. వెనిజులాలో చైనా 26 శాతం కంటే ఎక్కువ విద్యుత్, మైనింగ్ ఇతర సంబంధిత పరిశ్రమల వంటి కీలక రంగాల్లో పెట్టుబడి పెట్టినట్లు ఈ గణాంకాలు తెలిపాయి. లాటిన్ అమెరికాలో చైనా ప్రభావాన్ని తగ్గించడానికి, ఓ రకంగా చైనాకు కౌంటర్ ఇవ్వడానికే వెనిజులా అధ్యక్షుడు మదురోని కిడ్నాప్ చేసినట్లు ఈ గణాంకాలే వెల్లడిస్తున్నాయి.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620